Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 | సంచిక : 214 | బుధవారం | జూన్ 24, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 214 | Wednesday | 24 JUNE 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## మధుసూదన్ ఆశలు చిగురిస్తాయా..

- అడిషనల్ డైరెక్టర్ కుర్చీ అసలపల్లకిలోనా.అంపసయ్యపైనా..!
- ఎవరిదిఆశలపల్లకి...ఎవరిది అంపసయ్య..
- ఇప్పటికీ పల్లకీలో పీఆర్ దే..
- కొత్తగా పల్లకి ఇంజినీరింగ్ ఎక్కగలదా..
- 2008 సడలింపు కు ప్రభుత్వం నో చెప్పినా..
- 2016 నుంచి సర్వీస్ రెగులర్ అప్పీలు..
- పీఆర్ వింగ్ కుఇచ్చిన నాటి సడలింపు నేడు వర్తిస్తుందా..
- నాడేందుకు ఇంజినీరింగ్ విభాగం మౌనంగా ఉంది..
- నేడేందుకు ప్రస్తావన తెస్తుంది..
- అడిషనల్ డైరెక్టర్ కోసం అంత జగడమేల..
- రెండు జేడీ పోస్టులు సరెండర్ తో అడిషనల్ డైరెక్టర్ పోస్టు ఏర్పడింది..
- రెండు డార్క్ రూమ్ పోస్టు లు సరెండర్ తో చీఫ్ ఫోటో గ్రాఫర్ పోస్టు పుట్టింది..
- ఇక్కడ త్యాగం పీఆర్ దా. ఇంజినీరింగ్‌దా..
- ఆనాడు.. ఈనాడు ప్రభుత్వానిదేగా నిర్ణయం
- అదే నిర్ణయం ఇప్పుడు ఎవరికి మేలు.. ఎవరికి కీడు..
- పీఆర్ వెర్సెస్ ఇంజినీరింగ్ లో ఎవరిది త్యాగం...ఎవరిది ఖేదం..
- మంత్రి గారి సిఫార్సు జీవోలనే మార్చుతుందా..
- నిబంధనలకు విరుద్ధంగా సడలింపు ఉంటుందా..
- ఈ కుర్చీలాట కథ ముగింపెన్నడు...!

# అనుకున్నదే అవుతుందా..!




(రామమోహన్ రెడ్డి)

**సమాచార శాఖ లో ప్రస్తుతం చాలా ఉత్కంఠ భరితంగా సాగుతున్న అడిషనల్ డైరెక్టర్ కుర్చీలాట రసవత్తరంగా సాగుతోందని చెప్పాలి. ముఖ్యంగా పీఆర్ వింగ్ వర్సెస్ ఇంజినీరింగ్ విభాగాల మధ్య ఆధిపత్య పోరు ముఖ్యమంత్రి కార్యాలయ పరిధిలో జరుగుతుంది. ఇక్కడ ఎవరు సీనియారిటీ విషయంలో ఎవరికివారు తమదేనని ఆశల పల్లకీలో ఊగుతున్నారు అయితే ఎవరిది అసలు పల్లకి అవుతుంది ఎవరిది అంపసయ్యపై ఉంటారన్నది ఇప్పుడు ప్రభుత్వం చేతిలో ఉంది.ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి పరిశీలన చేస్తే అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రస్తుతం పీఆర్ వింగ్ తరువున సీనియర్ జాయింట్ డైరెక్టర్ తేళ్ల కస్తూరి ఇంజినీరింగ్ తరుపున చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర ఓ మధుసూదన అడిషనల్ డైరెక్టర్ కుర్చీ కోసం కర్చీఫ్ వేసి ఉంచారు.**

అయితే సమాచార శాఖ ఏర్పడిన తొలినాళ్ళ నుంచి పీఆర్ వింగ్ వారిదే సర్వం అన్నట్లుగా కొనసాగుతూ వస్తోంది.మెజార్టీ జర్నలిస్ట్ వర్గాల్లో కూడా పీఆర్ వింగ్ తోనే సత్సంబంధాలు కలిగి ఉంటాయి.వాస్తవానికి కొద్ది మందికి మాత్రమే ఇంజినీరింగ్ విభాగం గురించి అవగాహన కలిగి ఉండటం సహజం. అయితే ఇప్పుడు అనూహ్యంగా ఇంజినీరింగ్ విభాగం వారు రాష్ట్ర విభజన తరువాత అడిషనల్ డైరెక్టర్ సీటు కోసం పోటీలో ఉండడంతో ఇప్పుడు ఎవరు అర్హులు ఎవరి సీనియారిటీ ప్రభుత్వం గుర్తిస్తుంది అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇక్కడ మొదటి నుండి కూడా పీఆర్ వింగ్ వారు మాత్రమే అడిషనల్ డైరెక్టర్ పోస్టులో కొనసాగుతూ ఉన్నారు.పీఆర్ వింగ్ విభాగం వారు రెండు జాయింట్ డైరెక్టర్ పోస్టులు ప్రభుత్వానికి సరెండర్ చేస్తే అడిషనల్ డైరెక్టర్ పోస్టు క్రియేట్ అయిందని రెండు డార్క్ రూమ్ పోస్టులు సరెండర్ చేస్తే చీఫ్ ఫోటోగ్రాఫర్ పోస్ట్ క్రియేట్ అయిందనేది ఇంజినీరింగ్ విభాగం వారికి తెలిసిందే.

2 — పేజీలో..



## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..

### ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు

- ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో రూ.34 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం
- సుమారు 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్
- ఉండవల్లి, జ్యుడీషియల్ అకాడమీకి భారీగా నిధులు కేటాయింపు

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు తీపి కబురు అందించింది. వారి పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు.ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలలో పనిచేసే ఉద్యోగులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంతో పాటు ఇతర వివరాలను హోంమంత్రి వంగలపూడి అనిత తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఉద్యోగుల వయసు పెంపుతో పాటు పలు ఇతర కీలక ప్రతిపాదనలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

2 — పేజీలో..



## విజయవాడలో సీఐ నాగరాజును అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు

### గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సస్పెండైన సీఐ నాగరాజు

- విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని నివాసంలో సీఐని కస్టడీలోకి తీసుకున్న అధికారులు
- నాగరాజును తరలిస్తుండగా అడ్డుకునేందుకు యత్నించిన అనుచరులు
- పోలీసులకు మద్దతుగా నినాదాలు చేయడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత

2 లో..

## ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి..

### ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాపాడుకోవాలి

- వైఎస్సార్సీపీ నేతలతో స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో పార్టీ శ్రేణులందరూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్, సోషల్ మీడియా బలోపేతం, పార్టీ సభ్యత్వ నమోదు వెరిఫికేషన్ కార్యక్రమాలపై పార్టీ నాయకులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు.మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, పట్టణ/నగర అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అసెంబ్లీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, డివిజన్, వార్డు, గ్రామ, సచివాలయ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గత రెండు నెలలుగా పార్టీ యంత్రాంగమంతా దీనిపైనే కేంద్రీకృతమై పనిచేస్తోందన్నారు. ఈ రెండు నెలలూ కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు.

2 లో..



## ముఖ్యమంత్రి విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగత విమర్శలు

### అసెంబ్లీలో విడాకుల ప్రస్తావన!

- విజయ్ విడాకుల కేసును పరోక్షంగా ప్రస్తావించిన ప్రతిపక్ష నేత
- కోర్టులో భార్య కోసం భార్య వెతికే కథ తెలుసన్న ఉదయనిధి
- ఈ విషయం తమిళ ప్రజలకు తెలుసని వ్యాఖ్య
- డీఎంకే పాలన, కుటుంబ రాజకీయాలపై విజయ్ విమర్శలకు కౌంటర్

2 పేజీలో..

తమిళనాడు : తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు వ్యక్తిగత దూషణల స్థాయికి చేరుకున్నాయి.

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

### మంత్రి నారా లోకేశ్

- క్వారీల్లో వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తామని యువగళం సమయంలో లోకేశ్ హామీ
- వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం
- తమది చేతల ప్రభుత్వం అన్న లోకేశ్

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** వడ్డెర సామాజికవర్గానికి క్వారీల్లో 33 శాతం వాటా కేటాయించాలని యువగళం పాద యాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెరలకు 33 శాతం వాటా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను.



ఆ సమయంలో వడ్డెర సోదరులు తమ కులవృత్తిని కొనసాగించడానికి క్వారీలు కేటాయించాలని నన్ను కోరారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో జారీ చేశాం" అని తెలిపారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పారు.

2 పేజీలో..



## ఈ 'సమన్లు' ఢిల్లీ పోలీసుల ఎత్తుగడ

### కాక్రోచ్ జనతా పార్టీ

న్యూఢిల్లీ : సిజెపి అధికారిక ఎక్స్ ఖాతా నిలిపివేతపై విచారణ నిమిత్తం వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందిగా అభిజిత్ దీప్కేకు ఐటి శాఖ సమన్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ సమన్లు ఢిల్లీ పోలీసుల 'తాజా ఎత్తుగడ'గా ఆవర్గాలు పేర్కొన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఎలక్ట్రానిక్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (ఎంఇఐటివై)

- మిగతా 2లో..

## స్వర్ణగిరిగా..ఇక జొన్నగిరి

- రూ.405 కోట్లతో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ పెట్టుబడి
- ఏడాదికి 400 కేజీలు, 900 కేజీలు, 2 టన్నులు- దశల వారీగా పెరగనున్న బంగారం వెలికితీత
- ఉత్పత్తి అయిన బంగారం విలువలో రాష్ట్ర ఖజానాకు 4 శాతం రాయల్టీ
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన





**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** బంగారు నిక్షేపాల గని అంటే కర్నాటక రాష్ట్రంలోని కేజీఎఫ్ గుర్తొచ్చేది... కానీ ఇప్పుడు ఆ స్థానంలో జొన్నగిరి పేరు మారుమోగనుంది. కరవు కేకలు వినిపించిన ఒకప్పటి కర్నూలు జిల్లా ఇక బంగారం ఉత్పత్తికి ప్రధాన వేదిక కానుంది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు కర్నూలు జిల్లా జొన్నగిరిలో ఏర్పాటైంది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌కు ప్రభుత్వం 1,500 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రస్తుతం మొదటి దశలో 600 ఎకరాల్లో తవ్వకాలు జరగనున్నాయి. దీనికి తగినట్టుగా ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. రెండో దశలో మిగిలిన ప్రాంతంలోనూ ప్లాంట్ విస్తరించున్నారు. ప్రస్తుతం ఏర్పాటైన ఈ ప్లాంట్ ద్వారా తొలి ఏడాదికి 400 కిలోల పసిడిని ఉత్పత్తి చేయనున్నారు.

2 లో

ప్రజాభూమి
బుధవారం, జూన్ 24, 2026 2

# అనుకున్నదే అవుతుందా..!

సదరు చీఫ్ ఇంజనీర్ పోస్టు సృష్టించబడటానికి ఎలాంటి పోస్టులు కూడా సరెండర్ చేయలేదు. పోస్టు క్రియేషన్ కి సంబంధించిన జీవో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ మాత్రమే ఇచ్చింది ఐఎన్పిఆర్ దానికి సంబంధించిన జీవో జారీ చేయలేదు. అయినప్పటికీ మొదటి నుండి పీఆర్ వింగ్ చూస్తున్న అడిషనల్ డైరెక్టర్ బాధ్యత ఇప్పుడు ఇంజినీరింగ్ విభాగం కోరుకోవడం లోనే అసలు సమస్య ఏర్పడుతుంది. అయితే ఇక్కడ ఇరుపక్షాల వాదనలు విభిన్నంగా ఉన్నాయి. ఇందులో ఏది నిజం ఏది అబద్ధం అన్నది ప్రభుత్వమే నిర్ణయించాల్సి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియారిటీ ప్రకారం 2008 లో ప్రస్తుత చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా ఓ మధుసూదన తన సీనియారిటీ కోసం ప్రస్తుత తెలంగాణ డైరెక్టర్ గా ఉన్న కిషోర్ బాబు తో పోటీ పడి కోర్టు ను ఆశ్రయించడం తో కోర్టు ఉత్తర్వుల మేరకు మధుసూదన కు ప్రమోషన్ ఇవ్వాలని కోర్టు డైరెక్సన్ ఇవ్వడంతో ఆనాటి ప్రభుత్వం కండిషనల్ అనే పదం జోడించి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా కేటాయింపు జరిగినట్లు ఆ విషయం ప్రభుత్వం నోట్ ఫైల్ లో సూచించినట్లు గా అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆ సీనియారిటీ ని దృష్టిలో ఉంచుకుని అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ కు అర్హత తనకే ఉందని సిఐ ఈ మధుసూదన ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం ఒకే మంజూరు పోస్టుకు 2008లో ఇద్దరు అధికారులను ఎలా ప్రమోట్ చేశారు..?
రెగ్యులర్ పోస్టు లేకపోయినా 2008 నుంచే సేవలను రెగ్యులరైజ్ చేయవచ్చా..? డిప్యుటేషన్‌లో గడిపిన కాలాన్ని రెగ్యులర్ సర్వీసుగా పరిగణించవచ్చా..?అన్న కోణంలో ఆ ఫైల్ తిరస్కరించినట్లు తెలుస్తుంది. 1993 నాటి జీఓ(పి) నెం.10 ప్రకారం ప్రొబేషన్ పూర్తి కాకముందు డిప్యుటేషన్‌కు పంపకూడదని నిబంధనలు డిప్యుటేషన్‌లో గడిపిన సేవను ప్రొబేషన్ కోసం లెక్కించాలంటే ప్రత్యేక సడలింపు అవసరమని ఇదే అంశాన్ని జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కూడా ప్రస్తావించి రాష్ట్ర విభజన తర్వాత చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టు తెలంగాణకు కేటాయించబడగా, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పోస్టు 31 అక్టోబర్ 2016న మాత్రమే సృష్టించబడింది. మధుసూదన్ 10 నవంబర్ 2016న ఆ పోస్టులో చేరారు. అయితే పోస్టు లేని కాలంలో 2008 నుంచి రెగ్యులర్ సర్వీసుగా ఎలా పరిగణించాలన్న ప్రశ్న ఇదే సమయంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టు అదనపు డైరెక్టర్ పోస్టుకు ఫీడర్ కేటగిరీ అని పేర్కొంటూ ఉమ్మడి సీనియారిటీ జాబితా రూపొందించాలని ఆదేశించింది. డివిజన్ బెంచ్ కూడా ఈ తీర్పును సమర్థించింది. ఉమ్మడి సీనియారిటీని ఆశించిన మధుసూదన్‌కు న్యాయపరమైన చిక్కులు ఎదురవ్వడం ప్రభుత్వం కూడా ఆ ఫైల్ ను రిజెక్ట్ చేసి నట్లు తెలుస్తోంది. అయితే తన సర్వీస్ 2016 నుంచి రెగ్యులర్ చేయాలనే పునః ప్రతిపాదన తీసుకొచ్చినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. లా డిపార్ట్‌మెంట్ అభిప్రాయం ప్రకారం, అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా వర్తింపజేస్తే 2008లో జరిగిన పదోన్నతిని పూర్తిస్థాయి రెగ్యులర్ ప్రమోషన్‌గా పరిగణించడం క్లిష్టమవుతుందని తెలుస్తోంది. 2016 వరకు సంబంధిత మంజూరైన పోస్టు అందుబాటులో లేకపోవడం, సీనియారిటీ అంశాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉండటం, గత సర్వీసును రెగ్యులరైజ్ చేయాలంటే ప్రత్యేక సడలింపు అవసరం కావడం వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఉమ్మడి సీనియారిటీ జాబితా ఆధారంగా ప్రమోషన్లను పునఃసమీక్షిస్తే ప్రస్తుతం ఉన్న హోదాలు, పదోన్నతి క్రమంపై ప్రభావం పడే అవకాశం ఉందని శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రభుత్వం 2008 సీనియారిటీ చెల్లదని సూచించగా 2006 లో జీవో 81 ప్రకారం ఒక పోస్టు కు 12 మంది డిప్యుటేషన్ లో ఉన్నవారికి డీడీ లుగా ప్రమోషన్ ఇచ్చారనే అంశాన్ని తెరమీదకి తెస్తూ అలానే ఇంజినీరింగ్ కు డిప్యుటేషన్ పీరియడ్ ని రేగులరైజ్ చేయాలనే ప్రతిపాదన చేస్తూ అలా వీలు కానీ పక్షములో 2016 నుంచి సర్వీసు ను పరిగణనలోకి తీసుకుని అడిషనల్ డైరెక్టర్ గా అవకాశం కల్పించాలని సంబంధిత శాఖ మంత్రి సిఫార్స్ కోసం ఇంజినీరింగ్ విభాగం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని తెలుస్తోంది. పరిపాలన పూర్తిగా పీఆర్ వింగ్ చేతిలో ఉండటం మూలాన ఇంజినీరింగ్ విభాగం పై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ తమ విభాగాన్ని పూర్తిగా తొక్కి వేసినట్లు ఆరోపిస్తున్నారు.. అందుకే అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ గత నాలుగు సంవత్సరాలు పైబడి ఎఫ్ ఏ సీ లోనే కొనసాగిస్తున్నారనే కొత్త వాదం ఇంజినీరింగ్ వైపు నుండి వినిపిస్తున్నారు. అయితే పీఆర్ వింగ్ ఇందుకు భిన్నంగా వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కేవలం 60మంది ఇంజినీరింగ్ వారు ఉంటే 1200 మంది తో ప్రభుత్వం తో అనుసరించి ఉంటుందని చెప్పుకు వస్తున్నారు .తమకు మెజార్టీ సిబ్బంది అన్న విలువ కూడా ఇవ్వరా అని ఆవేదన చెందుతున్నారు పీఆర్ వింగ్ వారు .261 జీవో ప్రకారం తమది కేటగిరి రెండు వారి కేటగిరి మూడు అని డైరెక్టర్ క్యాటగిరి వన్ అవుతారని అలాగే అడిషనల్ డైరెక్టర్ కేటగిరి 1ఏ ఉంటుంది ఆ జీవో చెబుతుందని పి ఆర్ వింగ్ లో అటెండర్ కూడా డైరెక్టర్ కావచ్చు కానీ వారి ఇంజనీరింగ్ శాఖలో ఒక అటెండర్ కనీసం ఖఉవ కూడా కాలేదనే వాదం వినిపిస్తున్నారు. అలాగే 2016 నుంచి సీనియారిటీ పరిగణనలోకి తీసుకుంటే 2008 పొందిన ఆర్థిక ప్రయోజనాలు , గతంలో పదోన్నతుల ద్వారా పొందిన వేతన వ్యత్యాసాలు, ఇతర సర్వీస్ ప్రయోజనాల అంశం కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత కాలంలో పొందిన ఆర్థిక లబ్ధిని తిరిగి ప్రభుత్వానికి నగదు రూపంలో చెల్లించాల్సి వస్తుందా అనే అంశంపై ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనికి తోడు 2006 లో పీఆర్ వింగ్ లో ఇచ్చిన డిప్యుటేషన్ సడలింపు అనేది ముగిసిన అధ్యాయమని దాదాపు 20 సంవత్సరాల తరువాత ఆ అంశానికి ముడిపెట్టడం సరైనది కాదని అయినప్పటికీ ఆనాడు జీతభత్యాలు పీఆర్ వింగ్ కంటే ఎక్కువని మౌనంగా ఉండి నేడు అధికారం కావాలనే దురాశతో పీఆర్ వింగ్ పై అనవసర రాద్ధాంతం చేయడం సరైనది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2006లో డిప్యూటేషన్ లో ఉన్న వాళ్ళకి ప్రమోషన్ ఇచ్చారు అని చెప్తున్నారు కదా. పదవీ విరమణ దగ్గరగా ఉన్నవారు కొద్దీ పాటి సడలింపు ఉంటాయని . ఐ అండ్ పీఆర్ హిస్టరీలో 31వ తారీఖున ప్రమోషన్ తీసుకొని అదేరోజు రిటైర్ అయిన వాళ్ళు కోకొల్లలుగా ఉన్నారని పీఆర్ వింగ్ వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రకాల పరిణామాల నేపథ్యంలో పీఆర్ వెర్సెస్ ఇంజినీరింగ్ పోరులో అడిషనల్ డైరెక్టర్ కుర్చీ ఎవరు అధిష్టారన్న ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

## సంపాదకీయం

### దేశంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రం !

దేశంలో రాజకీయాలు అనూహ్య మలుపు తిరుగుతున్నాయి. ప్రధాన పార్టీలన్నీ డంగయిపోతున్నాయి. బెంగాల్ ఫలితాల తరవాత మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ మెజార్టీ ఎమ్మెల్యేలు తీర్మానం చేశారు. ఇక మహారాష్ట్రలో బాలథాక్రే స్థాపించిన శివసేన దాదాపు అంతర్థానం అయ్యే దుస్థితిలో ఉంది. యూపిలో అఖిలేశ్ పార్టీలో సైతం ముసలం పుట్టింది. ఇదంతా యాదృచ్ఛికంగా జరుగుతన్నదని భావించడానికి లేదు. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు వీగిపోయిన తరవాత అధికార బిజెపి వేస్తున్న ఎత్తులకు ప్రాంతీయ పార్టీలు చిత్తవుతున్నాయి. ఇదే ఆయా పార్టీల పునాదులను పెకిలిస్తోందని భావించాలి. ఇదంతా కూడా మళ్లీ డీ లిమిటేషన్, మహిళా బిల్లును గట్టెక్కించే పనిలో అధికార పార్టీ చేస్తున్న కసరత్తుగానే గుర్తించాలి. ఈసారి ఈ రెండు బిల్లును ఎలాగైనా గట్టెక్కించే పనిలో మోడీ ద్వయంయ ఉన్నట్లుగా అర్థం అవుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముసాయిదాను సిద్ధం చేసినా పార్లమెంట్‌లో తగిన మద్దతు దక్కుతుందన్న నమ్మకం కలిగితేనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ చట్టం ఆమోదం పొందాలంటే లోక్‌సభ.. రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ సాధించాలి. అంతటితో ఈ పక్రియ పూర్తి కాదు. దేశంలోని కనీసం సగంరాష్ట్రాల శాసనసభలు ఈ బిల్లును ఆమోదించి తీరాల్సి ఉంటుంది. సంఖ్యాబలంపై పూర్తి ధీమా వచ్చాకే ఎన్డీయే సర్కార్ ఈ మహిళా బిల్లును అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో జరిగిన అవమానానికి బద్లా తీసుకునే పనిగా కూడా భావిస్తున్నారు. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ల అమలుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ బిల్లును అమలులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెరవెనుక పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. డీలిమిటేషన్.. సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఓ సరికొత్త ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే దీనిని గట్టెక్కించే పనిలో భాగగంఆ బలాన్ని పెంచుకునే ఎత్తులో బిజెపి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. గతంలో ప్రతగిపాదించినట్లుగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏకంగా 50 శాతం పెంచే ఆలోచనలో మోడీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గడంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం గట్టిగా భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ కొత్త ముసాయిదా లో అత్యంత కీలకమైన అంశం చట్టసభల స్థానాల పెంపు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను భారీగా పెంచబోతున్నారు. వీలైనంత వరకు అన్ని చోట్లా ఏకంగా 50 శాతం మేర సీట్లను పెంచాలని కేంద్రం భావిస్తోంది.. సాధ్యమైనంత వరకు 50 శాతం పెంపు విధానాన్ని అమలు చేసి.. మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని చూస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 55, 81, 82తో పాటు 170, 330లకు మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న డీలిమిటేషన్ బిల్లులో కూడా తగిన సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ కొత్త సూత్రాల ఆధారంగానే తన పనిని కొనసాగించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే ముందుగా సభలో మొత్తం సభ్యుల సంఖ్య పెరగాలి. అప్పడే సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ సీట్ల పెంపు పక్రియతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా భారీగా రాజకీయ లబ్ది చేకూరనుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. లోక్‌సభలో ఎస్సీ స్థానాలు ప్రస్తుతమున్న 84 నుంచి ఒకేసారి 136కు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఎస్టీల స్థానాలు కూడా 47 నుంచి 70కి పెరగనున్నాయి. ఈ మార్పు చేయడం ద్వారా లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన పూర్తి 16 శాతం కోటా వారికి అందుతుంది. పెరిగిన ఈ కొత్త స్థానాల్లో మహిళా రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో పక్కాగా అమలు చేస్తారని ప్రచారం. అంటే పెరిగిన ఎస్సీ.. ఎస్టీ స్థానాల్లో కూడా మూడో వంతు సీట్లను ఆయా వర్గాలకు చెందిన మహిళలకే కేటాయిస్తారు. ఈ మొత్తం రాజకీయ పక్రియను 2029 సాధారణ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డీలిమిటేషన్ విషయంలో పలు రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేలా ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఈ భారీ నిర్ణయం అమలు చేయడం ప్రభుత్వానికి అంత సులభం కాదు. దీనికోసం చట్టసభల్లో స్పష్టమైన సంఖ్యాబలం అత్యవసరం. అందుకే ఇప్పడు ఆయా పార్టీల్లో పగుళ్లు పడుతు న్నాయి. బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు ఆయా ప ఆర్టీలకు వణుకు పుట్టించేలా చీలికలు మొదలయ్యాయి. దీంతో లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ కోసం యత్నాలు మొదలయ్యాయని భావించాలి. తమిళనాడులో కూడా డిఎంకె పరోక్షంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్న ఆ పార్టీ,ఇండి కూటమితో కలసి వెళ్లకపోవచ్చు. మొత్తంగా రానున్న రోజుల్లో ఈ ముఖచిత్రం మరింత స్పష్టంగా ఆవిష్కృతం కానుంది.

# స్వర్ణగిరిగా..ఇక జొన్నగిరి



వచ్చే ఏడాది నుంచి 900 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తారు. ఈ రకంగా ఏ ఏడాదికి ఆ ఏడాది ఉత్పత్తి పెరుగుతూ... ఏడాదికి 2 టన్నుల వరకు బంగారం ఉత్పత్తి చేయనున్నారు. ఈ మేరకు ప్లాంట్ సామర్థ్యాన్ని ప్రాసెసింగ్ కెపాసిటీని విస్తరించనున్నారు. ఈ ప్లాంట్ ద్వారా 700 మందికి ఉపాధి లభిస్తుంది. ఇక ఉత్పత్తి చేసిన బంగారం ధరలో 4 శాతం రాష్ట్రానికి రాయల్టీగా వస్తుంది. మొదట తీసే 400 కేజీలకు రూ.57 కోట్లు, 900 కేజీలకు రూ.144 కోట్ల వరకూ రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం రానుంది.

**ప్రారంభోత్సవం.శంకుస్థాపన :** కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, జొన్నగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అనంతరం ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన చేయనున్నారు. జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థలు రూ.405 కోట్ల పెట్టుబడితో బంగారు నిక్షేపాలు వెలికితీసే ఈ కర్మాగారాన్ని నెలకొల్పాయి. ఇందుకు అవసరమైన నీటి కోసం హంద్రీనీవా సుజల ప్రవంతి ద్వారా 18 కి.మీ. పైపులైన్‌తో 0.021 టీఎంసీలను వినియోగించనున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బంగారం ఉత్పత్తి పనులు ప్రారంభంకానున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికే గనిలో ట్రయల్ రన్స్ కూడా పూర్తయ్యాయి.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు :** కర్నూలు జిల్లాలో బుధవారం సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. జొన్నగిరిలో బంగారం శుద్ధి కర్మాగారం ప్రారంభోత్సవం సహా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నుంచి ఉదయం 10 గంటలకు బయలుదేరి 11.30 గంటలకు జొన్నగిరికి చేరుకుంటారు. 11.45 గంటలకు ప్లాంట్ మొదటి యూనిట్ ను ప్రారంభించి... అనంతరం జీఈఓ మైసూర్ ప్లాంట్ రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.20 గంటలకు జొన్నగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. 3 గంటలకు పత్తికొండ నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అవుతారు.



## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..

రాష్ట్రానికి రూ.34 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే ప్రతిపాదనకు, తద్వారా 35 వేల ఉద్యోగాలను సృష్టించేందుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అంతేగాక ఉండవల్లిలో మౌలిక వసతుల కల్పనకు రూ.426 కోట్లు, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.130 కోట్లు కేటాయించారు. మొత్తం మీద దాదాపు 80కి పైగా అజెండా అంశాలను మంత్రివర్గం ఆమోదించినట్లు హోంమంత్రి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ముఖ్యమంత్రి విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగత విమర్శలు



మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేత, డీఎంకే నాయకుడు ఉదయనిధి స్టాలిన్.. ముఖ్యమంత్రి విజయ్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగారు. ముఖ్యమంత్రి విజయ్ విడాకుల అంశాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించడంతో సభలో తీవ్ర దుమారం రేగింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వాగ్వాదం చోటుచేసుకుంది. తొలుత ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, హిందీ వివాదం, నీట్, రైతుల నిరసనలు, కరూర్ తొక్కిసలాట వంటి పలు అంశాలను ప్రస్తావించారు. రైతులను ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నాయని, తమ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించిందని విమర్శించారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ హావభావాలను అనుకరిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అనంతరం ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విజయ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. రైతుల గౌరవాన్ని దెబ్బతీసేలా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలు రెచ్చగొట్టడం వల్లే రైతులు నిరసనలు తెలుపుతున్నారని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఉదయనిధి తన ప్రసంగంలో "ఒక చిన్న కథ చెబుతా" అంటూ.. చెంగల్‌పట్టు కోర్టులో తన భర్త కోసం ఓ భార్య వెతుకుతోందని, ఈ విషయం తమిళ ప్రజలందరికీ తెలుసని పేర్కొంటూ విజయ్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి విజయ్ భార్య సంగీత, ఫిబ్రవరి 24న చెంగల్‌పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 7న జరగనుంది. ముఖ్యమంత్రి విజయ్ తన ప్రసంగంలో డీఎంకే నేతృత్వంలోని గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం నేతల వలె తాము ప్రజాధనాన్ని దోచుకోమని స్పష్టం చేశారు. అలాగే ఒక కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వడం తమ రాజకీయ విధానం కాదని, తమిళనాడులోని ప్రతి కుటుంబానికి సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## ఈ 'సమన్లు' ఢిల్లీ పోలీసుల ఎత్తుగడ

ప్రధాన కార్యాలయంలోని 'ఎలక్ట్రానిక్స్ నికేతన్'లో విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారని, అయితే నిరసన ప్రాంతమైన జంతర్ మంతర్ నుండి దీప్కేను తరలించేందుకు ఇది ఢిల్లీ పోలీసుల ఎత్తుగడని మండిపడ్డాయి. అయితే జంతర్‌మంతర్‌ను వీడేందుకు దీప్కే నిరాకరించారని పేర్కొన్నాయి. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ శనివారం నుండి దీప్కే జంతర్‌మంతర్‌లో నిరనన చేపడుతున్న సంగతి తెలిసిందే. సిజెపి అధికారిక ఖాతా 'ఎక్స్'ను కేంద్రం మే 21 నిలిపివేసింది. రెండు రోజుల అనంతరం ఈ చర్యను సవాలు చేస్తూ దీప్కే అప్పీల్ దాఖలు చేశారు. అయితే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నెల రోజుల అనంతరం సమన్లు జారీ చేయడం గమనార్హం. ఈ విచారణ అంతర్ మంత్రిత్వ శాఖ కమిటీ సమక్ష?ంలో జరగనున్నట్లు పేర్కొన్నాయి. ఐటి చట్టంలోని సెక్ష?న్ 69ఎ కింద ఎక్స్ ఖాతాపై నిషేధం విధించడంపై స్వతంత్ర జర్నలిస్టులు, మీడియా సంస్థలు సహా పులువురు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేపడుతున్న యువతకు ఇబ్బందులను సృష్టించేందుకు పోలీసులు నీటిసరఫరా నిలిపివేయడం, ఆహారం అందకుండా చేయడం వంటి కుయుక్తులకు పాల్పడుతున్నట్లు దీప్కే వెల్లడించారు. మరుగుదొడ్లకు నీటిసరఫరా నిలిపివేయడం వంటి అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విజయవాడలో సీఐ నాగరాజును అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :** విజయవాడలో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెన్షన్‌కు గురైన కృష్ణలంక సీఐ నాగరాజును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలోని అజిత్ సింగ్ నగర్‌లో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్న సిట్ అధికారులు, విచారణ నిమిత్తం నాగరాజును కస్టడీలోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాగరాజు మద్దతుదారులు, అనుచరులు ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. సిట్ అధికారులు నాగరాజును తమ వాహనంలో కార్యాలయానికి తరలించే ప్రయత్నం చేయగా, వారు అడ్డుకునేందుకు యత్నించారు. పోలీసులకు మద్దతుగా నినాదాలు చేయడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సీఐ నాగరాజు మద్దతుదారులు విజయవాడలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తున్నారు. గాదె సాయికృష్ణను మే 9వ తేదీన సీఐ నాగరాజు బృందం అదుపులోకి తీసుకుందని, అప్పటి నుంచి అతను కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కస్టడీలో చిత్రహింసల వల్లే సాయికృష్ణ మృతి చెందాడని, మృతదేహాన్ని కూడా మాయం చేశారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసు రాజకీయంగానూ దుమారం రేపడంతో, ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో భాగంగానే సిట్ అధికారులు తాజాగా నాగరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి..

మొదటి పేజీ తరువాయి

అధికార పార్టీ నేతలు అడ్డదారుల్లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నిస్తున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.
బూత్ లెవల్ ఏజెంట్లదే ఈ ప్రక్రియలో కీలక పాత్ర అని పేర్కొన్న ఆయన, ప్రతి బూత్‌లో వైఎస్సార్సీపీ ఓటర్లు, పార్టీ సానుభూతిపరులు, తటస్థ ఓటర్ల ఓట్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు.
ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి అర్హుడికి అందించి, వాటిని సేకరించి సరైన మ్యాపింగ్ చేయాలని సూచించారు. బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ ఎన్యూమరేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకురావాలని చెప్పారు. బీఎల్‌వో ఏదైనా దరఖాస్తును తిరస్కరిస్తే, వెంటనే పైస్థాయిలో పరిష్కారం



కోసం ఎస్కలేట్ చేయాలని సూచించారు. టెక్నికల్ సమస్యలు తలెత్తినా, అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా వెంటనే పార్టీ సీనియర్ నాయకులకు తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ తరఫున చురుకుగా పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారితో ప్రత్యేక సపోర్టింగ్ టీమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ రెండు నెలలు అత్యంత కీలకమైనవని, ఎక్కడా మొక్కుబడిగా వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సోషల్ మీడియాలో వైఎస్సార్సీపీ మరింత బలంగా ఉండాల్సిన అవసరం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పార్టీ నెట్‌వర్క్‌ను విస్తృతంగా పెంచుకోవడంతో పాటు, ప్రజలకు వాస్తవాలను చేరవేయాలని సూచించారు. వైఎస్సార్సీపీపై టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొంటూ పార్టీ వాణిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి ఐడీ కార్డుల వెరిఫికేషన్‌లో ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సభ్యత్వ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పార్టీ నాయకులకు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కులవృత్తికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు వారు మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, జూన్ 24, 2026



# బూతు సంస్కృతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ:మంత్రి కందుల దుర్గేష్

**కూటమి ఐక్యతను చూసి ఓర్వలేకనే వైసీపీ రాజకీయ ముసుగు లాటలు**

**సాయికృష్ణ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతోంది: నిందితుడైన సీఐ నాగరాజు సస్పెన్షన్, సిట్ విచారణ ముమ్మరం**

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కుల చట్రంలో బంధించాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారు**

**కాపు సంక్షేమాన్ని తుంగలో తొక్కిన చరిత్ర మీది కాదా?.. గత ఐదేళ్ల పాలనలో కాపులకు చేసిన సంక్షేమంపై గణాంకాలు ఉంటే చూపించండి అంటూ మంత్రి దుర్గేష్ సవాల్**




అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాజకీయ నాయకుల ప్రవర్తనా నియమావళి మరియు నైతిక విలువల గురించి విపక్ష వైసీపీ నేతల నుండి నేర్చుకోవాల్సిన దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర రాజకీయం లేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నేతల వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**విలువల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు:మంత్రి దుర్గేష్**

గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నేతలు ప్రదర్శించిన అసభ్యకర సంస్కృతిని మంత్రి దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, నాటి సీఎం చంద్రబాబు నాయుడుని నడిరోడ్డుపై ఉరితీయాలని చేసిన వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకోవాలా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వంటి నేతలు సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాతృమూర్తిపై చేసిన వ్యక్తిగత, అసభ్యకర దూషణలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. రాజకీయాల్లో విలువల్లేని వ్యవస్థను పెంచి పోషించిన పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా చేశారు.

సాయికృష్ణ అదృశ్యం కేసులో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, చట్ట బద్ధంగా వ్యవహరిస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కేసు తీవ్రతను బట్టి నిందితుడైన సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నేతృత్వంలో విచారణాధికారిని నియమించడమే కాకుండా, లోతుగా దర్యాప్తు చేయడానికి ప్రత్యేక విచారణ బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశామన్నారు. సిట్ అధికారులు ఇప్పటికే సీఐ నాగరాజును అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు:మంత్రి దుర్గేష్సాయి కృష్ణ కేసును అడ్డం పెట్టుకొని ద్రాక్షారామం, కాకినాడల్లో వైసీపీ నేతలు కులాల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ సమాజంలో విభజన తేవాలని చూస్తున్నారని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా దానికి కులం రంగు పూసి రాజకీయ లబ్ధి పొందడమే ధ్యేయంగా వైసీపీ దిగజారిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం తప్పు చేస్తే నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలే తప్ప, ప్రతి అంశంలోనూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని లాగి, ఆయనను ఒక కులానికి పరిమితం చేయాలని చూస్తే ప్రజలు క్షమించరన్నారు. "తాను పుట్టిన కులం పట్ల గౌరవం ఉన్నప్పటికీ, రాజకీయంలో ఉన్న వ్యక్తిగా అన్ని కులాలను సమానంగా చూస్తానని, అందరి అభివృద్ధికి పాటుపడతానని జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని తక్కువ చేసేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదం."అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఇలాగే బలంగా ఉంటే భవిష్యత్తులో తాము ఎప్పటికీ అధికారంలోకి రాలేమని, రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపో తామనే భయంతోనే వైసీపీ నేతలు ఈ విధమైన ఉన్మాద తాండవాలు చేస్తున్నారని మంత్రి దుర్గేష్ ఎద్దేవా చేశారు*కాపు సంక్షేమం కోసం వైసీపీ ఏం చేసిందో డేటా ఉంటే చూపించడంటూ సవాల్ కాపు సామాజికవర్గం పట్ల వైసీపీకి ఉన్న దొంగ ప్రేమని మంత్రి కందుల దుర్గేష్ తూర్పార బట్టారు.2019-24 మధ్య కాలంలో కాపు కార్పొరేషన్‌కు ఎంత నిధులు కేటాయిం చారో, ఎంతమంది కాపు యువతకు విదేశీ విద్యకు సహాయం చేశారో, కాపు భవనాలకు ఎంత నిధులు ఇచ్చారో ఆ డేటా ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. 2014-19 మధ్య కాలంలో జనసేన, బీజేపీ సపోర్ట్ తో టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాపు సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే రద్దు చేసిన చరిత్ర వైసీపీదని మండిపడ్డారు.నాడు సామర్లకోటలో జగన్ పర్యటన సందర్భంగా కాపులకు ఈడబ్ల్యూఎస్ పథకం వర్తింపజేయమని చెబితే నాడు నోరుమెదపని వైసీపీ కాపు నేతలు, నేడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. నాడు గిద్దలూరులో వెంగయ్య అనే యువకుడు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలని అడిగినందుకు వైసీపీ ఎమ్మెల్యే దూషించడంతో ఆత్మహత్య చేసుకున్నప్పుడు, లేదా ఎంతోమంది యువకులు బలిపశువులైనప్పుడు రాని ఈ కుల ప్రేమ, మీటింగ్‌లు నేడు ఎందుకు వస్తున్నాయని నిలదీశారు.వైసీపీ నేతల వైఖరి గురివింద గింజ చందంగా ఉందన్నారు. వైసీపీ నేతలకు భవిష్యత్తు లేదనే నగ్నసత్యం బోధపడే రోడ్లపై గావుకేకలు పెడుతున్నారన్నారు.వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు...ఇది రాజకీయంగా మంచి విధానం కాదని హితవు పలికారు.. కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప ఇంకేమీ సమస్యలు లేవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు తమ భాషను, ప్రవర్తనను మార్చుకొని పద్ధతిగా మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి దుర్గేష్ హెచ్చరించారు.




# కులం కాదు.. దేశమే ప్రధానం

**పవన్ కళ్యాణ్ ఆలోచనలు రాజకీయ మార్పుకు నాంది**

**ఎన్ టి ఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట, ప్రజాభూమి

రాజకీయాల్లో కులం మతం ప్రస్తావన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని స్పష్టంగా చెబుతూ రాజకీయాల్లో సరికొత్త మార్పులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.విజయవాడ, విద్యాధరపురంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విపక్ష నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఖండించారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో కులం, మతం ప్రస్తావన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని స్పష్టం గా చెబుతూ రాజకీయాల్లో సరికొత్త మార్పుకు శ్రీకారం చుట్టారని అన్నారు.జనసేన పార్టీ సిద్ధాంతాల్లో కులాలను కలిపే ఆలోచన విధానం, మత ప్రస్తావన లేని రాజకీయం, ప్రాంతీయతను విస్మరించని జాతీయ భావన, దేశ సమగ్రత మరియు శాంతి-సౌభాగ్యాలకు ప్రాధాన్యత వంటి అంశాలు బలమైన పునాదులుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగు తున్న యుద్ధాలు, వివిధ సంఘటనలు దేశ ఐక్యత, సామాజిక సామరస్యాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తు న్నాయని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తూ లౌకికవాద విలువలను ప్రపంచానికి చాటుతోందని తెలిపారు. దేశం పట్ల ప్రేమ పెరిగినప్పుడు సమాజం పట్ల, ప్రజల పట్ల బాధ్యత కూడా పెరుగుతుందని పవన్ కళ్యాణ్ సందేశం యువతలో సానుకూల ఆలోచనలకు దారి తీస్తోందన్నారు. నేటి రాజకీయాల్లో ప్రజా సమస్యలను పక్కనపెట్టి కులాలు, మతాల పేరుతో విభజించే ధోరణి పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. “నేను ఏ ఒక్క కులం కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి రాలేదు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం పనిచేసే విశ్వనరుడిగా ఉండాలనుకుంటున్నాను” అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు.పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా జనసేన నాయకులు, జనసైనికులు పనిచేస్తూ రాజకీయాల్లో విలువలతో కూడిన మార్పును తీసుకురావడానికి కృషి చేస్తారని తెలిపారు. దేశం బాగుంటే ప్రజలందరూ బాగుంటారనే భావనతో యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా, విజయవాడ నగర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారత ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటన సందర్భంగా మంగళవారం ఉదయం భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాష్ ఏటూరు, భారత ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ ఢిల్లీ నుంచి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకు న్నారు.ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కలంకారి ఉత్పత్తులను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టర్ తో పాటు గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారి జి బాలసుబ్రమణ్యం, విమానాశ్రయ సీఎస్‌వో కె. ధర్మేంద్ర, గన్నవరం మండలం తహసిల్దార్ శివయ్య తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.అనంతరం వారు రోడ్డు మార్గాన విజయవాడకు పయనమయ్యారు.

## వైసీపీ కాపు సభ కాదు –రాజకీయ నిరుద్యోగుల ఆర్తనాద సభ: సానా సతీష్ బాబు



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

కాకినాడ జిల్లాలో ఇటీవల నిర్వహించిన కాపు సభ అసలు కాపుల ఆత్మీయ సమావేశం కాదని, అది పూర్తిగా రాజకీయ నిరుద్యోగుల ఆర్తనాద సభేనని టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అన్నారురాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాపులపై నిజమైన ప్రేమతో కాకుండా రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నేతలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల ముందు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి “కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదు” అని ప్రకటించినప్పుడు వైసీపీ నేతలు ఎందుకు మౌనం వహించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2014-19 మధ్య నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాపులకు ఇచ్చిన 5% EWS రిజర్వేషన్‌ను జగన్ ప్రభుత్వం రద్దు చేసినప్పుడు కూడా కాపు నాయకులు స్పందించలేదని ప్రశ్నించారు.అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 27 కాపు భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, 80% పనులు పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మిగిలిన పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసినప్పుడు కాపు నాయకులు ఏమి చేశారని ప్రశ్నించారు. వైసీపీకి తెలిసింది కేవలం కుల రాజకీయాలేనని సానా సతీష్ బాబు విమర్శించారు. ఎక్కడైనా మరణం జరిగినా అక్కడికి వెళ్లి రాజకీయాలు చేయడం వారి అలవాటైందని ఆరోపించారు.ఇటీవల జరిగిన లాకప్ డెత్ ఘటనను కూడా కుల రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేశారని అన్నారు.కోనసీమలో ప్రశాంత వాతావరణాన్ని జగన్ ప్రభుత్వం కుల చిచ్చుతో దెబ్బతీసిందని, ఆ సమయంలో 160 మంది కాపు యువకులను అరెస్టు చేసినా వైసీపీ నేతలు స్పందించలేదని విమర్శించారు. ఇప్పుడు అదే నేతలు కాపుల పేరుతో సభలు నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాస్తవాలు మాట్లాడితే వైసీపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, కుల రాజకీయాలను ప్రజలు నమ్మరని అన్నారు.

# సంక్షోభంలో ఆక్వా సాగు పట్టించుకోని ప్రభుత్వం

**- మేత రేట్లు పెంచి, రొయ్యల ధరలు తగ్గించేసిన సిండికేట్లు**

**- విద్యుత్ కోతలతో డీజిల్ భారం.. కుదేలవుతున్న ఆక్వా రైతాంగం**

**- కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి డిమాండ్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రానికి అత్యధిక విదేశీ మార్పిడి ద్రవ్యాన్ని, ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ఆక్వారంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆక్వా రైతులు గత కొన్ని రోజులుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని వైఎ స్సా ర్ కాంగ్రెస్ పార్టీ జోన్ 3 ప్రచార కమిటీ ప్రెసిడెంట్, జడ్పిటిసి మైల రత్నకుమారి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మేత కంపెనీ లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, దళారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను నిలువునా దోచుకుంటున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు.రైతును ముంచేస్తున్న సిండికేట్లు – దళారీ వ్యవస్థమైల రత్నకుమారి మాట్లాడుతూ, ఒకపక్క మేత కంపె నీలన్నీ ఏకమై ఇష్టానుసారంగా మేత ధరలను పెంచేస్తుంటే.. మరోపక్క ప్రాసెసింగ్ ప్లాంట్ల యాజమాన్యాలు కూడబలుక్కుని రొయ్యల ధరలను అమాంతం తగ్గించేస్తున్నాయని ఆరోపిం చా రు. రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి, పెట్టుబడులు పెట్టి పెంచి న పంటను.. చివరికి దళారులు నిర్ణయించిన తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో దాపరించిందని ఆమె అన్నారు.విద్యుత్ కోతలు – అదనపు డీజిల్ భారంఆక్వా సాగుకు కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అంధకార పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. నిరంతర విద్యుత్ కోతల వల్ల రైతులు 24 గంటలూ చెరువుల వెంబడే కాపలా కాయాల్సి వస్తోం దని, చెరువుల్లో ఆక్సిజన్ అందక రొయ్యలు చనిపోకుండా కాపాడుకోవడానికి జనరేటర్లను ఆశ్రయిం చాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల డీజిల్ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి, పెట్టుబ డి భారం రెట్టింపై రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు."రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. రైతు బాధపడితే అది రాష్ట్రానికే అరిష్టం. ఇంత జరుగుతున్నా స్థానిక శాసనసభ్యులు కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ కనీసం ఆక్వా రైతులకు అండగా నిలబడకపోవడం బాధాకరం."

వైఎస్సార్ సీపీ డిమాండ్లు: తక్షణమే విద్యుత్ కోతలు నియంత్రించాలి: ఆక్వా చెరువులకు అంతరా యం లేని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి.కమిటీలు ఏర్పాటు చేయాలి: ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మేత తయారీదారులు, రొయ్యల కొనుగోలుదారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలి.గిట్టుబాటు ధర కల్పించాలి: దళారీల దోపిడీకి అడ్డుకట్ట వేసి, ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా అధికారిక చర్యలు తీసుకోవాలి.చివరగా మైల రత్నకుమారి హెచ్చరిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్లక్ష్య ధోరణిని వీడి ఆక్వా రైతులను ఆదుకోకపోతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటాలు, ధర్నాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు.

# పెద్ద కానూరులో తీరిన తాగునీటి కష్టాలు



**పంపులు ప్రారంభించిన టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

**కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి పనులు**

**అధికారులతో మాట్లాడి రూ. 30 వేల పీడబ్ల్యూడీ నిధుల మంజూరు**

**హర్షం వ్యక్తం చేసిన 50 కుటుంబాలు**

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమిప్రతినిధి

కానూరు పంచాయతీ పరిధిలోని పెద్ద కానూరు గ్రామంలో సుదీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం లభించింది. పెద్ద కానూరు పాటిమీద నివసిస్తున్న సుమారు 50 కుటుంబాలు వాడుకునేందుకు



నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల సమస్యపై సత్యనారాయణ తక్షణమే స్పందించారు. వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మరియు ఉన్నతాధికారులతో మాట్లాడి, పీడబ్ల్యూడీ స్కీమ్ క్రింద రూ. 30,000 నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో పెద్ద కానూరు పాటిమీద ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద ఒకటి, ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో మరొకటి.. చొప్పున రెండు నీళ్ల పంపులను యుద్ధప్రాతిపదికన వేయించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వయంగా బిందెలతో నీటిని పట్టి స్థానిక కుటుంబాలకు అందించడం విశేషం.

ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం: గోపు సత్యనారాయణఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభు త్వంలో గ్రామాల అభివృద్ధి పనులు చాలా వేగంగా జరుగు తున్నాయని తెలిపారు. ప్రజల కు మెరుగైన సేవలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. తమ నీటి సమస్యను వెంటనే పరిష్కరించి, నీటి సరఫరాను పునరుద్ధరించడం పట్ల స్థానిక 50 కుటుంబాల ప్రజలు తీవ్ర సంతోషం, కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పాల్గొన్న అధికారులు, నాయకులు:ఈ నీటి పంపుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుగుణ, స్థానిక నాయకులు పీత రాము, మోపిదేవి కృష్ణామూర్తి, మోపిదేవి రాంబాబు, శేరూ సుబ్రహ్మణ్యం, పెదసింగు శ్రీనివాసరావు, విజయ్, పులపర్తి కృష్ణ, స్వర్ణతో పాటు గ్రామ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ ప్రత్యేక తనిఖీలు.. మూడు బ్లాక్ స్పాట్ల గుర్తింపు..

**వెంటనే ప్రక్షాళనకు ఆదేశాలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 45వ వార్డు మరియు పరిసర ప్రాంతాల్లో అసిస్టెంట్ కలెక్టర్ నమ్రతా అగర్వాల్, ఐఏఎస్ ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, 45వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి ఫణికుమార్, హెల్త్ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆస్పత్రి పరిసరాలు, బస్టాండ్ ప్రాంతం, బెల్ కంపెనీ వెనుక ఉన్న ఇండోర్ స్టేడియం పరిసరాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, పారిశుధ్య లోపాలు ఉండటంపై అసిస్టెంట్ కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. బ్లాక్ స్పాట్లను వెంటనే ప్రక్షాళన చేసి పరిశుభ్రంగా మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే బెల్ కంపెనీ వెనుక రహదారిపై గ్యాస్ సిలిండర్లు, సిమెంట్ పైపులు తదితర సామగ్రిని రోడ్డుపై అడ్డంగా నిల్వ ఉంచడాన్ని గుర్తించారు.

దీనివల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రహదారిని ఆక్రమించి ఉంచిన సామగ్రిని వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, 45వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి ఫణికుమార్ మాట్లాడుతూ, మచిలీపట్నం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ వర్కర్లు గత 30 రోజులుగా స్వచ్ఛందంగా "స్వచ్ఛ సేవ" కార్యక్రమంలో పాల్గొని నిర్విరామంగా పనిచేస్తున్నారని తెలిపారు.

అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఫలితంగానే మచిలీపట్నం నగరం పరిశుభ్రతలో నంబర్ వన్ స్థానం సాధించగలిగిందని పేర్కొన్నారు. నగర పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు."స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా 45వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మూడు బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు... వాటి ప్రక్షాళనకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరోవైపు నగర పరిశుభ్రత కోసం గత నెల రోజులుగా శ్రమిస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలను ప్రజాప్రతినిధులు అభినందించారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 24, జూన్ 2026


## వ్యవసాయ సేవల చేరువకు క్షేత్రస్థాయిలో సర్వే




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" సర్వేను మంగళవారం మండల వ్యవసాయాధికారి జె. భవాని పరిశీలించారు. వట్టిగుడిపాడు, ఈదులగూడెం, కృష్ణవరం, ఆగిరిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతుల వివరాలను సేకరిస్తున్న సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, సాగునీటి నిర్వహణ, బిందు సేద్యం, నాణ్యమైన విత్తనాలు, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ, సమస్యలను ప్రత్యేక దరఖాస్తు విధానంలో నమోదు చేయాలని సూచించారు. రైతుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి వ్యవసాయ సేవలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విలువల విద్యే... విజయానికి పునాది

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



మండలంలోని నెక్కలం గొల్లగూడెం మోడల్ ప్రాథమిక పాఠశాలలో 63 మంది విద్యార్థులకు రూ.20 వేల విలువైన రాత పుస్తకాలను వికాస విద్యావనం విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రవికుమార్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, విలువలతో కూడిన విద్య మెరుగైన జీవన విధానానికి, సమాజ వికాసానికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న రవికుమార్‌ను ప్రధానోపాధ్యాయురాలు జి. చూడామణి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. నాగమణి, సురేష్, కమరున్నిసా, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అన్ని టార్గెట్లు పూర్తి చేయాలి

–జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతా భాయి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి. గీతా బాయి సందర్శించి రికార్డులు. రిజిస్టర్లు పరిశీలించి అన్ని సెంటర్ల యొక్క టార్గెట్లు అచీవ్మెంట్లు పరిశీలిం చారు. తక్కువ పెర్ఫార్మన్స్ ఉన్నవారిని కారణాలు అడిగి తెలుసుకుని వారిని వెంటనే టార్గెట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పి.హెచ్.సి ప్రసవాలను పెంచాలని తెలిపారు. హెచ్ పి వి వ్యాక్సినేషన్ త్వరలో పూర్తి చేయాలని అన్నారు. పి హెచ్ సి కి వైద్య నిమిత్తం వచ్చిన వారిని మర్యాద పూర్వకంగా పలకరించి వారికి తగిన వైద్య పరీక్షలు చేసి. సలహాలు ఇచ్చి పంపించాలని తెలిపారు. అనంతరం పి హెచ్ సి పరిసరాలను పరిశీలించారు. మొక్కల పెంపకం వలన పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుందని దీనివలన రోగులు బాధలు మర్చిపోవడం జరుగు తుందని తెలిపారు. వీరి వెంట డాక్టర్ ఎం నవ్య జీవన్. డాక్టర్ జి దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ ఎన్ పి ఎలిజిబెత్. ఫార్మసీ అధికారి పివి స్వామి. సూపర్వైజర్లు ఎస్. కె అమలేశ్వర రావు.జి ఉదయ్ చందర్. స్టాఫ్ నర్స్ లు సౌజన్య.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు వైసీపీ చేసింది ఏమీ లేదు..
## కాపు నేతలు ఆలోచించుకోవాలి: టీడీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కాపు సామాజిక వర్గానికి అధికారంలో ఉన్న సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి మేలు చేయలేదని, ఇప్పుడు రాజకీయ అవసరా ల కోసం మాత్రమే కాపు నేతలను ముందుకు తెస్తోందని టీడీపీ నాయకులు విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, కొత్తపేట గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో కాపు వర్గ సమస్యల పరిష్కారానికి ఏవిధమైన ప్రత్యేక చర్యలు చేపట్టలేదని వారు ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో కూడా కాపుల మద్దతు అవసరం లేదన్నట్లుగా వ్యవహరించారని, అధికారం కోల్పోయిన తర్వాత మాత్రమే కాపు వర్గం గుర్తుకు వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం వైసీపీ చేస్తోందని వారు పేర్కొన్నారు. కాపు నేతలను రెచ్చగొట్టి రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నేరాలకు పాల్పడిన వారిని ప్రోత్సహించడం వైసీపీ రాజకీయ సంస్కృతిగా మారిందని విమర్శిం చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆదరణతో పాలన సాగిస్తోందని టీడీపీ నాయకులు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. వైసీపీ కాపు నేతలు వాస్తవ పరిస్థితులను గుర్తించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవ హరించాలని వారు సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సామాజిక వర్గాలను రెచ్చగొ ట్టే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# ఆప్కాస్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా

ఏలూరు

మున్సిపల్ ఆప్కాస్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, 12వ పీఆర్సీ ప్రకటించాలని, రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ధర్నాను ప్రారంభించిన ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ, హైకోర్టు తీర్పు మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. నగరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సోమయ్య మాట్లాడుతూ, ఆప్కాస్ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటోందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. 11వ పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నందున వెంటనే 12వ పీఆర్సీ ప్రకటించాలని కోరారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఏ. భాను ప్రతాప్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరే షన్ ఏలూరు నగర అధ్యక్షులు లావేటి కృష్ణారా వు, యూనియన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిపై ఏఐఎస్ఎఫ్ ధర్నా

### డీఈవోను సస్పెండ్ చేయాలని డిమాండ్

ఏలూరు




జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే నిబంధన అమలు కావడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఒకే అనుమతితో పలు చోట్ల బ్రాంచీలు నిర్వహిస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని అన్నారు.అనుమతులేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిద్దు, నాయకులు మేఘన, వంశీ, భువన పాల్గొన్నారు.

## కాలి నడక వంతెన బాటసారులకు ఎంతో ప్రయోజనం

మాజీ సర్పంచ్ కడలి నాగ మణి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో ఉన్న ప్రధాన కాలువపై కాలి నడక వంతెన బాటసారులకు ఎంతో ఉపయోగంగా ఉండేది. ఈ వంతెన పూర్తిగా పాడవడంతో సమీపంలోనే మరొక పెద్ద బ్రిడ్జిని నిర్మించారు. కానీ కాలినడకన వెళ్లే వారికి అది అంత ఉపయుక్తంగా లేదు. పాడైపోయిన ఆ వంతెన స్థానంలో కాలువ దాటి అవతలకు వెళ్లి బస్సులో ప్రయాణించే విధంగా ఇనుప రేకులతో వంతెనను గత పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఏకగ్రీవం గా ఎన్నికైన మాజీ సర్పంచ్ కడలి నాగమణి రీ మోడలింగ్ చేశారు. ప్రస్తుతం ఈ వంతెన తుప్పు పట్టి నడవడానికి వీలు లేకుండా ఉంది. ఈవంతెనను దాటి ప్రతిరోజు సుమారు 200 మంది స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళుచున్నారు. ఈ వంతెనను కాంక్రీటు తో వంతెనను ప్రస్తుతం నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని మాజీ సర్పంచ్ కడలి నాగమణి తెలిపారు.

# ఈ నెల 30న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి.

### సిపిఐ నేత కృష్ణ చైతన్య

ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

ప్రజా సమస్యల కోసం ఈ నెల 30న విజయవాడలో చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్ట ప్రసాద్ అధ్యక్షతన మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక, పకృతి విపత్తుల వలన నష్టపోయిన పంటలకు సహాయం అందక రైతులు, అలాగే ఈ ప్రాంతంలో పోలవరం ప్రాజెక్ట్ వలన వేల నిర్వాసిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. పొగాకు .పామాయిల్ , మొక్కజొన్న, వేరుశనగ, వరి, పత్తి తదితర పంటల పండించే రైతులకు గిట్టుబాటు ధర లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందాయని విమర్శించారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు అధికంగా పెంచడం వల్ల అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేకసార్లు దరఖాస్తులు చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదన్నారు. దీంతో గిరిజనలు హక్కు పత్రాలు లేక ఎంతో నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై స్థానిక సమస్యల పరిష్కారానికై ఆగస్టు 6 నుండి 16 వరకు ప్రసార ఆందోళన కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు



ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమావేశానికి ముందుగా మండలంలోని పార్టీ కార్యకలాపాల రిపోర్టును మండల కార్యదర్శి బాడిస రాము తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య జై వి రమణ రాజు, నిమ్మగడ్డ నరసింహ, సిపిఐ సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, నాయకులు పిట్టా వీరయ్య, బంధం రమాదేవి, మడివి కామయ్య,కరటం సీతామాలక్ష్మి, సోడే ప్రసాద్, బంధం నాగేశ్వరావు,తాటి దుర్గారావు, సోడే సత్తిబాబు, జాన్ బాబు, వెంకటేశ్వరరావు, కాకా ముత్యాలరావు, కట్టి రాంబాబు, గోపి వర్మ, హనుమంతరావు, కంగాల గంగరాజు, కారం కుమారి, సోడే చిన్నమ్మి,పెడకం వెంకటేశ్వరావు, కరక ముత్యాలు, కరటం పాపారావు, బంధం చుక్కమ్మ బంధం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కులపై అవగాహన పెంపు

### రావులపాలెంలో ఆర్ పి డబ్ల్యు డి చట్టం–2016 సదస్సు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట


దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో రావులపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకెనింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీబీఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న ల్యాంప్ అడ్వకసీ కోఆర్డినేటర్ బడుగు సుబ్బయమ్మ, దివ్యాంగుల హక్కుల చట్టం (ఆర్ పి డబ్ల్యు డి చట్టం–2016) ద్వారా కల్పించిన హక్కులు, అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. చట్టం ప్రకారం గుర్తించిన 21 రకాల వైకల్యాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్, విద్యలో సమాన అవకాశాలు, వివక్ష రహిత వాతావరణం వంటి అంశాలను వివరించారు. అలాగే యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ (యుడిఐడి) కార్డు, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్, (ఏడీఐపి) పథకం ద్వారా సహాయక పరికరాల పంపిణీ, బస్సు, రైలు ప్రయాణాల్లో లభించే రాయితీలు, పంచాయతీ స్థాయిలో దరఖాస్తు ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కార విధానాల గురించి దివ్యాంగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన దివ్యాంగునికి చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. చట్టం కల్పించిన




హక్కులను తెలుసుకుని వాటిని ధైర్యంగా వినియోగించుకోవాలని దివ్యాంగులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో గ్రామానికి చెందిన 40 మందికి పైగా దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని పలు అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. దివ్యాంగుల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## అన్నదేవరపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

–గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేత



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల పనులు చేపట్టనున్న నేపథ్యంలో గురువారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. నారాయణ అప్పారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే వ్యవసాయ విద్యుత్ సరఫరాను ఉదయం 4.00 గంటల నుంచి 8.00 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 1.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు అందజేయనున్నట్లు వెల్లడించారు.విద్యుత్ మరమ్మతుల పనులు పూర్తయ్యిన అనంతరం సాధారణ విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమ పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

## గణిత ఉపాధ్యాయుడు గిడుతూరి రవి కుమార్ మృతి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



పోలవరం మండలానికి చెందిన గిడుతూరి రవి కుమార్ (52) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజ్జరంలో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు, అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మంగళవారం ఉదయం మృతి చెందారు.ఈ నెల 15వ తేదీన ఉదయం పాఠశాలకు వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో ఆయనకు ఫిట్స్ రావడంతో దారిన వెళ్తున్న ఉపాధ్యాయులు గుర్తించి తాళ్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందు తున్న సమయంలో మరోసారి ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు రాజమండ్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 16వ తేదీన హైదరాబాద్‌కు తరలించారు.హైదరాబాద్‌లో వైద్యులు ఆయనకు మెదడుకు సంబంధించిన రెండు శస్త్రచికిత్సలు నిర్వహించారు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లిన రవి కుమార్, చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూశారని ఆయన సోదరుడు తెలిపారు.రవి కుమార్ మృతి పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజ్జరం సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ, "ఇంకా పదేళ్ల సర్వీస్ మిగిలి ఉండగానే రవి కుమార్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరం" అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా రాజుల కొలుపు జాతర నిర్వహిస్తున్నాం





ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మండలంలోని రేకపల్లి గ్రామంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఆదివాసీ నాయకపోడు, కొండరెడ్లు కలిసి జరిపే గిరిజనుల జాతర రాజుల కొలుపును ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు స్తానిక తహసిల్దార్ వై సరస్వతి నీ, ఎస్ఐ సాదిక్ ను జాతర కమిటి సభ్యులు మంగళవారం కలిసి, జాతర ఆహ్వాన పత్రాన్ని వారికి అందించి వారిని సాదరంగా ఆహ్వానించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ముందుగా అనుకున్న డేట్ లను మార్చి, జూన్ నెల 20 నుంచి 30 వరకు జాతర తేదీలను ఆదివాసీ నాయకపోడు, కొండరెడ్ల కుల పెద్దలు పూజారులు కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ యొక్క జాతర 11 రోజులపాటు గిరిజన ఆచార సాంప్రదాయాల మధ్య ఎంతో నియమనిష్టలతో జరుగుతుంది, ఇది గిరిజన జాతర అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని సామాజిక వర్గాల వారు కలిసి జరుపుకునే పెద్ద పండుగ, ఈనెల 20 తారీకున ప్రారంభమైన జాతర 30వ తారీకు అగ్నిగుండాలు తొక్కడంతో ఈ జాతర ముగుస్తుంది. ఈ యొక్క జాతరకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన, గిరిజనేతర ప్రజలు అందరూ యొక్క జాతరను తిలకించి జాతరను జయప్రదం చేయాలని రాజుల కొలుపు నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడు సేవ సంఘం పెద్దలు,కుల పెద్దలు రాజుల కొలుపు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవు : కలెక్టర్ కె.వైట్రీ సెల్వి

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) సర్వే లో నిర్లక్ష్యం వహించే అధికారులు శాఖాపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తహసీల్దార్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రగతిపై మంగళవారం తహసీల్దార్లు, సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారములను ప్రతీ కుటుంబానికి అందించి వివరాలను నిర్దేశించిన సమయంలోగా సేకరించాలన్నారు. దెందులూరు, పెదవేగి, తదితర మండలాలలో ఎన్యూమరేషన్ ఫారములను పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియ పురోగతిలో లేకపోవడంపై తహసీల్దార్లు, బిఎల్ఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత ప్రాధాన్యతమైనదని, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి , తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు నూరుశాతం అందజేయాలని, తదుపరి బూత్ లెవెల్ అధికారి వాటిని పరిశీలించి, బి ఎల్ ఓ యాప్ యందు అప్ లోడ్ చేయాలన్నారు. ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాలి నడక వంతెన బాటసారులకు ఎంతో ప్రయోజనం

**మాజీ సర్పంచ్ కడలి నాగ మణి**

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో ఉన్న ప్రధాన కాలువపై కాలి నడక వంతెన బాటసారులకు ఎంతో ఉపయోగంగా ఉండేది. ఈ వంతెన పూర్తిగా పాడవడంతో సమీపంలోనే మరొక పెద్ద బ్రిడ్జిని నిర్మించారు. కానీ కాలినడకన వెళ్లే వారికి అది అంత ఉపయుక్తంగా లేదు. పాడైపోయిన ఆ వంతెన స్థానంలో కాలువ దాటి అవతలకు వెళ్లి బస్సులో ప్రయాణించే విధంగా ఇనుప రేకులతో వంతెనను గత పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఏకగ్రీవం గా ఎన్నికైన మాజీ సర్పంచ్ కడలి నాగమణి రీ మోడలింగ్ చేశారు. ప్రస్తుతం ఈ వంతెన తుప్పు పట్టి నడవడానికి వీలు లేకుండా ఉంది. ఈవంతెనను దాటి ప్రతిరోజు సుమారు 200 మంది స్కూలుకు వెళ్లే విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళుచున్నారు. ఈ వంతెనను కాంక్రీటు తో ప్రస్తుతం నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని మాజీ సర్పంచ్ కడలి నాగమణి తెలిపారు.

## ఆరోగ్య కార్యక్రమాల అన్ని టార్గెట్లు పూర్తి చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.గీతా భాయి**



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి. గీతాబాయి సందర్శించి రికార్డులు. రిజిస్టర్లు పరిశీలించి అన్ని సెంటర్ల యొక్క టార్గెట్లు అచీవ్మెంట్లు పరిశీలించారు. తక్కువ పెర్ఫార్మన్స్ ఉన్నవారిని కారణాలు అడిగి తెలుసుకుని వారిని వెంటనే టార్గెట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పి.హెచ్.సి ప్రసవాలను పెంచాలని తెలిపారు. హెచ్ పి వి వ్యాక్సినేషన్ త్వరలో పూర్తి చేయాలని అన్నారు. పి హెచ్ సి కి వైద్య నిమిత్తం వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా పలకరించి వారికి తగిన వైద్య పరీక్షలు చేసి. సలహాలు ఇచ్చి పంపించాలని తెలిపారు. అనంతరం పి హెచ్ సి పరిసరాలను పరిశీలించారు. మొక్కల పెంపకం వలన పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుందని దీనివలన రోగులు బాధలు మర్చిపోవడం జరుగుతుందని తెలిపారు. వీరి వెంట డాక్టర్ ఎం నవ్య జీవన్. డాక్టర్ జి దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ ఎన్ పి ఎలిజిబెత్. ఫార్మసీ అధికారి పివి స్వామి. సూపర్వైజర్లు ఎస్.కె అమలేశ్వర రావు.జి ఉదయ్ చందర్. స్టాఫ్ నర్స్ లు సౌజన్య.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరులో డ్రైవింగ్ లైసెన్స్ అవగాహన సదస్సు

ప్రజాభూమి - దెందులూరు



నియోజకవర్గంలోని పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ అవగాహన సదస్సులో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటి రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఒకరి నిర్లక్ష్యం మరో కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించవచ్చని పేర్కొన్నారు.సదస్సులో కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్‌లకు దరఖాస్తు చేసిన వారికి స్లాట్ కేటాయింపు ఉత్తర్వులను ఎమ్మెల్యే అందజేశారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ షేక్ కరీం, ఎంపీడీవో నాగేంద్రతో పాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జులై 11న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి**



ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం జూలై 11వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా న్యాయ సేవాదికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ 2026వ సంవత్సరం 2వ జాతీయ లోక్ అదాలత్ ను జూలై 11వ తేదీన నిర్వహిస్తున్నామని, ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్, వాహన ప్రమాద భీమా కేసులు, చిట్ ఫండ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకు, మున్సిపల్ టెలిఫోన్ బకాయిలు మొదలైన అన్ని సివిల్ కేసులను రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతిరోజు అన్ని రాజీ యోగ్యమైన కేసులలో మధ్యవర్తిత్వ నిర్వహించి ఇరుపక్షాలకు ఆమోద్య యోగ్యమైన పరిష్కారం ద్వారా కేసులను రాజీ చేయడం, అలాగే కక్షి దారులను సమన్వయం చేసి కేసులు పరిష్కారానికి కృషి చేస్తున్నామని కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని కేసులు నుండి విముక్తి కాగలరని సూచించారు.కేసులు పరిష్కారంలో సమస్యలు ఉన్నను 15100 లేదా 08812 224555 ద్వారా సంప్రదించవచ్చని ఆప్రకటనలో తెలియజేశారు.

## దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రోబోటిక్ కాళ్ళు

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి



దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు ఉచితంగా రోబోటిక్ కాళ్లు అందించేందుకు గన్నవరంలో కొలతలు తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లికి చెందిన గడప దుర్గాప్రసాద్, రాజమండ్రికి చెందిన షేక్ జాహిద్, రావులపాలెంకు చెందిన తోట వేణు ఐశ్వర్య ప్రియాలకు రోబోటిక్ కాళ్లు అందించేందుకు అవసరమైన కొలతలు తీసుకున్నారు. దివ్యాంగుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఏ.ఎస్.ఓ. జోడాల వెంకటేశ్వరావు రూ.500, చల్లా వెంకట్రావు రూ.500, రాజేష్ రూ.500 ఆర్థిక సహాయం అందించారు. దాతల సహకారానికి ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యుడు ప్రత్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అవసరమైతే తమ సంస్థను 9391089381 నంబర్‌లో సంప్రదించాలని, అర్హులైన వారికి ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపే దిశగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవావరణంకు తీవ్ర ముప్పు

- నివారణకు గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలి
- జిల్లాపంచాయతీ అధికారి జి వి కె మల్లికార్జునరావు




ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవావరణంకు తీవ్ర ముప్పుఏర్పడటంతో పాటు మానవ మనుడగుపెను ప్రమాదమని, జిల్లాపంచాయతీ అధికారి జి వి కె మల్లికార్జునరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం లో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని డిప్యుటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సంధర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు- 2016 ను అన్ని ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేయుటకు కృషి చేయాలని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు - 2026 నందలి నియమాలు అనుసరించి బల్క్ వేస్ట్ ఉత్పత్తి దారులను గుర్తించాలని, తడి, పొడి వ్యర్థాలను గృహస్థాయిలోనే వేరు చేయడం, సక్రమంగా రవాణా చేయడం, తడి చెత్త నుండి వర్మీ కంపోస్ట్ తయారు చేయడం విధిగా జరగాలని, స్వచ్ఛ రథం పథకం లో పొడి చెత్త ద్వారా వచ్చే గృహ వినియోగ వస్తువులపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ సుందరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు అనుసరించి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగినవి ఒకసారి వాడుకుని పారవేసే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలని అన్నారు. ప్రజలలో అవగాహన, చైతన్యం తీసుకు రావడం ద్వారా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని సుందరి అన్నారు. జిల్లా ట్రైనింగ్ మేనేజర్ గుర్రాల ప్రసంగి రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి మరియు జీవరాసులకు తీవ్రమైన నష్టాలు కలుగుతున్నాయన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని అందువలన భూమి, నీరు మరియు గాలిని కలుషితం చేస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీలో వాడే రసాయనాల వల్ల క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత, మరియు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని ప్రసంగి రాజు అన్నారు. మాస్టర్ ట్రైనర్స్ జి ఆర్ మనోజ్, జి డి శ్రీనివాసరావులు, వై.యు.వి. సూర్యకుమార్, ఎస్ బి ఎం కన్సల్టెంట్ లు సురేష్ ,ప్రేమ్ జిత్ ,ఉషా తదితరులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, డీప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి హామీ పథకం అదనపు ప్రోగ్రామ్ అధికారులు హాజరయ్యారు.

### జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) కార్యక్రమాన్ని

## అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి

**జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ**





ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరు సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) కార్యక్రమం ముందస్తు కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ బుధవారం జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశానికి వివిధ శాఖలు అధికారులు ముందస్తు పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గత దిశలో జరిగిన వివిధ అంశాలు, తీసుకున్న చర్యలు, రేపు జగనున్న సమావేశంలో చర్చించే అంశాలు మీద శాఖలు వారీగా జిల్లా జాయింటు కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టు పనులు పురోగతిని ప్రజా ప్రతినిధులకు అధికారులు చక్కగా వివరించాలని తెలిపారు. శాఖలు వారీగా పూర్తిస్థాయిలో నివేదికలను ఈ సాయంత్రానికి అందజేయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించుటకు అన్ని శాఖలు అధికారులతో ముందస్తు ఏర్పాట్లుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. గత దిశ సమావేశంలో తీసుకున్న అంశాలు, తీసుకున్న చర్యలు, క్రొత్తగా ప్రతిపాదించిన అంశాలను పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసుకుని సమావేశానికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ)సమావేశం పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసన మండల సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీ దేవి, జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా బలిదాన్ దివాస్

**జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నివాళులు**



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

దేశ సమగ్రత, సమైఖ్యత కోసం ప్రాణత్యాగం చేసిన భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయుల హృదయాలలో చిరస్మరణీయులుగా నిలిచారని బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ కార్యనిర్వాహక కన్వీనర్ మల్లెపూడి రాజశేఖర్ అన్నారు. మంగళవారం గొడుగువారిగూడెంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు లాలయ్య ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బలిదాన్ దివాస్ గా జరుపుకుంటూ ఆయనకు బిజెపి శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్, పార్టీ నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశంలో అంతర్భాగమైన జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం అమలు చేసే విధంగా రూపొందించిన 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడిన దేశ భక్తుడు ముఖర్జీ అని రాజశేఖర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లెపూడి రాజశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, జిల్లా కోశాధికారి, పార్టీ సమన్వయకర్త మాటూరి రవి కాంత్, కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్, మాజీ కౌన్సిలర్, టీడీపీ నాయకులు పాదం సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టారు, ఓబీసీ మీడియా కన్వీనర్ మానూరు ప్రసాద్, పార్టీనాయకులు అంబటిమల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దోసపాటి మల్లిఖార్జున జగదీష్,మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, పట్టణ బిజెపికార్యదర్శి చాత్రాతి సూర్యప్రకాష్ కుమార్ పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## ఏలూరులో విద్యా సంస్థల బస్సు డ్రైవర్లు, ఇన్చార్జ్‌లతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు**



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లు , ఇన్చార్జ్‌లతో రోడ్డు భద్రత దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల రవాణా భద్రతను పెంపొందించడం ప్రమాదాల తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. 140 మంది బస్సు డ్రైవర్లు, విద్యా సంస్థల రవాణా ఇన్చార్జ్‌లు, ఎంవీఐ , ట్రాఫిక్ సీఐ, ఎస్సై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది. సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు వాళ్ళు కీలక సూచనలు చేశారు. ప్రతి బస్సు డ్రైవర్ తప్పనిసరిగా చెల్లు బాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. అలాగే, వాహనానికి సంబంధించిన ఆర్.సి, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు ఎల్లప్పుడూ బస్సులో అందుబాటులో ఉంచుకోవాలి తెలియ చెప్పారు. డ్రైవర్లు తప్పనిసరిగా నిర్ణీత యూనిఫామ్ ధరించాలి. విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల వాహనం నడిపిన డ్రైవరు మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పట్టణ పరిధిలో వాహనాన్ని అతి వేగంతో నడపకూడదు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, పరిమిత వేగంతో మాత్రమే వాహనాన్ని నడపాలి తెలియజేశారు. బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థులు సురక్షితంగా బస్సు ఎక్కారని, దిగారని నిర్ధారించుకున్నాకే వాహనాన్ని కదపాలి, ప్రతి బస్సులో ఒక అటెండర్ ఉండటం తప్పనిసరి. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు అటెండర్ స్వయంగా వారిని సురక్షితంగా దాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించబడింది. పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత ప్రయాణం సాధ్యమవుతుందని ఈ కార్యక్రమంలో అధికారులందరూ ఉద్ఘాటించారు.

## చెముడులంక హైస్కూల్లో తాగునీటి సమస్య

**400 మంది విద్యార్థులకు ఇబ్బందులు**

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



ఆలమూరు మండలం చెముడులంక జిల్లా పరిషత్ హైస్కూల్లో తాగునీటి సమస్య విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. సుమారు 400 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం తాగునీటి కోసం చేతి పంపుపైనే ఆధారపడుతున్నారు. అయితే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో చేతి పంపు పనిచేయకపోవడం వల్ల విద్యార్థులు మంచినీటి కోసం అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో బోరు మోటారు ద్వారా నీటి సరఫరా ఉన్నప్పటికీ తాగునీటిగా వినియోగించడం లేదు. గతంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ కూడా నిర్వహణ లోపాలతో ఉపయోగంలో లేకపోవడంతో సమస్య మరింత పెరిగింది. చేతి పంపు స్థానంలో ఐఎమ్-2 (డబ్బా పైపు) ఏర్పాటు చేస్తే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు సూచిస్తున్నారు. దీనికి సుమారు రూ.50 వేల వ్యయం అవుతుందని చెబుతున్నారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులు, ఎంపీడీవో ఏ.రాజు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భమిడిపాటి శివరామకృష్ణ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి - ఏలూరు



క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించడంతో పాటు క్రీడా ప్రమా ణాల మెరుగుదలకు కూట మి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బడేటి చంటి తెలిపారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులను సన్మానించి, ఒలింపిక్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేబినెట్‌లో ఉద్యోగుల కోసం చారిత్రాత్మక నిర్ణయం: ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ హర్షం

ప్రజాభూమి - ఏలూరు



రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకోవడాన్ని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ హర్షించింది. 2004కు ముందు వివిధ శాఖల్లో ఉద్యోగాల్లో చేరి, సాంకేతిక కారణాలతో పాత పెన్షన్ విధానం పొందలేకపోయిన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించడం స్వాగతార్హమని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం ఉద్యోగులకు ఎంతో మేలు చేసే నిర్ణయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మేరకు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.ఎస్. హరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్-నినో ప్రభావంపై అధికారులతో వర్చువల్ విధానంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో మంగళవారం ఎల్-నినో ప్రభావంపై అన్ని రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, వ్యవసాయ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమావేశం నిర్వహించారు. ఎల్-నినో ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, భారత వాతావరణ శాఖ అధికారుల ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపిసిఎన్ఎఫ్ అధికారి నవీన్, శాస్త్రవేత్త, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పుడా చైర్మన్ కోటా సత్యం భార్య రాజేశ్వరి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి రఘువీరా, అనంత వెంకట్రామిరెడ్డి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పుడా చైర్మన్ కోటా సత్యం భార్య రాజేశ్వరి అనారోగ్యంతో మరణించారు. పుట్టపర్తి కోటా సత్యం నివాసంలో ఘన నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్ లు స్థానిక నాయకులతో కలిసి రాజేశ్వరి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాజేశ్వరి భౌతిక గాయానికి నివాళులర్పించారు.

## 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు పరీక్ష నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి


ప్రజాభూమి, పుట్లూరు.

నేడు పుట్లూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల యందు ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లు భర్తీ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు నేడు ఉదయం 9 గంటల లోపు పుట్లూరు ఆదర్శ పాఠశాల చేరుకొని 10 నుండి 12 గంటల వరకు పరీక్షకు హాజరు కావాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘా

**-అక్రమ మద్యం రవాణాను అడ్డుకోవడమే లక్ష్యం**

**-ఆకస్మిక తనిఖీలో డిప్యూటీ కమిషనర్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం రవాణా, నిషేధిత వస్తువుల తరలింపును పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ నిఘాను మరింత కట్టుదిట్టం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్ మంగళవారం హిందూపురం ఎక్సైజ్ స్టేషన్‌తో పాటు సరిహద్దు చెక్‌పోస్టులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముందుగా హిందూపురం ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల పరిధిలోని శాఖ కార్యకలాపాలను సమీక్షించారు. సిబ్బంది పనితీరు, కేసుల నిర్వహణ, రికార్డుల నిర్వహణను పరిశీలించడంతో పాటు వివిధ నేర కేసుల పురోగతి, వాహనాలకు సంబంధించిన పెండింగ్ కేసులు, నాన్-



డ్యూటీ లిక్కర్ వ్యవహారాలు, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని, శాఖకు నిర్దేశించిన ఆదాయ లక్ష్యాల సాధనలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే చర్యలతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం కర్ణాటక సరిహద్దులోని తూమకుంట, కొడికొండ చెక్‌పోస్టులను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ అక్కడ జరుగుతున్న వాహనాల తనిఖీలను పరిశీలించారు. సరిహద్దు మార్గాల ద్వారా అక్రమ మద్యం, నిషేధిత వస్తువుల రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిబంధనల మేరకు తనిఖీ చేయాలని, అనుమానాస్పద కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై ఎక్సైజ్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్.కె.డి.వి. ప్రసాద్ పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేసి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో డిటీఎఫ్ సీఐ హరికృష్ణ, పుట్టపర్తి ఎస్ఐ పృథ్వీరాజ్, హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా నిర్వహించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

ప్రజాభూమి, పుట్లూరు.

భారతీయ జనతా పార్టీ అదేశాలా మేరకు,శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు ఏకీకృత భారత్ కోసం బలిదానం చేశారు. డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జననం 1901,మరణం1953 స్వాతంత్ర్యానంతర భారతదేశంలోని ప్రముఖ రాజకీయవేత్త, విద్యావేత్త, న్యాయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు. 'ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా' అనే దార్శనిక ఆలోచనతో దేశ సమైక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు. 1901, జూలై 6న కలకత్తాలో ప్రముఖ న్యాయమూర్తి, కలకత్తా విశ్వవిద్యాలయ మాజీ కులపతి అశుతోష్ ముఖర్జీ, జోగమయా దేవి దంపతులకు జన్మించారు. చిన్న వయస్సులోనే మేధస్సుకు పేరొందిన ఆయన, 23 ఏళ్ల వయసులో కలకత్తా విశ్వవిద్యాలయానికి అతి పిన్న వయస్కుడైన ఉపకులపతిగా నియమితులయ్యారు.

1929లోకాంగ్రెస్ పార్టీ తరపున బెంగాల్ శాసన మండలికి ఎన్నిక

1941లోఅవిభక్త బెంగాల్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 1939-46 హిందూ మహాసభలో చేరి, దాని అధ్యక్షులుగా పనిచేశారు 1950లో కేంద్ర మంత్రివర్గంలో పరిశ్రమలు, సరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. నెహ్రూ-లియాఖత్ ఒప్పందంపై విభేదాల కారణంగా 1950లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1951లో ఆర్ఎస్ఎస్ సహకారంతో భారతీయ జనసంఘ్ స్థాపించి, దేశంలో తొలి హిందూత్వ రాజకీయ పార్టీని ప్రారంభించారు. 1952లో జమ్మూ కశ్మీర్కు ఆర్టికల్ 370 ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించడాన్ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. 'ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు



ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండరాదు' అని పట్టుబట్టారు. 1953, మే 11న కశ్మీర్లో ప్రవేశించేందుకు వేలాది మంది అనుచరులతో ఢిల్లీ నుంచి బయలుదేరారు. పర్మిట్ లేకుండా కశ్మీర్లో ప్రవేశించిన ఆయనను అరెస్టు చేసి శ్రీనగర్లో నిర్బంధించారు. నిర్బంధంలో ఉన్న సమయంలో ఆయన ఆరోగ్యం విషమించింది. 1953, జూన్ 23 న అర్ధరాత్రి ఆయన మరణించినట్లు అధికారులు ప్రకటించారు. పూర్తి ఆరోగ్యంతో ఉన్న ముఖర్జీ మరణంపై దేశవ్యాప్తంగా ఆందోళన, అనుమానాలు వ్యక్తమయ్యాయి. నాటి ప్రధాని నెహ్రూ, షేక్ అబ్దుల్లాల కుట్రతో ఆయన హత్య చేయబడ్డారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఆయన తల్లి జోగమయా దేవి విచారణ కోరగా, దాన్ని తిరస్కరించారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదానం ఫలించింది. 2019, ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు చేయబడింది. ప్రతి సంవత్సరం జూన్ 23 న 'బలిదాన్ దివస్'గా ఆయనను స్మరించుకుంటారు. ఆయన స్థాపించిన భారతీయ జనసంఘ్ నేడు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)గా రూపాంతరం చెంది, ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్తోంది. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, శ్రీనాథ్ యాదవ్,గుర్జల రామ శేఖర్ రెడ్డి,ఉత్తమ రెడ్డి, రామనాథ రెడ్డి,మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్పల మండలం గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టండి

- భక్తులకు అసౌకర్యం కల్గకుండా చేపట్టనున్న పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష
- గూగూడులో భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న ప్రదేశాలలో కలియ తిరిగి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పి జగదీష్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నార్పల మండలం గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనెల 17 వ తేదీ నుండీ కుళ్లాయస్వామి వారి ప్రథమ దర్శనంతో ప్రారంభమై జూన్ నెల 29 వ తేదీ చివరి దర్శనం వరకు గూగూడు బ్రహ్మోత్సవాలు జరుగునున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా, పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ మంగళవారం అదనపు ఎస్పీ ఎం.నాగభూషణంతో కలిసి గూగూడు గ్రామాన్ని సందర్శించారు. పోలీసు, దేవాదాయ, రెవెన్యూ, ఆలయాల కమిటీ, గ్రామ పెద్దలతో ఎస్పీ సమావేశమై బ్రహ్మోత్సవాల భద్రతపై సమీక్ష చేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున గూగూడుకు తరలి



వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్టుగానే భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముందుగా... గూగూడులో వెలసిన శ్రీ కుళ్లాయ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలను అదనపు ఎస్పీ, డీఎస్పీ, సి.ఐ లతో కలసి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం.... ఆలయాల పరిసరాలను, భక్తుల సాఫీ దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్, అగ్ని గుండం, పికెట్లు, బందోబస్తు పాయింట్లు, గ్రామం



లోని రహదారులు, పార్కింగు స్థలాలను పరిశీలించారు. గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమన్నారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండీ ఏ.ఆర్ స్పెషల్ పార్టీ సిబ్బందిని ఇక్కడి విధుల్లో ఉంచుతామన్నారు. గూగూడు, పరిసర ప్రాంతాలలో ఉన్న సిసిటీవీలు అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్లు ద్వారా పరిస్థితులను సమీక్షించడంతో పాటు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు, అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా... భక్తులకు అసౌకర్యం కల్గకుండా ప్రత్యేక బృందాలు రంగంలో ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా 24/7 విధుల్లో ఉండేలా మహిళా సిబ్బందిని కేటాయించామన్నారు. పిక్ ప్యాకెటింగ్, దొంగతనాలు, తదితర నేరాలు జరుగకుండా క్రైం పార్టీలను రంగంలోకి దింపుతామన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, శింగనమల సి.ఐ రాగిరి రామయ్య, శ్రీకాంత్ యాదవ్, ఎస్ ఐ లు సాగర్ , విజయకుమార్, దేవాదాయశాఖ అధికారులు, ఇరు దేవాలయాల కమిటీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రైవేటు పరం చేయరాదు

**-ఉద్యోగులతోనే ఎలక్ట్రిక్ బస్సులు నడపాలి -ధర్నాలో ఏపీపీటిడి నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటువరం చేయకుండా ప్రభుత్వమే నిర్వహించాలని ఏపీపీడీసీ నాయకులు డిమాండ్ చేశారు. సంబంధిత రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక డిపో ముందు ధర్నా నిర్వహించారు. రీజనల్ జేఏసీ నాయకులు పి.రాజారెడ్డి, ఎన్.నారాయణస్వామి, జే.రవికుమార్ మాట్లాడుతూ, ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ , రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామని




బస్సులను కొనుగోలు చేయాలని, స్త్రీ శక్తి బస్సుల్లో "జీరో" టికెట్లు ఇచ్చే విధానాన్ని రద్దు చేసి, మిగతా ప్రయాణీకులకు టికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ఆర్టీసీ సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఆపాలని, ఈ. హెచ్.ఎస్ చెప్పారు. విద్యుత్తు బస్సులను ఆర్టీసీల ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని, అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేయాలని, కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త స్థానంలో ఆర్టీసీలో ఉన్న పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని, పదవీ విరమణ పొంది చనిపోయిన ఉద్యోగులకు సెటిల్ మెంట్ చేయాలని, అన్ని గ్యారేజీలలో టెక్నాలజీకి అనుగుణంగా టూల్స్ అండ్ మెటీరియల్స్ తెప్పించాలని, లీడింగ్ హ్యాండ్ మెకానిక్స్, ఆర్టిజన్స్ వెల్డర్ అసిస్టెంట్ మెకానిక్ ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్, కండక్టర్ల నుండి ఏడిసి ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, ఆర్టీసీలో కొత్తగా రెగ్యులర్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని, ప్రయాణీకులకు సరిపడా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డి మఏ.లను, అరియర్స్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ ఇవ్వాలని, ఐ ఆర్ ను ప్రకటించాలని, 12వ పి.ఆర్.సి కమిషన్‌ను ఏర్పాటు, వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డిపో నాయకులు ఆర్.రంగనాథప్ప, జిలాన్, సి.వెంకటేష్, టి. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పూటకో మాట.. రోజుకో సిద్ధాంతం

- డిప్యూటీ సీఎం హోదా మరిచి మాట్లాడుతున్నారు..
- జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే నీకు అనుభవమా..
- రాష్ట్రంలో దౌర్భాగ్యకరమైన పాలన కొనసాగుతోంది..
- వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్‌గౌడ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పూటకో మాట.. రోజుకో సిద్ధాంతం కొనసాగిస్తునారని, రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ.. ప్రజలు, జనసేన నాయకులు కూడా పవన్ కళ్యాణ్ గురించి మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి పవన్ కళ్యాణ్ ఎక్కడ తిరుగుతున్నాడో.. ఏమి చేస్తున్నాడో కూడా అర్థం కాలేదన్నారు. గత మూడు రోజుల క్రితం సినిమా షూటింగ్‌కు వచ్చినట్లు కాకినాడకు వచ్చాడు.. కనీసం జనసేన పార్టీ నాయకులకు కూడా ఆయన వచ్చింది తెలియదన్నారు. వచ్చాడు.. ప్రెస్‌మీట్‌లో కెమెరాలను చూసి సినిమా షూటింగ్ కెమెరాలు అనుకొని తాటతీస్తాం.. తోలుతీస్తాం.. అరచేతుల్లో రేఖలు లేకుండా చేస్తాం.. వైసీపీ గూండాల్లారా.. రౌడీల్లారా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేడయం, ఇదే కాకినాడలో జనసేనకి చెందిన ఎమ్మెల్యే పంతం నానాజి గతంలో వైసీపీ పార్టీ నాయకులు ఇంట్లో ఫంక్షన్ జరుగుతుంటే.. ఇలాగే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఆయనకు బట్టలు విప్పి కొట్టారన్నారు. ఇంత జరిగినా మళ్లీ వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైనటువంటి పదవిలో ఉంటూ.. సభ్యసమాజం తలదించుకునేలా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. 15 సంవత్సరాలుగా నువ్వు పార్టీ పెట్టి 5 జెండాలు మార్చి 10 సిద్ధాంతాలను మార్చుకొని, పక్క పార్టీ సంబంధించిన నాయకులు త్యాగం చేస్తే కానీ గెలవలేని నువ్వు.. నీకే అంత ఉంటే.. ఈ రాష్ట్రంలో చేయని తప్పుకి అక్రమంగా, అన్యాయంగా, 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, పార్టీ పెట్టినప్పటి నుండి ఈ రోజు వరకు కూడా మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని కుతంత్రాలు చేసినా లక్ష కోట్లు దోపిడీ అన్నా.. అన్ని తన



గుండెల్లో అగ్ని జ్వాలగా రగిలిపోతున్నా.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి చిరునవ్వుతో ప్రజల కోసం నిలబడ్డ దమ్మున్న నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అలాంటి నాయకుని బాటలో నడిచే మాకెంత పౌరుషం ఉండాలి.. మేమెంత రెచ్చిపోవాలో మీరు తేల్చుకోండి అని తెలియజేశారు. తప్పుడు వాగ్దాదాలు, తప్పుడు కేసులు పెడితే మేము బెదిరిపోతామా.. మీరు భయపెడితే మేము భయపడిపోవాలా.. అంటూ పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఒకరోజు కులం కావాలి అంటారు.. సనాతనే ధర్మం అంటారు.. చెరువేరా అంటారు.. రోజుకు ఒక మాట.. పూటకు ఒక సిద్ధాంతం అనే విధంగా ఉన్నారన్నారు. ఈ రెండేళ్లలో మీరు చేసిన పనులకు మీ పార్టీ నాయకులు, కార్యకర్తలే మిమ్మల్ని చీదరించుకుంటున్నారన్నారు. కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో ఓ తల్లి పడుతున్న ఆవేధన కూడా పట్టకుండా నాయకులు ఉన్నారన్నారు. ఆ తల్లి తన కొడుకు శవాన్ని ఇవ్వండి... చంపేసింటే కనీసం బూడిద అయినా ఇవ్వండి, అంటూ ఆ తల్లి పడుతున్న వేధన మీకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకుని కుమారుడు పోలీసులు పెడుతున్న చిత్రహింసలు తట్టుకోలేక చనిపోతే మేలు అంటూ ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రాష్ట్రంలో 80శాతం పోలీసు స్టేషన్‌లు ఇలాగే ఉన్నాయని తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు సీఎంగా, డిప్యూటీ సీఎంలుగా ఉంటే ఎంత.. పోతే ఎంత అని ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్‌ను అడిగితే.. నాకు సంబంధించినది కాదు.. నా పరిధికాదు.. నాకు దాని గురించి తెలియదు అంటూ.. జగన్‌మోహన్‌రెడ్డిని మాత్రం తిట్టేందుకు అనుభవం ఉందా అని ప్రశ్నించారు. అనుభనం లేనప్పుడు ఎందుకు ఇంత దిగుజారుడు రాజకీయాలు చేస్తున్నావు పవన్.. రాష్ట్రంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.. వాటిపై మాట్లాడకుండా ఎప్పుడూ చంద్రబాబు, లోకేష్‌లను పొగిడేందుకు మాత్రమే పని చేస్తున్నావని అర్థం అవుతుందన్నారు. భాద్యతాయుతంగా పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇప్పటికైనా హామీల అమలు, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని అన్నారు.

## టిడిపిలోకి మైనార్టీ కుటుంబాలు చేరిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షి మండలంలోని పలు మైనార్టీ కుటుంబాలు మంగళవారం టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరికీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ లేపాక్షి మండలంలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి, సమానత్వం లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి, ఎమ్మెల్యే బాలకృష్ణలపై నమ్మకంతో పార్టీలోకి చేరినట్టు తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీముల్లా, హబీబుల్లా, సైఫుల్లా, హిదాయత్, తౌసిఫుల్లా, ఇమ్రాన్, ఇర్ఫాన్, రిజ్వాన్ లతో పాటులేపాక్షి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబిలాష్, జిల్లా అధికారప్రతినిధి ఆనంద్ కుమార్, సీనియర్ నాయకులు సుబ్బప్ప, సీటీ ఆంజనేయులు, షేక్షావలి, నిజాముద్దీన్, గంగిరెడ్డి, శంకర్, ఆంజనేయులు, చంద్రశేఖర్, మంజు, రఫీక్, జాబీర్, బాబా, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... రైతు అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది -పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో జాతీయ ఆహార నూనెల మిషన్ ( ఎన్ఎంఈఓ -ఆయిల్ సీడ్స్ ) ఆధ్వర్యం లో నిర్వహించిన వేరుశెనగ రైతు శిక్షణ, అవగాహన, వేరుశెనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి , టీడీపీ సీనియర్ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పులివెం దుల మండల టీడీపి అధ్యక్షుడు మర్తల జగన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు



రైతులకు వేరుశెనగ పంట సాగులో అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతు లు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, పురుగు, వ్యాధుల నివారణ చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా రైతులకు ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయడంతో పాటు, వేరుశెనగ సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో నాణ్యమైన వేరుశెనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి , మద్దూరు వెంకట్రామిరెడ్డి, గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పార్టీలకు అతీతంగా జరిపి ప్రజలకు అవగాహన కల్పించాలి సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించాలని కోరుతూ మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో జరుగుతున్న అనేక అనుమానాలు, దారితీస్తున్న సర్వేలకు ఎన్నికల కమిషన్ బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. బి ఎల్ ఓ లు సర్వే లెక్కలు తీసుకునేటప్పుడు ఆధార్, ఓటర్ కార్డులు అందరి దగ్గర ఉంటాయి కాబట్టి కనీస ప్రామాణికంగా చూడాలని వారు కోరారు. ప్రభుత్వం వారు అందించిన ఏ ఒక్క ఆధారాన్ని అయిన పరిగణలోకి తీసుకొని అధికారులు జాగ్రత్త వహించాలని, నిజమైన ఓటరుకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని,వారు డిమాండ్ చేశారు. నూటికి 70 మంది ఓటర్లకు, జనన ధ్రువీకరణ పత్రాలు, భూమి రెవెన్యూ పత్రాలు, మెట్రికులేషన్ సర్టిఫికెట్లు, నివాసపు రుజువులు గ్రామాలలోనూ, పేదల పేటలోనూ ఉండవని గుర్తించాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. సర్వేలు హేతుబద్ధంగా జరగాలని వారుకోరారు . పేదల, అణగారిన వర్గాల, చదువులు, ఆస్తులు లేని వారి ఓట్ల హక్కులను కోల్పోయే పరిస్థితిని తీసుకోని రాకూడదని వారు తెలిపారు. బతుకుతెరువు కోసం వలస కార్మికులుగా వెళ్లినవారు, ఇతర దేశాలకు ఉపాధి కోసం తరలినవారు, పక్క రాష్ట్రాలలో, పక్క జిల్లాలలో ఉపాధి కొరకై ఉద్యోగరీత్యా వెళ్ళిన వారు మూడు నెలలకు ఒక మారు, మూడు సంవత్సరాల ఒక మారు వచ్చి వెళుతూ ఉంటారని, వారి ఉపాధి ఉన్న పనిప్రదేశంలో వాళ్లకు ఓట్లు, సిటిజన్షిప్ ఉండదని అటువంటివారిని ఇరుగుపొరుగు వారిని విచారించి జన్మస్థలమైన స్థానికంగానే ఓట్లు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు ప్రశంసనీయం

### - యూజీ-26 ప్రవేశాల కౌన్సెలింగ్‌లో నాలుగు రోజుల పాటు విశిష్ట సేవలు

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటీ -ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నిర్వహించిన యూజీ-26 ప్రవేశాల కౌన్సెలింగ్



కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విశిష్ట సేవలు అందించారు. కళాశాలకు సెలవులు ఉన్నప్పటికీ తమ స్వస్థలాల నుంచి వచ్చి నాలుగు రోజుల పాటు ప్రవేశాల ప్రక్రియలో విధులు నిర్వహిస్తూ నిర్విరామంగా సహకరించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలను గుర్తించిన డైరెక్టర్ విజయ్ ప్రకాశ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి తమవంతు సేవ అందించాలని, భారతదేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జె. దీప్తి, ప్రోగ్రాం ఆఫీసర్స్ రమేష్ కైలాస్, తిరుపతి రెడ్డి, అనిత, కోటేశ్వరి, సుబ్బారాయుడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్‌లో యూజీ-2026 తొలి విడత అడ్మిషన్ కౌన్సెలింగ్ ముగింపు

**- 822 మంది విద్యార్థులకు ప్రవేశాలు.. రెండో విడత ఎంపిక జాబితా త్వరలో విడుదల - డైరెక్టర్ విజయ్ ప్రకాష్**

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్‌లో యూజీ-2026 మొదటి విడత అడ్మిషన్ కౌన్సెలింగ్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. మొత్తం 1010 మంది విద్యార్థులను కౌన్సెలింగ్‌కు పిలవగా, 822 మంది విద్యార్థులు హాజరై ప్రవేశా లు పొందారు. నాలుగు క్యాంపస్‌లకు సంబంధించి మిగిలిన సీట్ల భర్తీ కోసం రెండో విడత ఎంపిక జాబితాను త్వరలో ఆర్జీయూకేటీ అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నట్లు డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన అడ్మిషన్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన అధికారులు, సిబ్బందిని డైరెక్టర్ విజయ్ ప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల పరిపాలనాధికారులు డా. పి. రవి కుమార్, ఎన్. చంద్రశేఖర్, డీన్ అకాడమిక్స్ డి. రమేష్ కైలాష్, ఎం. రూపస్ కుమార్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా.జి. వెంకటేష్, అసోసియేట్ డీన్లు రాఘవ రెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, ఐటీ ఇన్‌ఫ్రా కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు బిన్నీ, ఓబయ్య, కోనప్ప, రాము, దీప్తి, భాస్కరయ్య, పీఆర్ఓ డా. తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు - ప్రజాస్వామ్యానికి పునాది

ప్రజాభూమి,పులివెందుల



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వార్డు బిసి అధ్యక్షుడు శ్రీరాములు, బి ఎల్ ఓ ఆంజనేయులు 18 వ వార్డు హెచ్.పీ గ్యాస్ సమీపంలో బూతు నెంబర్ 80లో జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమం లో వారు మంగళవారం పాల్గొని ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ లిస్టులో ఓట్లు కచ్చితంగా ఉన్నాయా లేవో చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బి ఎల్ వో లు అడిగిన పత్రాలన్నింటినీ ఓటర్లు వారికి అందించి జాబితాలో పేర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. జూలై నాటికి 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు కూడా ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని కొత్తగా ఓటు హక్కు కోసం బి ఎల్ ఓ లకు దరఖాస్తులు అందించాలని ఆయన తెలిపారు. బి ఎల్ వో లకు కొత్త ఫోటోలను అందజేయాలన్నారు. 13 రకాల ఆధారాలలో ఏదో ఒకటి వారికి అందించాలన్నారు.

## జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా నారోజు రమణాచారి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల కు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నారోజు రమణాచారిని కడప జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గా నియమించి , నియామక పత్రాన్ని అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి అందజేశారు. నారోజు రమణాచారి మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతనిచ్చిన జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను గత 25 సంవత్సరాలుగా పార్టీలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వర్తించి సేవలందించినందుకు నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యతను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు టీవీఎన్ మాధవ్ కి,రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన ఈ బాధ్యతతో పార్టీ వానిని కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరే విధంగా ప్రయత్నిస్తాను అన్నారు. అదేవిధంగా నాకు సహకరించిన పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్రకి , బద్వేల్ నియోజకవర్గ నాతోటి బీజేపీ కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి సర్ , రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ బాల కృష్ణ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మి నారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా నాయకుడు, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి , మండల్ జనరల్ సెక్రటరీ దుల్ల శ్రీనివాస్ రెడ్డి , తమ్మిశెట్టి రమణ , చెన్నయ్య పాల్గొన్నారు .

## పేదల సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి




ప్రజాభూమి,పులివెందుల అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సీఎం సహాయ నిధి సంజీవినిలా పనిచేస్తుందని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో పులివెందుల నియోజకవర్గం లో 36 మంది లబ్ధిదారులకు రూ. 19.98 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, పేదల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పులివెందుల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుని కి సీఎం సహాయనిధి అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆపద సమయంలో భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి కి పులివెందుల నియోజకవర్గ ప్రజల తరఫున రామగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో అనారోగ్యంతో పాటు ఇతర కారణాల వల్ల పాఠశాలకు రాని బాలికలను వెనక్కి పంపించారని తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం ప్రధానోపాధ్యాయుడు నాగాంజనేయులతో ధ్రువకుమార్ రెడ్డి సమస్యపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం సూచించిన మేరకు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. బాలికలకు ఎదురయ్యే అనారోగ్య, ఇతర సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలకు రావాలనుకునే విద్యార్థులను చేర్చుకోకుండా నిరాకరిస్తే వారి చదువు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పాఠశాలకు దూరం కాకుండా చూడాలని కోరారు. పేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థికి చదువుకునే అవకాశం కల్పించాలని ధృవకుమార్ రెడ్డి కోరారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ఆదర్శనీయం

### - ఘనంగా వర్ధంతి నివాళులు
### - బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వేంపల్లిలో బీజేపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉండాలని పోరాడిన గొప్ప దేశభక్తుడని తెలిపారు. "ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో విధాన్, దో నహీ చలేగా" అనే నినాదంతో కాశ్మీర్ అంశంపై ఉద్యమించి, అక్కడే అనుమానాస్పద పరిస్థితుల్లో ప్రాణాలు అర్పించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం బెంగాల్ ప్రావిన్స్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా, స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర ప్రభుత్వంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో కాంగ్రెసేతర సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, బీజేపీ జిల్లా వాణిజ్య విభాగపు అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు సునీల్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను ఎంచుకోండి

**రైతులు ఏ పి ఏ ఐ ఎమ్ ఎస్ / ఎఫ్ ఎస్ ఎస్ యాప్ రిజిస్టర్ చేసుకోండి సులభంగా ఎరువులు పొందండి**

**రైతన్న మీకోసం కార్యక్రమంలో మండలవ్యవసాయ శాఖ అధికారి కే రాజు పిలుపు**



ప్రజా భూమి తొండూరు : రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బూచుపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని భద్రంపల్లి గ్రామంలో రైతులు తో కలిసి వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నిర్వహించడం జరిగింది మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ఎల్ నీ నో ప్రభావాన్ని వివరించి వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తగ్గే అవకాశం ఉందని ఈ పరిస్థితులు దిగుబడి పైన ప్రభావం చూపే అవకాశం ఉందని కావున రైతులు నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను ఎంచుకోవాలని అదేవిధంగా ఫామ్ పాండ్ల ను ఏర్పాటు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల తేమ శాతాన్ని నిల్వ ఉంచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా రైతులు ఏ పి ఏ ఐ ఎమ్ ఎస్ / ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని యూరియా డిఎపి కావలసిన ఎరువులు సులభంగా పొందవచ్చని తెలియజేశారు కార్యక్రమంలో తొండూరు విలేజ్ అర్టికల్చర్ అసిస్టెంట్ శాలిని, రైతు శాస్త్రవేత్త వెంకటరాములు, రైతులు శ్యామసుందర్ రెడ్డి , రామ సుబ్బారెడ్డి , శివ శంకర్ రెడ్డి, ఆంజనేయులు రాజశేఖర్ రెడ్డి, గంగాధర పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు: ఏవో రమేష్ రెడ్డి



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని రైతుల పంటలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం టక్కోలి రైతు సేవా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లింగంపల్లి, కడపాయపల్లె, కాజిపల్లి, దేగనవాండ్లపల్లి గ్రామాల రైతుల కోసం 440 యూరియా బస్తాలు దిగుమతి అయ్యాయని చెప్పారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకం తీసుకొస్తే యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని, కొరత లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేత నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

ప్రజాభూమి, సిద్దవటం: జీవ ఎరువుల వినియోగంతో భూసారం పెరిగి, పంట దిగుబడులు మెరుగుపడతాయని వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని టక్కోలి రైతు సేవా కేంద్రంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు కలప ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్, డీబీటీ బయోటెక్ కిసాన్ హబ్ ద్వారా



జీవ ఎరువుల పంపిణీపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచక్షణారహితంగా ఎరువుల వినియోగం వల్ల భూకాలుష్యం ఏర్పడి నేల ఉత్పాదక శక్తి తగ్గుతుందని, రైతుల ఖర్చులు పెరుగుతాయని అన్నారు. కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దుక్కిలో, యూరియాను పంట దశలను బట్టి వినియోగించాలని సూచించారు. ఏవో రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని, రైతుల అవసరాలకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శివయ్య భక్తులకు దారి కష్టాలు

### -వర్షాలతో కోతకు గురైన నిత్యపూజేశ్వర కోన రహదారి.. ఇబ్బందుల్లో భక్తులు

ప్రజాభూమి, సిద్ధవటం:



మండలంలోని వంతాటిపల్లి గ్రామ పరిధి లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజేశ్వర కోనకు వెళ్లే రహదారి వర్షాలకు దెబ్బతిని భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సరికోన, రాగిమాను వంక, మూతికోన, పంచలింగాల గుడి సమీప ప్రాంతాల్లో రహదారి కోతకు గురై పెచ్చులు బయటపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రతి సోమవారం, అలాగే మహాశివరాత్రి, కార్తీక మాసాల్లో వేలాది మంది భక్తులు వచ్చే ఈ క్షేత్రంలో రహదారి పరిస్థితిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళా భక్తులకు టాయిలెట్లు, స్నానపు గదులు వంటి మౌలిక సదుపాయాలు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్వామివారికి కానుకల రూపంలో ఆదాయం వస్తున్నా అభివృద్ధి పనులు జరగడం లేదని వాపోయారు. ప్రస్తుతం నిత్యపూజేశ్వర కోన ఇన్‌చార్జి పాలనలో కొనసాగుతుండగా, శాశ్వత ఈవోను నియమించి రహదారి మరమ్మతులు, భక్తుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఇన్‌చార్జి ఈవో సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దెబ్బతిన్న రహదారిని పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారానే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

**ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి**

**డిపో ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఏపీ పిటీడీ ( ఆర్టీసీ )ఉద్యోగ సంఘాల నాయకులు**



ప్రజాభూమి,పులివెందుల విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారానే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ పిటిడి ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ పిటిడి ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అని,స్త్రీ శక్తి పథకం విజయవంతంగా నడవాలంటే 4000 కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏలు, ఐ ఆర్ లను ప్రకటించాలన్నారు. అలాగే 11వ పిఆర్ సి, డి ఏ, అరియల్స్ ను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు విలీనానికి ముందు ఉన్న పాత విధానంలో రిఫరల్ ఆస్పత్రుల ద్వారా వైద్య సౌకర్యాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ పిటిడి ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 24 జూన్ 2026

## శాస్త్రోక్తంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### జూన్ 24న అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం -జూన్ 29న గరుడసేవ -- జూలై 2న రథోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, వడమాల పేట

తిరుమల తిరుపతి అనుబంధ ఆలయమైన అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందుగా నిర్వహించే పవిత్రమైన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. జూన్ 24 నుండి జూలై 3 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక శోభను మరింత పెంపొందించే ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, అర్చన అనంతరం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఆలయ గర్భగుడి, ప్రాకారాలు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రిని శుద్ధి చేసి, నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు,







పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షించారు. ఈ పవిత్ర కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సుగంధాలతో పరిమళించి, భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు నాంది పలుకుతూ జూన్ 24న రాత్రి 7.30 గంటలకు అంకురార్పణం నిర్వహించనున్నారు. జూన్ 25న ధ్వజారోహణంతో సకల దేవతలను ఆహ్వానిస్తూ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. ఉత్సవాల్లో భాగంగా జూన్ 28న ఆర్జిత కల్యాణోత్సవం, జూన్ 29న గరుడసేవ, జూలై 2న రథోత్సవం, జూలై 3న చక్రస్నానం, ధ్వజావరోహణం నిర్వహించి బ్రహ్మోత్సవాలను ముగించనున్నారు. ఈ దివ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కృపాకటాక్షాలను పొందాలని టీటీడీ కోరుతోంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ప్రశంసాపత్రాలు-జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ మరియు క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున స్కాలర్‌షిప్‌లు మరియు ప్రశంసాపత్రాలను మంజూరు చేశారు. మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఈ తరహా ప్రోత్సాహకాలు వారికి మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థుల్లో చంద్రగిరికి చెందిన ఎస్. ప్రణవి, సాయి హర్షిణి, ఎన్. అక్షయ్, రైల్వే కోడూరుకు చెందిన పీ. మోక్షిత, ఎస్. సురేఖ శ్రావణి, వెంకటగిరికి చెందిన సి.హెచ్. రోహిత, శ్రీకాళహస్తికి చెందిన ఎన్. జెస్సిక, జె. సుబ్రహ్మణ్యమ్మ.. ఈ కార్యక్రమంలో క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ తరఫున డివిజనల్ మేనేజర్ ఎం. జగదీష్, లియాజన్ ఆఫీసర్ ఎస్. ఆరిఫుల్లా, ఏరియా మేనేజర్లు ఈ సిద్ధారెడ్డి, వై. సత్యనారాయణ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ కమిటీ సమావేశం

### పాల్గొన్న తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన టీడీపీ తిరుపతి పార్లమెంట్ కమిటీ సమావేశంలో తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి



పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి చెంచయ్య నాయుడు, యశ్వంత్ రెడ్డి, పార్లమెంట్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం, అలాగే రానున్న పార్టీ కార్యక్రమాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన కాకాని గోవర్ధన్ రెడ్డి


ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు



ఆరోగ్య పరిస్థితిపై ఆరా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన పార్టీ నాయకులు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఆయన అందిస్తున్న సేవలను గుర్తుచేసుకుంటూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కాకాని పూజిత, ఎంపీపీ శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ ప్రిస్కిల్లా తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కామిరెడ్డి సత్యనారాయణరెడ్డికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.నాయకులు మాట్లాడుతూ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## శ్రీకాళహస్తిలో కలకలం: స్వర్ణముఖి నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి




మంగళవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో స్వర్ణముఖి నదిలో ఒక పురుషుడి మృతదేహం కొట్టుకురావడాన్ని స్థానికులు గమనించారు. సమాచారం అందుకున్న కాళహస్తి వన్ టౌన్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, ఎత్తు 5.6 అడుగులు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. శవం నీటిలో కనీసం మూడు నుండి నాలుగు రోజులు నాని ఉండడం వల్ల పైచర్మం ఊడిపోయి, ముఖం గుర్తుపట్టలేని స్థితిలో ఉంది.

పోలీసుల విజ్ఞప్తి: ఈ వ్యక్తికి సంబంధించిన ఎలాంటి ఆచూకీ తెలిసినా లేదా ఎవరైనా మిస్సింగ్ అయినట్లు అనుమానం ఉన్నా.. వెంటనే కాళహస్తి వన్ టౌన్ పోలీసులను సంప్రదించాలని కోరారు. సమాచారం కోసం సంప్రదించాల్సిన నంబర్లు:9440900721, 7780195265

## నాయుడుపేటలో చెత్త పోగులు కుప్పలు కుప్పలుగా పేరుకొని ఉన్న పట్టించుకోని పురపాలక సంఘం

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో భారీగా చెత్త పోగులు పేరుకుపోయాయి. పురపాలక సంఘం కార్మికులు చెత్తను సేకరించకుండా వదిలేయడంతో వీధుల్లో చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. ఈ చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత పురపాలక అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్య శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా శ్రీకాళహస్తిలో ఘన నివాళులు

### దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ : కోలా ఆనంద్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మంగళవారం బెరివారి మండపం కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు కోసం జరిగిన ఉద్యమంలో భాగంగా 1953 జూన్ 23న డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదానం అయ్యారని తెలిపారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడిగా, అఖండ భారతదేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రతి సంవత్సరం జూన్ 23న దేశవ్యాప్తంగా బలిదాన్







దివస్‌గా నిర్వహిస్తూ స్మరించుకుంటారని అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ "ఒకే దేశం - ఒకే రాజ్యాంగం - ఒకే జెండా" అనే లక్ష్యంతో 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారని గుర్తు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రవేశానికి అమలులో ఉన్న పర్మిట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎలాంటి అనుమతి లేకుండా అక్కడికి వెళ్లిన ఆయనను 1953 మే 11న అరెస్టు చేశారని, అనంతరం జైలులో నిర్బంధంలో ఉండగా 1953 జూన్ 23న శ్రీనగర్ జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారని తెలిపారు. ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిందన్నారు. డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనసాగిస్తూ ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆయనకు నిజమైన నివాళి అర్పించారని కోలా ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీసీ సంఘం అధ్యక్షుడు ఎస్వీ రమణ, ఏరియా ఆసుపత్రి సభ్యుడు గరికపాటి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షుడు ఆర్. హరీష్ రెడ్డి, వేదాం కృష్ణయ్య, భాగర్తి వెంకటేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, కిస్సాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కునాటి నాగరాజు, జివి అమర్నాథ్, పుణ్యం డిల్లి కుమార్ రెడ్డి, రాం ఉమాసింగ్, మద్దు వాసు యాదవ్, ధర్మయ్య యాదవ్, చొక్కాణి రామూర్తి, నాగలపురం గోవర్ధన్, పెద్దదాసరి శివారెడ్డి, తానికొండ్ల భరత్ నాయుడు, అయ్యప్ప, హుకీం సింగ్, మండల ప్రధాన కార్యదర్శి మునిరాజు ఆముదాల, కోలే షణ్ముగం, కుమార్, హరి, కె. భాను, భాస్కర్, పవన్ మారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బస్సుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి

### సత్యవేడు డిపో ఎదుట ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు సత్యవేడు డిపో ఎదుట మంగళవారం ఉద్యోగులు, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు తమ చొక్కాలకు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘ కార్యదర్శి ఆర్. జయకుమార్, నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సంఘ కార్యదర్శి వి. బాబు, ఎంప్లాయిస్ యూనియన్ సంఘ కార్యదర్శి ఎస్.ఎమ్. బాబు సంయుక్తంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పేరుతో తీసుకొస్తున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా, ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్వయంగా ఆర్టీసీ ద్వారా నాలుగు వేల కొత్త బస్సులను కొనుగోలు చేసి ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, పన్నెండో వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మధ్యంతర భృతిని తక్షణమే






ప్రకటించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆర్టీసీ పాత వైద్య విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు డిపోకు చెందిన సంయుక్త కార్యాచరణ కమిటీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కులాలను రెచ్చగొట్టి విడగొట్టడమే వైసీపీ నైజం: ఎమ్మెల్యే అరవ శ్రీధర్

ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు



రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు కులాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే నాయకులను కులాల చట్రంలో బంధించవద్దని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను వైసీపీ నేతలు వక్రీకరిస్తున్నారని అన్నారు. శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్త కొట్టె సాయిపై జరిగిన ఘటనలో పవన్ కళ్యాణ్ స్పందించి పరామర్శించడం కేవలం ఒక కార్యకర్తకు మాత్రమే కాకుండా జనసేన శ్రేణులందరికీ ధైర్యం ఇచ్చిన చర్య అని పేర్కొన్నారు. ఒక సాధారణ కార్యకర్త అయిన కొట్టె సాయికి పదవి కల్పించడం ద్వారా కార్యకర్తల పట్ల జనసేనకు ఉన్న నిబద్ధతను నిరూపించారని చెప్పారు.కాపు సామాజిక వర్గం అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, గత ఐదేళ్ల పాలనలో కాపు కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడంతో పాటు కాపు కళ్యాణ మండపాల నిర్మాణాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయ పథకాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు కుల రాజకీయాలను విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేయడాన్ని విమర్శిస్తున్న వైసీపీ నేతలు, తమ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎందుకు పులివెందుల నుంచే పోటీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అవసరమైతే పవన్ కళ్యాణ్ రాయలసీమలోని తిరుపతిలోనూ పోటీ చేయగలరని, ఆయనను ఎదుర్కొనే ధైర్యం వైసీపీకి ఉందా అని సవాల్ విసిరారు.

## ఆధ్యాత్మిక వైభవానికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుంది - ఎమ్మెల్యే పులివర్తి నాని

### శ్రీ శివపార్వతుల విగ్రహాల భూమి పూజలో పాల్గొని పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి,పాకాల,

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం ఉట్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆనందగిరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, ఈఓ, చైర్మన్ కమిటీ సభ్యులు. ఆలయ ప్రాంగణంలోని వినాయక స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని





పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం స్వామివారిని దర్శించుకొని.... ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని స్వామి వారిని ఆకాంక్షించినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి మంగళవారం స్వామివారి ఆలయంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం-అధికారులకు మరమ్మతు పనుల ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు



నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచన.సత్యవేడు మండల కేంద్రంలోని అన్నా క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం క్యాంటీన్‌కు వచ్చిన సాధారణ ప్రజలతో కలిసి ఆయన అక్కడే మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా క్యాంటీన్ భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించారు. నీటి ట్యాంకు పూత పనులతో పాటు, భవనం వెనుక భాగంలో కుదించుకుపోయి దెబ్బతిన్న ఫ్లోరింగ్‌ను తక్షణమే పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంటీన్‌కు వచ్చే నిరుపేదలు మరియు స్థానికులకు నిత్యం నాణ్యమైన, అత్యంత పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని అక్కడి నిర్వాహకులకు స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదల ఆకలి తీరుస్తూ, కడుపునిండా అన్నం పెడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు ఇళంగోవన్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, అడ్వకేట్ రాజా, రవణ మరియు తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జర్నలిస్ట్ రజనీకాంత్ ఆకస్మిక మరణం

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కందాటి రజనీకాంత్ గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న పలువురు పాత్రికేయులు,నాయకులు మేనకూరులోని రజనీకాంత్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజనీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

బుధవారం 24 జూన్ 2026


# వానెల్లూరులో భూముల హడావిడి..! పరిహారం ఆశతో పెరుగుతున్న అక్రమ వ్యవహారాలు - ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ రాకతో భూముల ధరలకు రెక్కలు

### ఇళ్ల స్థలాల పేరుతో వ్యవసాయ భూముల విక్రయాలు - డీకేటీ భూములపై కన్నేసిన దళారులు.. పరిహారం కోసం కొత్త ఎత్తుగడలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వానెల్లూరు రెవెన్యూ పరిధిలో ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిళ్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానున్న నేపథ్యంలో భూ సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ పరిణామాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారులు భూముల కొనుగోలు, అమ్మకాల వ్యవహారాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వానెల్లూరుకు ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములను ఇళ్ల స్థలాల పేరుతో విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం భూముల వినియోగ మార్పిడి ప్రక్రియ పూర్తి చేసి ప్లాట్లుగా విక్రయించాల్సి ఉండగా, అనుమతులు లేకుండానే కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా ప్రభుత్వ డీకేటీ భూములపై కూడా కొందరు కన్నేశారని ఆరోపణలు ఉన్నాయి. తాము ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నామని చూపించి భూ సేకరణ పరిహారం పొందేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూముల్లో సాగు చేస్తున్నట్లు పేర్కొంటూ వినతిపత్రాలు సిద్ధం చేసుకుని రాజకీయ పలుకుబడితో పరిహారం పొందేందుకు యత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. భూముల కొనుగోలు, అమ్మకాల వ్యవహారాలు వేగంగా సాగుతుండటంతో ఆలస్యంగా స్పందించిన అధికారులు రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించినట్లు సమాచారం. అయితే రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినా వాచా విక్రయాలు మాత్రం కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెన్నై, సులూరుపేట, గూడూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు వానెల్లూరు పరిసర ప్రాంతాల్లో మకాం వేసి భూముల వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. మరోవైపు భూ సేకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్థానికేతరుల పేర్లు




కూడా ఉండటం చర్చనీయాంశంగా మారింది.

**"మీకు సగం -- మాకు సగం" అంటూ దళారుల హామీలు**

సమీప గ్రామాలకు చెందిన కొందరు యువకులు భూ యజమానులను సంప్రదిస్తూ, "మీకు పరిహారం ఇప్పిస్తాం... రికార్డులు మా దగ్గర పెట్టండి... వచ్చిన పరిహారంలో సగం మీకు, సగం మాకు" అంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చెన్నై, నెల్లూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన భూ యజమానులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. భూములపై ప్రత్యక్ష అనుభవం లేకపోయినా, కేవలం పాస్‌పుస్తకాలు, పాత రికార్డుల ఆధారంగా పరిహారం ఇప్పిస్తామని కొందరు దళారులు హామీలు ఇస్తున్నట్లు సమాచారం. దీంతో భూ సేకరణ ప్రక్రియ పారదర్శకతపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రశ్నలు ఎన్నో... సమాధానం ఎవరిది?**

భూముల అమ్మకాలు, డీకేటీ భూముల వ్యవహారం, పరిహారం కోసం జరుగుతున్న ప్రయత్నాలపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. భూ సేకరణ ప్రక్రియలో అర్హులకే న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మోదీ పాలన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనకల్యాణ శిబిరం ప్రారంభం

### -ప్రజా సంక్షేమం -- అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మోదీ ప్రభుత్వం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జనకల్యాణ శిబిరం" తిరుపతి జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలను నేరుగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను మరింత పెంచారని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని మోదీ ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.



ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందని వివరించారు. జనకల్యాణ శిబిరంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు దరఖాస్తుల ప్రక్రియ, పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ సేవల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోపి ఆచారి, బీజేపీ నాయకుడు డాక్టర్ శ్రీహరి, దాసరి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొండేటి ప్రేమ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, బీజేపీ నాయకులు పొన్నగంటి భాస్కర్, వేణు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్, మునేంద్ర, రూపేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో మోదీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొని జనకల్యాణ శిబిరాన్ని విజయవంతం చేశారు.

# తల్లికి వందనం నిధులు విద్యార్థుల అవసరాలకే వినియోగించాలి

- తల్లిదండ్రుల్లో మరింత అవగాహన పెరగాలి
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విద్యా సంస్కరణలకు ఎనలేని కృషి
- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల హాజరు పెంపు, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం లక్షలాది కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండీ అబ్దుల్ రహీమ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య పేర్కొన్నారు. స్థానిక మీడియాతో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో "తల్లికి వందనం" పథకం అత్యంత కీలకమైనదిగా నిలిచిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, సాంకేతిక ఆధారిత బోధన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి విద్యార్థికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని, విద్యాభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న "తల్లికి వందనం" నిధులు విద్యార్థుల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, చెప్పులు, స్టేషనరీ సామగ్రి, డిజిటల్ విద్యా అవసరాలు వంటి వాటి కోసం వినియోగించాల్సి ఉండగా, కొన్ని కుటుంబాల్లో ఈ నిధులు



ఇంటి ఖర్చులు, అప్పుల చెల్లింపులు మరియు ఇతర అవసరాలకు మళ్లుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొంతమంది విద్యార్థులు ఇప్పటికీ పాత బ్యాగులు, చిరిగిన యూనిఫాంలతో పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. మరికొందరికి నోట్‌బుక్స్, పెన్నులు వంటి కనీస విద్యా సామగ్రి కూడా అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి పిల్లల విద్యకు వినియో గించినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ఇంటి ఖర్చులు ఎప్పటికీ ఉంటాయని, కానీ విద్యలో జరిగిన లోటు పిల్లల జీవితాంతం ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అందువల్ల తల్లికి వందనం నిధులు అందిన వెంటనే ముందుగా పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని, అనంతరం మిగిలిన మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీలు ఈ అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో దూరదృష్టితో ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి. పిల్లల చదువుపై పెట్టే ప్రతి రూపాయి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. తల్లికి వందనం నిధులు నిజంగా విద్యార్థుల విద్యకే ఖర్చు అయినప్పుడే ఈ పథకం పూర్తి స్థాయిలో విజయవంతమవుతుంది" అని వారు పేర్కొన్నారు.

## పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పురోగతిలో విశిష్ట ఫలితాలు సాధించిన పుత్తూరు, శ్రీకాళహస్తి రవాణాశాఖ కార్యాలయాలు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడంలో తిరుపతి జిల్లా రవాణాశాఖ కార్యాలయాలు విశిష్ట ఫలితాలను సాధిస్తున్నాయని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల అభిప్రాయాలను అంచనా వేయుటకు నిర్వహించబడుతున్న ఫీడ్‌బ్యాక్ వ్యవస్థలో, మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం గత రెండు నెలలుగా వరుసగా 100 శాతం పాజిటివ్ పబ్లిక్



పర్సెప్షన్ నమోదు చేసి రాష్ట్రంలో వరుసగా రెండు సార్లు ప్రథమ స్థానం పొందడం విశేషమని అదేవిధంగా, మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడి గారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం 96 శాతం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ నమోదు చేసి రాష్ట్రంలో ద్వితీయ స్థానం పొందడం కూడా ప్రశంసనీయమని తెలిపారు. ఈ ఫలితాలు సంబంధిత మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతకు, వారి అంకితభావానికి, క్రమశిక్షణకు మరియు సేవా దృక్పథానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శక మరియు మర్యాదపూర్వక సేవలు అందించడంతో పాటు, సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం వల్లనే ఈ స్థాయి ప్రజాదరణ లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మరియు శ్రీకాళహస్తి మోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మరియు సిబ్బందిని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మెమెంటో బహుకరించి సత్కరించారు ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వారి సూచనల మేర "ప్రజల సంతృప్తి మరియు విశ్వాసమే ప్రభుత్వ సేవల విజయానికి నిజమైన కొలమానం అని మరియు ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకత మరియు జవాబుదారీతనంతో వ్యవహరించడం ద్వారా ప్రజల ఆదరణను మరింత పెంపొందించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ తెలిపారు.

## శ్రీకాళహస్తి పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడాలి - సిపిఐ

**అధ్యక్షత: కోగిలి మునిచందు**

**ముఖ్య అతిథులు: సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల గురవయ్య- సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి**

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యల పరిష్కారంపై సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోగిలి మునిచందు అధ్యక్షత వహించగా, సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తులకు రక్షణ కల్పించడంతో పాటు పట్టణంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలో గంజాయి విక్రయాలు, వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రోజురోజుకు తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య కారణంగా ప్రజలు, వ్యాపారులు, భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ నియంత్రణకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే గతంలో ప్రజల దాహార్తిని తీర్చిన పబ్లిక్



ట్యాపులను పునరుద్ధరించి పేద, మధ్యతరగతి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మించల శివ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, స్ట్రీట్ వెండర్స్ నాయకుడు మురళి, ఆటో యూనియన్ నాయకుడు తమీం, దిలీప్, జనార్ధన్, హరి, గంగమ్మ, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 73 వ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు



గూడూరు అర్బన్ మండలం బీజేపీ అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 73వ వర్ధంతి వేడుకలను గూడూరు అర్బన్ మండల బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగర బిజెపి అధ్యక్షులు కే దయాకర్. జిల్లా కార్యవర్గ సభ్యులు, శివాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు లు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం బలిదాన్ కాబడిన ఏకైక దేశ భక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. జన సంఘ్ ను స్థాపించి కాంగ్రెస్ పార్టీ విధానాలను వ్యతిరేకించి బీజేపీ స్థాపనకు కారకుడయ్యారన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను దేశ ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు.. గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ అధ్యక్షులు.. కటికాల సురేష్, నగర కార్యదర్శి కోవి భార్గవ్ చౌదరి, యువమోర్చా అధ్యక్షులు.. సిహెచ్ శివ, కోశాధికారి నిరంజన్, తాటిపత్రి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు



మహిళలు మరియు పిల్లలలో ఆత్మహత్యల నివారణ ప్రతి ప్రాణం విలువైనది మనం కలిసి కాపాడుదాము గూడూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సి డి పీ ఒ ఎస్.కె మహబూబ్ అన్నారు, ఆమె ఆదేశాల మేరకు సూపర్వైజర్ బి. హైమావతి కార్యంలో ఆధ్వర్యంలో మహిళలు మరియు పిల్లలలో ఆత్మహత్యల నిర్వహణ కార్యక్రమం పూల తోట-3 అంగనవాడి కేంద్రంలో నిర్వహించడం జరిగినది. సమాజంలోని కుటుంబాలలో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి ఆడవాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంగనవాడి కేంద్రంలో గర్భిణీలు బాలింతలు 6 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలు తల్లులను సమావేశ పరచడమైనది. మీరు ఒంటరిగా లేరు, మీ బాధలను పంచుకోండి సమస్యలకు పరిష్కారం ఉంటుంది. సహాయం కోరడం బలహీనత కాదు చిన్న సహాయం ఒక పెద్ద మార్పు, ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడవచ్చు. జీవితం అందమైనది ఆశను నమ్మండి ముందుకు సాగండి అని వివరించడమైనది. మీలో ఎవరికైనా బాధ ఉన్న సమస్య ఉన్న స్నేహితులతో తల్లులతో తోబుట్టువులతో మాట్లాడితే మనసు ఉపశమనం పొందుతుంది. ప్రాణం చాలా విలువైనది. ప్రతి మనిషి ఆశతో జీవించాలని మీ అక్క జీవితాన్ని చక్కగా మలచుకోవాలని తెలియచేయడ మైనది. మానసిక ఆరోగ్యం బాగా లేకపోతే సహాయం కొరకు నెంబర్ 14416కు ఫోన్ చేయవలెను 24ఐ7 ఉచిత సేవ అందించబడును. మహిళల హెల్ప్ లైన్ నెంబర్ కొరకు 181 ఫోన్ చేయవలెను 24ఐ7 అందుబాటులో ఉంటుంది చైల్డ్ లైన్ నంబర్ కొరకు 1098 డయల్ చేయండి 24ఐ7 పనిచేస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోవాలని తెలియచేయడ మైనది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆర్ అరుణాదేవి పిడి. కిష్టమ్మ ఎస్.కె. షబీనా బి. సరస్వతి హెల్పర్లు మరియు తల్లులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమన్వయ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



జూన్ 28 నుండి 30, 2026 వరకు నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. జ్యోతి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో శ్రీ మధుసూదన్, సీడీపీఓ శ్రీమతి ఎస్.కె. మహబూబి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల పరిధిలోని 0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమ షెడ్యూల్ జూన్ 28 పోలియో బూత్‌లలో చుక్కలు వేయడం. జూన్ 29: బూత్‌లకు రాని పిల్లలకు ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేయడం. జూన్ 30: మిగిలిన పిల్లలందరికీ వందశాతం పోలియో చుక్కలు అందించడం. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, మారుమూల ప్రాంతాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏసిడిపిఓ, ఎంపీహెచ్ఈఓ వి. వరప్రసాద్, ఎంఎంపీహెచ్ఎస్ నల్లిబోయిన మస్తానయ్య, హెల్త్ అసిస్టెంట్ గడ్డం నాగేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్లను కలిసిన బీజేపీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు ఆర్డీఓ గా,మున్సిపల్ కమీషనర్లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అరుణ కుమారి, మల్లికార్జున రావు లను మంగళవారం గూడూరు అర్బన్ మండల బీజేపీ అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఆర్డీఓ కు గూడూరు రెవెన్యూ డివిజన్ లో నెలల తరబడి పరిష్కారం కానీ భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని ఆ సమస్యలను



పరిష్కరించే విధంగా చూడాలని గూడూరు అర్బన్ మండల బీజేపీ ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు. అదేవిధంగా గూడూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రావు ను మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు శివాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు ఓబీసీ అధ్యక్షులు నగర ఉపాధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ యాదవ్ నగర కార్యదర్శి కే భార్గవ్ చౌదరి,తాటి పర్తి రమేష్,తదితరులున్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్,కు సాగర స్వాగతం లభించింది



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
మంగళవారం 23.06.2026. గౌ.జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శ్రీ అంతర్ సింగ్ ఆర్య,కిరేణిగుంట ఎయిర్పోర్ట్ లో సాదర స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్. ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి తిరుపతికి వెళ్లారు.

## ఆదర్శ రైతు అక్కుపల్లి ముసలయ్య మరణం పట్ల జనసేన నాయకులు సంతాపం

**- ఆప్త మిత్రుడి మరణంపై దండి రాఘవయ్య ఆవేదన**

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన నరేంద్ర దండి**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్
ముచ్చివోలు గ్రామానికి చెందిన కష్టజీవి, నిజాయితీ పరుడు, ఆదర్శ రైతు అక్కుపల్లి ముసలయ్య (80 సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో, గుండె మరియు మూత్రపిండాల సంబంధిత సమస్యలతో కన్నుమూయడం బాధాకరం. ముసలయ్య తో మా తండ్రి, జనసేన పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య కి ఎంతో సన్నిహితమైన అనుబంధం ఉండేది. తన ఆప్త మిత్రుడిని కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి మరియు ఆవేదన వ్యక్తం చేశారు. నిరాడంబర జీవితం, కష్టపడి పనిచేసే తత్వం, గ్రామ సమాజం పట్ల అంకితభావంతో ముసలయ్య అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆయన మరణం ముచ్చివోలు గ్రామానికి తీరని లోటు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి జనసేన పార్టీ తరపున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాము. ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, అక్కుపల్లి ముసలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నాము.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల
హైదరాబాద్ కు చెందిన కల్లా సత్య రిషబ్ టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు మంగళవారం రూ.10,01,116 విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం - ప్రాణాపాయ స్థితిలో న్యాయవాది



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వలన శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్కు చెందిన మానవహక్కుల న్యాయవాది కె.విజయ కిరణ్ (కిరణ్ కుమార్) ప్రాణాపాయ స్థితికి చేరుకున్నట్లు తెలుస్తోంది. గత 20 తేదీ రాత్రి తీవ్రమైన కడుపునొప్పితో ఎమర్జెన్సీ వార్డుకు వచ్చిన బాధితుడిని అక్కడి వైద్యులు "గ్యాస్ ట్రబుల్" గా నిర్ధారించి సాధారణ వైద్యం చేసి వెంటనే ఇంటికి పంపించారు. తర్వాతి రోజు ఆయన కడుపు నొప్పి తీవ్రం కావడంతో తిరుపతి ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఆయన సమస్య గ్యాస్ ట్రబుల్ కాదని, అపెండిసైటిస్ (24 గంటల కడుపునొప్పి) అని గుర్తించారు. కానీ అప్పటికే ఆయన అప్పెండిక్స్ పగిలిపోయి, అందులోని ద్రవాలు ప్రేగుల చుట్టూ చేరడంతో పరిస్థితి ఆయన ప్రాణాపాయ స్థితిలోకి చేరుకున్నారు. దీనితో సదరు ప్రైవేటు ఆసుపత్రి వారు తిరుపతిలోని ప్రముఖ సర్జన్ డాక్టర్ చక్రధర్ వద్దకు రోగిని పంపగా ఆయన మరియు ఆయన వైద్య సిబ్బంది రాత్రి విజయ్ కిరణ్ కు ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు అపెండిసైటిస్ ను సరైన సమయంలో గుర్తించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని కాబట్టి వెంటనే శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది విజయ్ కిరణ్ కుటుంబ సభ్యులు మరియు అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఒక న్యాయవాది పరిస్థితే ఇలా ఉంటే, సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

## ఎరువుల దుకాణం పై విజిలెన్స్ అధికారులు దాడులు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు గల శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను వి జిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు విజిలెన్స్ వ్యవసాయ అధికారి జి లక్ష్మణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలకు సంబంధించి అమ్మకాలను మరియు కొనుగోలుకు సంబంధించి తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి విత్తనాలు నిల్వ ఉన్న గోదామునకు అనుమతులు లేని కారణం చేత 799.725 కేజీ ల విత్తనాలు వాటి విలువ రూ 4,57, 500 విలువగల విత్తనాలను మొత్తం జప్తు చేసి 6ఏ కేసు బుక్ చేసి జాయింట్ కలెక్టర్ కు సమర్పిస్తామని వారు తెలిపారు. అలాగే పురుగుమందుల స్టాక్ రిజిస్టర్ లో అమ్మకాలు, కొనుగోలు సరిగా నమోదు చేయనందున మొత్తం సరిజేసుకొనుటకు గడువు ఇస్తూ 619 లీటరుల పురుగు మందులు మరియు వాటి విలువ రూ 9,38900 రూపాయలు అమ్మకాలను నిలిపివే శారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, పులివెందుల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**దేశ సమగ్రత కోసం బలిదాన్ కాబడిన ఏకైక దేశ భక్తుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ**

**-కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు**



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మంగళవారం ఉదయం 9.00 గంటలకు బెరివారి మండపం కూడలి నందు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆర్టికల్ 370ని వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953, జూన్ 23న డా. ముఖర్జీ బలిదానం కావడం జరిగిందన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, అఖండ భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయులు డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ప్రతి సంవత్సరం జూన్ 23న బలిదాన్ దివస్ గా దేశం మొత్తం జరుపుకుంటారని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాన్ని ఇవాళ ఘన నివాళులతో స్మరించుకుంటారు. జమ్మూకాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడి భారత దేశంలో ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా ఉండాలన్న లక్ష్యంతో 1951లో భారతీయ జనసంఘ్ ను ఆయన స్థాపించారు. జమ్మూకాశ్మీర్ లో ప్రవేశించడానికి పర్మిట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎలాంటి అనుమతి లేకుండా జమ్మూకాశ్మీర్ లోకి ప్రవేశించిన ఆయన్ని 1953 మే 11న అరెస్ట్ చేశారు. అతన్ని జైలులో చిత్రహింసలకు గురైన ఆయన 1953 జూన్ 23న శ్రీనగర్ జైలులో అనుమానాస్పద పరిస్థితిలో మరణించారు. ఆయన మరణం ఇప్పటికి ఒక మిస్టరీగా మిగిలిందని, ఆయన ఆశయాలను మన ప్రధాని కొనసాగిస్తూ 370 ఆర్టికల్‌ను రద్దుచేసి డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ కి ఘనమైన నివాళులు అర్పించారని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీసీ సంఘం అధ్యక్షులు ఎస్వీ రమణ, ఏరియా ఆసుపత్రి సభ్యులు గరికపాటి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదాం కృష్ణయ్య, భాగర్తి వెంకటేష్, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, కిస్సాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కునాటి నాగరాజు, సీనియర్ నాయకులు జివి అమర్నాద్, పుణ్యం డిల్లి కుమార్ రెడ్డి, రాం ఉమాసింగ్, మద్దు వాసు యాదవ్, ధర్మయ్య యాదవ్, చొక్కాణి రామూర్తి, నాగలపురం గోవర్ధన్, పెద్దదాసరి శివా రెడ్డి, తానికొండ్ల భరత్ నాయుడు, అయ్యప్ప, హుకీం సింగ్, మండల ప్రధాన కార్యదర్శి మునిరాజు ఆముదాల, కోళే షణ్ముగం, కుమార్, హరి, కె. భాను, భాస్కర్, పవన్ మారి పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..! - జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

- **రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో "రైతన్నా మీకోసం..." కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి**
- **చెన్నూరు, ఖాజీపేట మండలాల్లో రైతుడిపో, పంటల పరిశీలన**



ప్రజాభూమి ప్రతినిధి,కడప: వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక రంగాల్లో రైతులకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు.మంగళవారం చెన్నూరు మండలం రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు, పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాల్లో భాగంగా రైతులకు వ్యవసాయ అధికారులు.. సాగుబడిలో మెళుకువలను, ప్రభుత్వం ద్వారా అందే రైతు రాయితీలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన, పాడి రంగాలను పటిష్టం చేసేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లా యంత్రాంగం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉందన్నారు.

**షేడ్ నెట్ హౌస్ నర్సరీ పరిశీలన..**

అంతకుముందు కడప నగర గ్రామీణ పరిధిలోని పాలెంపల్లె గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "షేడ్ నెట్ హౌస్" నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ, జాతీయ ఉద్యాన పంటల మిషన్ సహకారంతో 50 శాతం రాయితీపై రూ.22.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యాన రైతులకు వ్యాధి నిరోధక, నాణ్యమైన మొక్కల సరఫరాలో ఇటువంటి నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

**రైతు డిపోలో ఎరువుల పంపిణీ విధానం తనిఖీ..**

చెన్నూరు మండల కేంద్రంలోని సుప్రియ రైతు డిపోను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, నూతనంగా అమలులోకి వచ్చిన వ్యవసాయ సమాచార నిర్వహణ అనువర్తనం ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ విధానం పారదర్శకంగా, సులభంగా సాగుతోందని పేర్కొంటూ రైతుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డిపోలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు తదితర నిల్వలు, ధరలు, నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.

**పశువైద్యశాల, గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీ..**

రామన్నపల్లెలోని పశువైద్యశాల, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పశువైద్యశాలలో మందుల నిల్వలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి పశుపాలకులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయంలో పౌర సేవల తీరుపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సంక్షేమ పథకాలు సజావుగా అందుతున్నాయా లేదా అని అడుగుతూ.. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, పౌరసేవలపై ప్రజల సంతృప్తి శాతాన్ని కూడా తెలుసుకున్నారు.

**ఉద్యాన పంటల సాగుపై రైతులకు సూచనలు..**

ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లెలో సూక్ష్మ సేద్యం ద్వారా సాగు చేస్తున్న అరటి తోటలను, పాటిమీదపల్లెలో బొప్పాయి, పూల తోటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉద్యాన పంటలకు అనుకూల వనరులు ఉన్న ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా ఉద్యాన పంటల సాగుకు ముందుకు రావాలని, దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## మీ భద్రత మా బాధ్యత" నినాదంతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు

**- మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై నేరాల నివారణపై చైతన్యం.**
**- శక్తి యాప్ వినియోగం, సైబర్ మోసాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన.**
**- రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై సూచనలు.**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు "మీ భద్రత మా బాధ్యత" అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం, నేరాల నివారణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో చట్టం నిబంధనలు, శక్తి యాప్ వినియోగం, సైబర్ మోసాల నుంచి రక్షణ చర్యలపై పోలీసు అధికారులు విద్యార్థినులు, యువతకు సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన సందర్భంలో వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని వివరించారు. రోడ్డు భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్, 112 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, మహిళా సాధికారత, సైబర్ భద్రత, రోడ్డు భద్రత వంటి అంశాలపై జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.



## రేణిగుంటలో, యువకుడు అనుమానాస్పద మృతి



ప్రజా భూమి ప్రతినిధిరేణిగుంట:
రేణిగుంట పట్టణంలోని స్థానిక బుగ్గ వీధిలో నివాసం ఉంటూ (సి ఆర్ ఎస్ )లోని (సి బి ఆర్) సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న రాజమండ్రి సమీపంలోని కడియపులంకకు చెందిన కిల్లి రవి మంగళవారం ఇంట్లో ఉరివేసుకొని ఉండడాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రేణిగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని,రుయా హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్‌కు దమ్ముంటే కాపు నేతల్లో ఒకరిని సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి: కిరణ్ రాయల్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
రాష్ట్ర రాజకీయాలు కులాల చుట్టూ తిరగడం దురదృష్టకరమని జనసేన పార్టీ తిరుపతి ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గం 25 నుంచి 27 శాతం వరకు ఓటు బ్యాంకుగా ఉందని, ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా కాపుల ఓట్లు కీలకమని పేర్కొన్నారు. తిరుపతిలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గం మద్దతుతోనే కూటమి ప్రభుత్వం 164 స్థానాల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే వైసీపీ కాపు సామాజిక వర్గాన్ని రాజకీయ పావులుగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు.ఇటీవల పేర్ని నాని, అంబటి రాంబాబు, కన్నబాబు, అమర్‌నాథ్, బొత్స తదితర నాయకులు సమావేశం కావడం జనసేన, కూటమిని బలహీనపరిచే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి నిజంగా దమ్ముంటే ఆ ఐదుగురు కాపు నేతల్లో ఒకరిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని సవాల్ విసిరారు. అంతేకాకుండా ఐదుగురికి ఒక్కో ఏడాది చొప్పున ముఖ్యమంత్రి పదవి పంచాలని సూచించారు. ఎవరిని సీఎం అభ్యర్థిగా ప్రకటించినా తాను ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తానని అన్నారు.ప్రతి అంశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను బాధ్యుడిగా చూపించడం సరికాదని కిరణ్ రాయల్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంగవీటి రాధాను నయవంచన చేసి గ్రూపు రాజకీయాలకు శ్రీకారం చుట్టారని, అదే విధానాన్ని జగన్ కొనసాగిస్తూ కాపు సామాజిక వర్గాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డిపై కూడా కిరణ్ రాయల్ తీవ్ర విమర్శలు చేశారు. రూ.300 చొప్పున చెల్లించే "పెయిడ్ ఆర్టిస్టులతో" నిరసనలు నిర్వహించడం భూమన కుటుంబానికి అలవాటైందని వ్యాఖ్యానించారు. భూమన కుటుంబ సభ్యులు అనేక శాఖల్లో తమ ప్రభావాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అభినయ్ రెడ్డి అనుచరుడు చైతన్య యాదవ్ అరాచక శక్తిగా వ్యవహరించాడని, వడ్డీ వ్యాపారాలు నిర్వహించాడని ఆరోపించిన కిరణ్ రాయల్, భూమన కరుణాకర్ రెడ్డికి కాపు సామాజిక వర్గం అంటే భయమని, చిన్న అంశాలను కూడా రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కాపు ఓట్లు రాకపోవడంతో ఆ సామాజిక వర్గాన్ని రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

## ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్య సేవలు అందాలి: ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**- 1 లక్షా 60వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును నూర్ అహ్మద్‌కు అందజేసిన ఎమ్మెల్యే..**



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం దామలచెరువు పంచాయతీకి చెందిన నూర్ అహ్మద్‌కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి 1 లక్షా 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా వాళ్ల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలను వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నాని కి నూర్ అహ్మద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణలంక పీఎస్‌లో కీలకమైన సీసీ ఫుటేజ్ మాయం

- ఈ ఘటన వెనక పెద్దల హస్తం. అందుకే అంతా గోప్యం
- సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో ప్రభుత్వం కుట్ర
- 'సిట్' దర్యాప్తు పేరుతో కాలయాపన. అంతా డ్రామా
- దాని వల్ల కేసు తేలదు. బాధితులకు న్యాయం జరగదు
- అందుకే సాయికృష్ణ కేసు సీబీఐకి అప్పగించాల్సిందే
- వంగవీటి నరేంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
గాదె సాయికృష్ణ కేసు విషయంలో టీడీపీ కూటమి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అనుసరిస్తున్న వైఖరి అత్యంత దారుణంగా ఉందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర ఆక్షేపించారు. ఈ కేసులో తొలి నుంచి సాక్ష్యాధారాలను పక్కా ప్రణాళికతో మాయం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తాజాగా కృష్ణలంక పీఎస్‌లో సీసీ ఫుటేజ్ మాయం అందుకు నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండబోదని స్పష్టం చేశారు. ఈ కేసులో బాధితులకు న్యాయం జరగాలంటే సీబీఐకి అప్పగించాల్సిందే అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వంగవీటి నరేంద్ర తేల్చి చెప్పారు. ప్రెస్‌మీట్‌లో వంగవీటి నరేంద్ర ఇంకా ఏం మాట్లాడారంటే..: సాయికృష్ణ కేసు వెలుగులోకి వచ్చాక పోలీసుఅధికారులు స్వయంగా రంగంలోకి దిగి, ఒక కానిస్టేబుల్‌ను భయపెట్టి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజీని డిలీట్ చేయించారు. కృష్ణలంక పీఎస్ నుంచి స్వర్ణపురి వరకు దాదాపు 30కి పైగా హైరిసొల్యూషన్ సీసీ కెమెరాలు ఉన్నాయి. అంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఎక్కడా ఫుటేజీ లభ్యం కాకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. సాక్ష్యాలను చెరిపేయడానికి పోలీసు అధికారులు ముందస్తు ప్లాన్ వేసుకున్నారని స్పష్టమవుతోంది.

ఈ కేసులో కనీస చట్టపరమైన నిబంధనలను కూడా పాటించలేదు. నిందితుడిని అరెస్ట్ చేసినప్పుడు ఉండాల్సిన 'అరెస్ట్ మెమో' గానీ, అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు చేయించిన మెడికల్ చెకప్ రిపోర్టులు గానీ, సీసీటీవీ ఫుటేజీల బ్యాకప్ గానీ ఏ ఒక్క డాక్యుమెంట్‌నూ పోలీసులు ప్రొడ్యూస్ చేయకపోవడం అనేక అనుమానాలకు తావునిస్తోంది. ఒక వ్యక్తిని చంపేసి, కాల్చి బూడిద చేసిన తర్వాత.. సాక్ష్యాధారాలు లేకుండా కేసును క్లోజ్ చేయాలని చూస్తున్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చిన టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పుడు ఏమయ్యారు? విజయవాడ పోలీస్ కమిషనర్ (సీపీ) ప్రమేయం లేకుండా, ఆయనకు సమాచారం లేకుండానే టాస్క్ ఫోర్స్ పోలీసులు అంత దూరం వెళ్లి ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తారా? కేవలం సీఐ నాగరాజును మాత్రమే అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. ఆ రోజు కృష్ణలంక స్టేషన్‌లో ఉన్న మొత్తం సిబ్బందిని నిందితులుగా చేర్చాలి. విజయవాడ సీపీ, రాష్ట్ర డీజీపీని కూడా ఈ కేసులో బాధ్యులను చేయాలి. వారిని కూడా దర్యాప్తు పరిధిలోకి తీసుకురావాలి.

ఇంతటి దారుణమైన ఘటన జరిగినా సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత, డీజీపీ కానీ, ఎందుకు ఒక్క ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదు? మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఒక సమావేశంలో మాట్లాడుతూ, ఒక రౌడీషీటర్ విషయంలో స్పందించాలా? అనడం ఆయన బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. ఇంకా గతంలో చిత్తూరులో రాము అనే బీసీ వ్యక్తిపై దాడి జరిగినా, విజయనగరంలో కళావతి, కర్నూలు జిల్లాలో గంగమ్మ, శ్రీకాకుళంలో తిరుపతమ్మపై దాడి జరిగినా పవన్ ఇప్పటి వరకు నోరు మెదపలేదు.

ఎన్నికల ముందు సుగాలీ ప్రీతి కేసులో న్యాయం చేస్తానని హామీ ఇచ్చి, గెలిచిన తర్వాత, అది తన శాఖ పరిధిలో లేదని చెప్పడం అనైతికం. ఇంకా ఆ కేసులో గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాక్ష్యాధారాలన్నీ తారుమారు చేశారని చెప్పడం అత్యంత హేయం. అంత కంటే పచ్చి అబద్ధం, దిగజారుడుతనం మరొకటి ఉండదు. సుగాలిప్రీతి ఘటన జరిగింది.. అంతకు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో. ఆ కేసులో సాక్ష్యాధారాలన్నీ మార్చేసింది కూడా ఆ ప్రభుత్వ హయాంలోనే. అప్పుడు చంద్రబాబు ప్రభుత్వానికి పవన్‌కళ్యాణ్ మద్దతునిచ్చారు. వాస్తవాలన్నీ అలా ఉన్నా, పవన్‌కళ్యాణ్ కూడా అచ్చం సీఎం చంద్రబాబు మాదిరిగా నిస్సిగ్గుగా, నిర్లజ్జగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. పోలీసుల కస్టోడియల్ డెత్‌కు గురైన గాదె సాయికృష్ణ జనసేన పార్టీకి చెందిన వ్యక్తి అని చెబుతున్నారు. ఆ పార్టీ కార్యకర్తగా కూడా ప్రచారం జరుగుతోంది. సాయికృష్ణ కుటుంబంలో దాదాపు 22 మంది సభ్యులు కూటమి అధికారంలోకి రావాలని జనసేనకు ఓటు వేశారు. ఆ కుటుంబంలోని ఒక వ్యక్తిని పోలీసులు చంపేసినా పవన్‌కళ్యాణ్, ఆ బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా మాట్లాడకపోవడం దారుణం. పైగా చనిపోయిన వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడడం అత్యంత హేయం. ఈరోజు ఆ కన్నతల్లి రోదన, ఆవేదన ఈ ప్రభుత్వానికి కానీ, పవన్‌కళ్యాణ్‌కు కానీ వినిపించడం లేదా? ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ ఆ బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి చొరవ చూపాలి. లాకప్‌డెత్, ఆ తర్వాత పరిణామాలన్నీ కేవలం సీఐ స్థాయిలో జరిగినవి కానేకావు. ఇందులో కచ్చితంగా పోలీస్ బాస్‌లు.. విజయవాడ నగర సీపీ, డీజీపీ ప్రమేయం ఉంది. కాబట్టి వారిపైనా తగిన చర్యలు తీసుకోవాలి. ముందుగా వారిద్దరినీ సస్పెండ్ చేయాలి. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సిట్' వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండబోదు కాబట్టి, కచ్చితంగా కేసును సీబీఐకి అప్పగించాలి. అలాగే గాదె సాయికృష్ణ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పార్టీ తరపున పోరాడుతూనే ఉంటామని వంగవీటి నరేంద్ర చెప్పారు.

# రెండేళ్లలో 17 మంది దళిత యువకుల మరణాలు

- గంజాయి అమ్మకపోతే పోలీసుల వేధింపులు
- క్రాంతి కుమార్ మృతిపై సీబీఐ దర్యాప్తు జరగాల్సిందే
- దళిత యువకులతో గంజాయి అమ్మకాలా?
- నిరాకరిస్తే వేధించి మరీ చంపేస్తున్నారు
- క్రాంతికుమార్ మృతి వెనుకా గంజాయి దందా
- కూటమి సర్కార్ లో దారుణంగా దళితుల పరిస్థితి
- రెండేళ్లలో 17 మంది వేధింపుల వల్లే చనిపోయారు
- అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు
- క్రాంతి కుమార్ ఆత్మహత్యపైనా అదే మౌనం
- ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రాష్ట్రంలో ఈ రెండేళ్లలో ప్రభుత్వ వేధింపుల వల్ల 17 మంది దళిత యువకుల మరణాలు చోటు చేసున్నాయని, ఇప్పుడు క్రాంతి కుమార్ ఆత్మహత్య కూడా ఇదే కోవలోకి వస్తుందని, అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ నేతలు మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మండిపడ్డారు. ఇవాళ కృష్ణలంకలో పోలీసుల వేధింపులతో సెల్ఫీ వీడియో తీసుకుని చనిపోయిన పేరుపోగు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పార్టీ నేతలు కాకుమాను రాజశేఖర్, డైమండ్ బాబు, ఇతర నాయకులతో కలిసి వారు పరామర్శించారు. గంజాయి అమ్మకపోతే వేధింపులకు గురిచేసి దళిత యువకుల్ని చంపేస్తున్నారని, కాబట్టి క్రాంతి కుమార్ మృతిపై సీబీఐ దర్యాప్తు జరిపిస్తేనే నిజానిజాలు వెలుగులోకి వస్తాయని అంబటి రాంబాబు, మొండితోక అరుణ్ కుమార్ తేల్చిచెప్పారు. ప్రెస్ మీట్లో అంబటి రాంబాబు, మొండి తోక అరుణ్ కుమార్ ఇంకేమన్నారంటే... కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో దళితుల పరిస్థితి ఎలా ఉందో చెప్పడానికి నిదర్శనం క్రాంతి కుమార్ ఆత్మహత్య. ఈ రెండేళ్లలో 17 మంది దళిత యువకులు ప్రభుత్వ వేధింపుల వల్ల చనిపోయారు. ఇందులో 15 మంది మాదిగ యువకులు, ఇద్దరు మాల యువకులు ఉన్నారు. మాట్లాడితే చంద్రబాబు తాను పెద్దమాదిగ అని, మాదిగలకు పెద్ద దిక్కుగా ఉంటానని చెప్పుకుంటారు. రాష్ట్ర హోంమంత్రి సైతం అదే సామాజిక వర్గానికి చెందిన వారు. మీ టీడీపీ జెండా మోసి, మీ విజయంలో తమ వంతు పాత్ర పోషించిన దళిత నేత పేరు పోగు వెంకటేశ్వరరావు గారి కుమారుడు క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియో తీసుకుని చనిపోతే, చంద్రబాబుకు, హోంమంత్రికి, కూటమిలో దళిత ఎమ్మెల్యేలకు పరామర్శించే తీరిక లేదు. తాను ఈ వ్యక్తి వేధింపుల వల్ల చనిపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకుంటే, ఏమాత్రం చలనం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గత రెండేళ్లలో ఇంత మంది దళిత యువకులు చనిపోతే రాష్ట్ర హోంమంత్రి కానీ, ఎస్సీ ఎమ్మెల్యేలు ఎప్పుడైనా స్పందించారా ? చనిపోయిన వారిలో వీడియో తీసుకుని మరీ సాక్ష్యంగా పెడితే కూడా ఈ ప్రభుత్వానికి సంబంధం లేదనట్లుగా చేతులు దులుపుకుంటున్నారు. ఈ చావులతో మీరు పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఈ ప్రభుత్వానికి ఇప్పటికైనా సిగ్గూ, శరం, దళితులపై ప్రేమ ఉంటే తక్షణం పేరు పోగు కుటుంబాన్ని ఆదుకోవాలి. ఈ ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టి అరెస్టు చేయాలి. ఆ కుటుంబాన్ని ముఖ్యమంత్రి వెంటనే పరామర్శించి, ఇతర మరణాల తరహాలోనే ప్రభుత్వ భూమి, కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. పేరు పోగు కుటుంబానికి న్యాయం చేయకపోతే జాతీయ ఎస్సీ కమిషన్ ను, జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలుస్తాం. ఈ రెండేళ్లలో పొట్టనబెట్టుకున్న వారితో కలిపి క్రాంతి కుమార్ మరణంపైనా న్యాయం చేయాలని ఫిర్యాదు చేస్తాం. పేరు పోగు వెంకటేశ్వరరావు గారి కుమారుడు క్రాంతి కుమార్ గత నెల 21న ఆత్మహత్య




చేసుకున్నాడు. అప్పట్లో అంతా ఆత్మహత్యే అనుకున్నారు. తర్వాత బయటపడిన సెల్ఫీ వీడియోతో ఎవరో ప్రేరేపిస్తే అతను ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. కృష్ణలంక సీఐ నాగరాజు, పోలీసులు గతంలో తనను చాలాసార్లు వేధించారని, మళ్లీ వేధించే ప్రయత్నం చేస్తున్నారని, అక్కడికి వెళ్తే చంపేస్తారని, అందుకే తాను విషపు గుళికలు తీసుకుని చనిపోతున్నట్లు క్రాంతి కుమార్ వీడియోలో చెప్పాడు. పోలీసుల బెదిరింపుల వల్లే క్రాంతి కుమార్ బలవన్మరణానికి పాల్పడినట్లు అర్థమవుతోంది. కానీ కృష్ణలంక పోలీసులు ముందు అనుమానాస్పద మృతిగా కేసు పెట్టారు. ఆ తర్వాత వీడియో బయటికి రావడంతో క్రాంతి కుమార్ తండ్రి వెంకటేశ్వరరావు పోలీసులకు వేధింపులతో జరిగిన ఆత్మహత్యగా ఫిర్యాదు చేశారు. కాబట్టి ఇప్పటికైనా పోలీసులు దీన్ని వేధింపుల ఆత్యహత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయాలి. నగరంలో ఇతర రౌడీ షీటర్లను కూడా క్రాంతి కుమార్ ను అడ్డుపెట్టుకుని బెదిరించి గంజాయి అమ్మించే ప్రయత్నాలు చేస్తున్నట్లు అతని తండ్రి చెప్తున్నారు. సాయికృష్ణ విషయంలోనూ ఇలాంటి ప్రయత్నాలు జరిగినట్లు తెలిసింది. అంటే గంజాయి అమ్మకాలతో కొందరు డబ్బులు సంపాదించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇవాళ అతికష్టం మీద సీఐ నాగరాజును అరెస్టు చేశారు. కేసు నమోదైన నాలుగు రోజుల, సీసీ ఫుటేజ్ సహా సాక్ష్యాధారాలన్నీ మాయం చేశాక అతన్ని అరెస్టు చేశారు. ఒకే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ రెండు కేసులపై సీబీఐకి అప్పగించి దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఏపీ పోలీసులు దర్యాప్తు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా రిపోర్టులు ఇస్తారు కాబట్టి, బాధితులకు న్యాయం జరగాలంటే సీబీఐ దర్యాప్తు జరగాల్సిందే.

## 19 లీటర్ల పెట్రోల్‌కు రూ.18 లక్షల బిల్లులు..!

**-హిందూపురం మండలంలోని రెండు గ్రామ పంచాయతీల లెక్కలపై పంచాయతీరాజ్ కమిషనర్ ఆగ్రహం**
**-టెలికాన్ఫరెన్స్‌లో బయటపడిన ఆశ్చర్యకరమైన వివరాలు**
**-క్షేత్రస్థాయి విచారణకు జిల్లా పంచాయతీ అధికారిణికి ఆదేశాలు**
**-సాంకేతిక సమస్యల వల్లే నమోదు జరిగిందని ఎంపీడీఓ వివరణ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మండలంలోని రెండు గ్రామపంచాయతీల్లో కేవలం 19 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకే రూ.18 లక్షల మేర బిల్లులు నమోదైనట్లు వెలుగులోకి రావడంతో పంచాయతీరాజ్ శాఖలో కలకలం రేగింది. మంగళవారం పంచాయతీరాజ్ కమిషనర్ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ వివరాలు అధికారికంగా ప్రస్తావనకు రావడంతోసంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. స్వర్ణ పంచాయితీ పోర్టల్ లో అధికారులు సమర్పించిన లెక్కల ప్రకారం,తూమకుంట గ్రామపంచాయతీలో 14 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకు ఏకంగా రూ.11 లక్షలు ఖర్చు చేసినట్లు నమోదైంది. అలాగే గోళ్లాపురం గ్రామ పంచాయతీలో5 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకు రూ.7 లక్షల మేర బిల్లులు చూపినట్లు వెల్లడైంది. మొత్తం 19 లీటర్ల పెట్రోల్‌కు రూ.18 లక్షల వ్యయం నమోదవడం ఆశ్చర్యానికి గురిచేసింది. టెలికాన్ఫరెన్స్‌లో సంబంధిత వివరాలు, ఆధారాలను పరిశీలించిన కమిషనర్ ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారిణి సమత స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించడంతో పాటు బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

సాంకేతిక లోపమేనా..! : ఈ అంశంపై స్పందించిన హిందూపురం మండల ఎంపీడీఓ దామోదరమ్మ వివరణ ఇస్తూ స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా ఇలాంటి అసాధారణ నమోదులు చోటుచేసుకుని ఉండవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించిన అనంతరం తప్పిదం జరిగినట్లు తేలితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

విచారణపై అందరి దృష్టి : హిందూపురం మండలంలోని రెండు గ్రామపంచాయతీలో పెట్రోల్ కొనుగోలు జరిగిన అవినీతి విచారణపై అందరి దృష్టి పడింది. గ్రామ పంచాయతీల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతపై ఇప్పటికే పలు ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. నమోదైన బిల్లులు వాస్తవ ఖర్చులా, లేక సాంకేతిక లోపం కారణంగా ఏర్పడినవా అన్నది విచారణ అనంతరం స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది.

## జైశ్రీరామ్ అకాడమీ కళాకారుల వినతిని స్వీకరించిన తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతిలోని తిరుపతి తుడా కార్యాలయంలో జై శ్రీరామ్ అకాడమీ ప్రతినిధులు, కళాకారులు తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో బోర్డు సభ్యులు, తిరుపతి జిల్లా టీడీపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తిరుమలలో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గరుడ వాహన సేవలో పాల్గొనే అవకాశం తమ అకాడమీకి కల్పించాలని, అలాగే తిరుమలలో నిర్వహించే సాంస్కృతిక, శాస్త్రీయ నృత్య, కళా కోలాటం కార్యక్రమాలలో పాల్గొనేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని జై శ్రీరామ్ అకాడమీ కళాకారులు కోరారు.కళలు, సంస్కృతి పరిరక్షణకు తమ అకాడమీ కృషి చేస్తోందని వివరించిన కళాకారులు, తిరుమలలో జరిగే ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తే తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని తెలిపారు.వారి వినతిని శ్రద్ధగా ఆలకించిన డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, సాధ్యమైన మేరకు సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ అకాడమీ సభ్యులు, కళాకారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# పర్యాటక రంగంపై గొడ్డలి పార్టీ విష ప్రచారం

- పర్యాటక రంగంలో 24 నెలల్లోనే రూ.19,400 కోట్ల పెట్టుబడులు
- గొడ్డలి పార్టీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యం
- బీచ్ షాక్స్ ఏర్పాటుపై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం
- జగన్ హయాంలో అన్ని రంగాలు విధ్వంసం
- ఏపీ టీడీసీ ఛైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నూకసాని బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:
ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం గత విధ్వంసకర పాలన నుండి బయటపడి, అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతోందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యాటకుల ఆకాంక్షలకు అనుగుణంగా బీచ్ షాక్స్ పాలసీని తీసుకొచ్చాం, దీనిపై కూడా గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోంది. విశాఖపట్నం, సూర్యలంకలో బీచ్ షాక్స్ అభివృద్ధి చేసేందుకు జీఓ ఇచ్చాం. గోవా, ఇతర రాష్ట్రాల్లో బీచ్ షాక్స్ పాలసీ ఉంది. బీచ్‌ల్లో ఎలాంటి క్రిమినల్ యాక్టివిటీలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తున్నామని, పర్యాటకులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

**పర్యాటక రంగంలో రూ.19,400 కోట్ల పెట్టుబడులు**

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా పర్యాటక రంగంలో రూ. 19,400 కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించాం. ఈ పెట్టుబడుల ద్వారా 91,960 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టాం. ఇప్పటివరకు 65 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు అందగా, వాటిలో 18 ప్రాజెక్టులను ఇప్పటికే ఆమోదించి, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా అనుమతులు మంజూరు చేశాం. ఈ 18 ప్రాజెక్టులకు రూ.4,376 కోట్ల పెట్టుబడులతో పనులు జరుగుతున్నాయి.

**పర్యాటకుల కోసం నూతన సౌకర్యాలు, ఫెస్టివల్స్:**
ప్రతి కుటుంబం ఆహ్లాదంగా, ఆనందంగా పర్యాటక ప్రదేశాల్లో సేద తీరేలా పర్యాటక ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. హోటళ్లు, ఇండస్ట్రీలు, రిసార్ట్‌లకే పరిమితం కాకుండా, పర్యాటక రంగ ఫెస్టివల్స్ కూడా నిర్వహిస్తున్నాం. వైజాగ్, అరకు, అనకాపల్లిలో 11 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాం. అమరావతిలో అవకాయ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ఆనందకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం.

**టూరిజం పాలసీతో పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు:**
రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో నూతన పర్యాటక విధానం 2024-2029ని అమలు చేస్తున్నాం. ఈ విధానం ద్వారా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, 21 రోజుల్లోనే పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో పాలన సాగిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రూ.441 కోట్లతో అనేక పర్యాటక ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. సూర్యలంక, గండికోట, అన్నవరం, సింహాచలం, బొర్రా గుహలు, అఖండ గోదావరి వంటి ప్రాంతాల్లో నిధులు ఖర్చు



చేస్తున్నాం. టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం. పర్యాటక రంగం అభివృద్ధికి హోటల్ రంగం కీలకమని, ఈ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పాలసీలను తీసుకొచ్చాం. 50 వేల గదుల నిర్మాణ లక్ష్యంలో 9,042 గదులు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే అత్యుత్తమ పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు టూరిజం శాఖ కృషి చేస్తోంది. ఏపీ టూరిజం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి సాధించేలా ప్రణాళికలు రచించాం, డాల్ఫిన్ షోలు ఏర్పాటు, గండికోటకు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు వచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 150 అరకు కాఫీ స్టాళ్లు, ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల తరహాలో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. కొండపల్లి, మంగళగిరి, కూచిపూడి, కడియం, చీరాల, బాపట్ల, అరకు సహా మొత్తం 14 చోట్ల ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో 180 టెంట్లతో టెంట్ సిటీస్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. కొత్తగా రోప్‌వేల ఏర్పాటుకు 10 ప్రాంతాలను గుర్తించాం. పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా వచ్చింది. 20 బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చే విధంగా బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నాం.

గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం కుదేలు
గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా విధ్వంసానికి గురైంది. ప్రజా వేదికను కూల్చివేసి, తన పాలన విధ్వంసకరంగా ఉంటుందని జగన్ చెప్పకనే చెప్పి... ఐదేళ్ల పాటు ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు గారు నిర్మించిన ప్రతి రంగాన్ని కూల్చడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాభివృద్ధిని సర్వనాశనం చేశారు. రోజుకు రూ.2 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ పర్యాటక కేంద్రాన్ని ధ్వంసం చేసి, తన సొంత విలాసాల కోసం రూ. 500 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నారు. రెండేళ్లయినా ఆ భవనాలు వినియోగించుకోలేకపోతున్నాం. రూ.28 వేల కోట్ల పెట్టుబడులు టూరిజం రంగంలో వస్తాయని, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన జగన్ ఒక్క ఉద్యోగం కూడా పర్యాటక రంగంలో సృష్టించలేదు. టూరిజం కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశాడు. సొంత అనుచరులకు టూరిజం ఆస్తులను లీజులకు ఇచ్చి పెత్తనం చేశారు. గంజాయికి హబ్‌గా ఏపీని మార్చేసి, యువతని గంజాయికి బానిసలుగా చేసి అత్యాచారాలు, హత్యలు చేసేలా జగన్ తయారు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ బీచ్ అభివృద్ధి జరగలేదు, ఏ రిసార్ట్ తీసుకురాలేదు, ఏ పెట్టుబడిని టూరిజం రంగంలో తీసుకురాలేదు.

ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.




# కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతిని ఇంటింటికీ తీసుకెళ్తాం

**కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు**
**కూటమి విజయాల కరపత్రం ఉమ్మడిగా విడుదల**
**ఈ నెల 25 నుంచి జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అపూర్వమైన అభివృద్ధి, సంక్షేమ విజయాలను జిల్లాలోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లనున్నట్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రకటించారు. మచిలీపట్నంలోని పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 'రెండేళ్ల అభివృద్ధి - సంక్షేమ విజయోత్సవ' కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని నాయకులు సంయుక్తంగా విడుదల చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ, APSRTC చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, జిల్లా టీడీపి అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొని దిశానిర్దేశం చేశారు.కార్యవర్గ సమావేశంలో

ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి :కొనకళ్ల నారాయణరావు

"ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా అత్యంత కీలకమైంది. ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలి."సంస్థాగత బలోపేతం (ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా):"కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికీ అందాయి. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి."

ప్రజలకు-ప్రభుత్వానికి వారధి :ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

"రాష్ట్ర పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ప్రజల సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు వారధిగా నిలవాలి."ఇంటింటికీ ప్రచారం (జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ):"ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి ప్రచార కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలి. ప్రభుత్వ విజయాలను ప్రతి గడపకూ చేర్చాలి."

నారా లోకేష్ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళిక: వీరంకి వెంకట గురుమూర్తి

జిల్లా పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మీడియాతో మాట్లాడుతూ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రచారంలో ప్రధానాంశాలు ఇవే:గత పాలకుల వైఫల్యాల గుర్తింపు: గత వైసీపీ హయాంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఇబ్బందులు, నిలిచిపోయిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాం.కూటమి మార్కు పాలన: రెండేళ్లలో సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన సేవలు, రాష్ట్ర పురోగతికి తీసుకున్న కీలక నిర్ణయాలను వివరిస్తాం.భవిష్యత్ కార్యాచరణ: రాబోయే కాలంలో యువత, మహిళలు, రైతులు, పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేస్తాం.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్ బేగ్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ కృష్ణకుమారి, రాష్ట్ర టీడీపీ




కార్యదర్శి బచ్చుల బోస్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు, కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

# జిల్లాలో పారదర్శకంగా సర్ ప్రక్రియ

**- 9,29,784 ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ-సర్ ప్రక్రియకు సంబంధించి ఇంటింటి సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.సర్ ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 17,13,445 మంది ఓటర్లు ఉన్నారని, బీఎల్‌వోలు ఇప్పటివరకు 9,29,784 (54.26 శాతం) మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించినట్లు, అదేవిధంగా 63,804 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయినట్లు వెల్లడించారు. సర్ ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.వో.లు, బీ.ఎల్.వో.లు, సూపర్ వైజర్లు కీలక పాత్ర పోషించేలా దిశానిర్దేశం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇంటింటి సర్వేలో భాగంగా జులై 14వ తేదీ వరకు బీఎల్‌వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందిస్తారని, నింపిన వాటిని తిరిగి సేకరిస్తారని, ఇందుకు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లనున్నారని తెలిపారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతో పాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కు వ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనాలని.. ఎన్యూమరేషన్ ఫారాలను నింపి సంబంధిత బూత్‌స్థాయి అధికారులకు త్వరితగతిన అందజేసి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

ఇంజనీరింగ్ ఎంపిక

# ట్రెండ్ చూసి కాదు... మీ టాలెంట్ చూసి బ్రాంచ్‌ను ఎంచుకోండి



పి. వి. రావు , ప్రెసిడెంట్ - వైజెఆర్ డిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డు సభ్యులు చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ - విపి సినర్జిక్ వెల్త్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2013 లో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నుండి "మేనేజర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు గ్రహీత.

## కేవలం సీటు వస్తే సరిపోదు... సరైన బ్రాంచ్ ఎంపికే మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

భారతదేశంలో ఇంజనీరింగ్ అనేది చాలా కాలంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన, ఉజ్వల భవిష్యత్తు ఉన్న కెరీర్ మార్గాలలో ఒకటి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు అగ్రశ్రేణి సంస్థలలో సీటు సాధించడమే లక్ష్యంగా పోటీ పరీక్షలు రాస్తుంటారు. అయితే, ఒక మంచి కాలేజీలో సీటు సాధించడం ఎంత ముఖ్యమో... సరైన ఇంజనీరింగ్ బ్రాంచ్‌ను ఎంచుకోవడం కూడా అంతే ముఖ్యం.ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌తో పాటు కొత్తగా వస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి ఇంటర్ డిసిప్లినరీ కోర్సులు అందుబాటులో ఉండటంతో విద్యార్థులు బ్రాంచ్ సెలక్షన్ లో తీవ్ర అయోమయానికి




గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, విద్యార్థులు తమ ఆసక్తి, లక్ష్యాల ఆధారంగా సరైన నిర్ణయం ఎలా తీసుకోవాలో, పీవీ రావు, ప్రెసిడెంట్, వై జె ఆర్ డి ఎం స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నుండి ప్రత్యేక విశ్లేషణ ఇదిగో...

### 1. మిమ్మల్ని మీరు ముందుగా తెలుసుకోండి (Self-Assessment)

సరైన ఎంపిక చేసుకోవడానికి మొదటి అడుగు స్వీయ-అంచనా. కేవలం పక్కింటి వారు చెప్పారనో, ఫ్రెండ్స్ జాయిన్ అయ్యారనో కాకుండా, విద్యార్థులు తమకు తాము ఈ క్రింది ప్రశ్నలు వేసుకోవాలి:కోడింగ్ మరియు లాజిక్ నాకు మ్యాథ్స్, ప్రోగ్రామింగ్, సమస్యల పరిష్కారం (Problem-solving) అంటే ఇష్టమా? అయితే కంప్యూటర్ సైన్స్ (CSE) లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) బెస్ట్ ఛాయిస్.యంత్రాలు మరియు టెక్నాలజీ: నాకు ఇంజన్లు, మెషినరీ మరియు తయారీ ప్రక్రియలపై కుతూహలం ఉందా? అయితే మెకానికల్ ఇంజనీరింగ్ వైపు అడుగులు వేయవచ్చు.నిర్మాణాలు మరియు డిజైన్: భవనాలు, వంతెనల డిజైన్ చేయడం, మౌలిక సదుపాయాల (Infrastructure) రంగంలో పనిచేయడం ఇష్టమా? అయితే సివిల్ ఇంజనీరింగ్ మీకు సరిపోతుంది.సర్క్యూట్లు మరియు పవర్: విద్యుత్, ఎలక్ట్రానిక్ వస్తువులు, కమ్యూనికేషన్ టెక్నాలజీలపై ఆసక్తి ఉందా? అయితే ECE లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంచుకోవాలి.

### 2. అభిరుచి (Passion) - కెరీర్ అవకాశాల సమతుల్యత

ఆసక్తితో పాటు భవిష్యత్తులో ఆయా రంగాలకు ఉండే డిమాండ్‌ను కూడా బేరీజు వేసుకోవాలి. ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ ఇలా ఉన్నాయి: బ్రాంచ్ పేరుప్రధాన రంగాలు / భవిష్యత్తు పరిధి (Scope):కంప్యూటర్ సైన్స్ & AIసాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్: డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్స్.ఎలక్ట్రానిక్స్ (ECE):మొబైల్ కమ్యూనికేషన్, శాటిలైట్లు, ఎంబెడెడ్ సిస్టమ్స్, చిప్ డిజైనింగ్.ఎలక్ట్రికల్: ఇంజనీరింగ్పునరుత్పాదక ఇంధనం (Renewable energy), ఎలక్ట్రిక్ వాహనాలు (EVs), స్మార్ట్ గ్రిడ్స్.మెకానికల్: ఇంజనీరింగ్ఆటోమోటివ్ రంగం, రోబోటిక్స్, ఏరోస్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్.సివిల్ ఇంజనీరింగ్ : విస్తరణ (Urban Planning), ప్రభుత్వ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి. నిజ జీవిత ఉదాహరణ: రోహన్ వర్సెస్ మీరా ప్రయాణంరోహన్ కథ: కోడింగ్‌పై పెద్దగా ఆసక్తి లేకపోయినప్పటికీ, కేవలం మార్కెట్లో "డిమాండ్" ఉందనే కారణంతో కంప్యూటర్ సైన్స్ ఎంచుకున్నాడు. ఫలితంగా సెమిస్టర్లలో ఇబ్బంది పడుతూ, చదువుపై శ్రద్ధ పెట్టలేక ఒత్తిడికి లోనయ్యాడు.మీరా కథ: డిజైన్ మరియు స్ట్రక్చర్స్‌పై ఉన్న అమితమైన ఆసక్తితో సివిల్ ఇంజనీరింగ్‌ను ఎంచుకుంది. ప్రాజెక్ట్‌లు, ఇంటర్న్‌షిప్‌లలో చురుగ్గా పాల్గొని, నేడు 'అర్బన్ ప్లానింగ్' లో అద్భుతమైన కెరీర్‌ను సాధించింది. గమనిక: మార్కెట్ ట్రెండ్ కంటే మీ అంతర్గత శక్తే మిమ్మల్ని విజేతగా నిలబెడుతుంది.

### 3. ఇంజనీరింగ్ ఎంపికలో అప్రమత్తత:

నివారించాల్సిన నాలుగు సాధారణ తప్పులు - గుంపును అనుసరించడం: అందరూ సి.ఎస్.ఇ (CSE) తీసుకుంటున్నారని బ్లైండ్‌గా వెళ్లడం. వ్యక్తిగత బలాలను నిర్లక్ష్యం చేయడం : మీ ప్లస్ పాయింట్స్ ఏంటో తెలుసుకోకుండా జాయిన్ అవ్వడం. కేవలం జీతాల ట్రెండ్స్ మాత్రమే చూడటం : జాబ్ మార్కెట్లు కాలక్రమేణా మారుతుం టాయి, కానీ మీ నైపుణ్యం శాశ్వతం. అరకొర పరిశోధన : కాలేజీ, బ్రాంచ్ గురించి పూర్తి సమాచారం లేకుండా నిర్ణయం తీసుకోవడం.

### 4. దీర్ఘకాలిక లక్ష్యాలతో సమలేఖనం (Alignment)

బ్రాంచ్ ఎంచుకునే ముందే మీ భవిష్యత్తు లక్ష్యంపై స్పష్టత ఉండాలి.మీకు కార్పొరేట్ ఉద్యోగాలు, గ్లోబల్ అవకాశాలు కావాలంటే ఐటీ (IT) రంగాలు అనుకూలం.ప్రభుత్వ రంగాలు (PSUs), పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైపు వెళ్లాలనుకుంటే సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ వంటి కోర్ బ్రాంచ్‌లు అద్భుతమైన అవకాశాలను ఇస్తాయి. ఉన్నత చదువులు (Higher Studies), రీసెర్చ్ లేదా ఎంట్రప్రెన్యూర్‌షిప్ (వ్యాపారవేత్త కావడం) పై ఆసక్తి ఉన్నవారు దానికి తగిన ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ ఉన్న కోర్సులను ఎంచుకోవాలి. ఇందులో సీనియర్లు, ఉపాధ్యాయులు మరియు కెరీర్ కౌన్సిలర్ల మార్గదర్శకత్వం ఎంతో అవసరం.

### ముగింపు :

తెలివిగా ఎంచుకోండి - మీ భవిష్యత్తును నిర్మించుకోండిఇంజనీరింగ్‌లో విజయం అనేది కేవలం మీరు ఎంచుకునే బ్రాంచ్ పైనే ఆధారపడి ఉండదు. ఆ బ్రాంచ్ పై మీరు చూపే అభిరుచి, అంకితభావం మరియు నిరంతర కృషిపై ఆధారపడి ఉంటుంది.

ఏ బ్రాంచ్ కూడా తక్కువ కాదు, ఏ బ్రాంచ్ కూడా ఎక్కువ కాదు; మీకు ఏది "సరైనది" అనేదే ముఖ్యం. ఆలోచించి తీసుకునే ఒకే ఒక్క నిర్ణయం మీ కెరీర్‌ను ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. నేటి విద్యార్థులే రేపటి దేశ పురోగతికి ఇంజనీర్లు

# రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..!

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**
**రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో "రైతన్నా మీకోసం..." కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి**



**చెన్నూరు, ఖాజీపేట మండలాల్లో రైతుడిపో, పంటల పరిశీలన**

ప్రజాభూమి ప్రతినిధి,కడప:

వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక రంగాల్లో రైతులకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు.మంగళవారం చెన్నూరు మండలం రామన్నపల్లె రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు, పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాల్లో భాగంగా రైతులకు వ్యవసాయ అధికారులు.. సాగుబడిలో మెళుకువలను, ప్రభుత్వం ద్వారా అందే రైతు రాయితీలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన, పాడి రంగాలను పటిష్టం చేసేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లా యంత్రాంగం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉందన్నారు.

షేడ్ నెట్ హౌస్ నర్సరీ పరిశీలన..అంతకుముందు కడప నగర గ్రామీణ పరిధిలోని పాలెంపల్లె గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "షేడ్ నెట్ హౌస్" నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ, జాతీయ ఉద్యాన పంటల మిషన్ సహకారంతో 50 శాతం రాయితీపై రూ.22.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యాన రైతులకు వ్యాధి నిరోధక, నాణ్యమైన మొక్కల సరఫరాలో ఇటువంటి నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

రైతు డిపోలో ఎరువుల పంపిణీ విధానం తనిఖీ..చెన్నూరు మండల కేంద్రంలోని సుప్రియ రైతు డిపోను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, నూతనంగా అమలులోకి వచ్చిన వ్యవసాయ సమాచార నిర్వహణ అనువర్తనం ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ విధానం పారదర్శకంగా, సులభంగా సాగుతోందని పేర్కొంటూ రైతుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డిపోలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు తదితర నిల్వలు, ధరలు, నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.

పశువైద్యశాల, గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీ..రామన్నపల్లెలోని పశువైద్యశాల, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పశువైద్యశాలలో మందుల నిల్వలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి పశుపాలకులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయంలో పౌర సేవల తీరుపై కలెక్టర్ సమీక్షించారు. సంక్షేమ పథకాలు సజావుగా అందుతున్నాయా లేదా అని అడుగుతూ.. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, పౌరసేవలపై ప్రజల సంతృప్తి శాతాన్ని తెలుసుకున్నారు.

ఉద్యాన పంటల సాగుపై రైతులకు సూచనలు..ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లెలో సూక్ష్మ సేద్యం ద్వారా సాగు చేస్తున్న అరటి తోటలను, పాటిమీదపల్లెలో బొప్పాయి, పూల తోటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉద్యాన పంటలకు అనుకూల వనరులు ఉన్న ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా ఉద్యాన పంటల సాగుకు ముందుకు రావాలని, దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



# ఎరువుల దుకాణం పై విజిలెన్స్ అధికారులు దాడులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు గల శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను వి జిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు విజిలెన్స్ వ్యవసాయ అధికారి జి లక్ష్మణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలకు సంబంధించి అమ్మకాలను మరియు కొనుగోలుకు సంబంధించి తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి విత్తనాలు నిల్వ ఉన్న గోదామునకు అనుమతులు లేని కారణం చేత 799.725 కేజీ ల విత్తనాలు వాటి విలువ రూ 4,57, 500 విలువగల విత్తనాలను మొత్తం జప్తు చేసి 6ఏ కేసు బుక్ చేసి జాయింట్ కలెక్టర్ కు సమర్పిస్తామని వారు తెలిపారు. అలాగే పురుగుమందుల స్టాక్ రిజిస్టర్ లో అమ్మకాలు, కొనుగోలు సరిగా నమోదు చేయనందున మొత్తం సరిజేసుకొనుటకు గడువు ఇస్తూ 619 లీటరుల పురుగు మందులు మరియు వాటి విలువ రూ 9,38900 రూపాయలు అమ్మకాలను నిలిపివే శారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, పులివెందుల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

# 19 లీటర్ల పెట్రోల్‌కు రూ.18 లక్షల బిల్లులు..!

**-హిందూపురం మండలంలోని రెండు గ్రామ పంచాయతీల లెక్కలపై పంచాయతీరాజ్ కమిషనర్ ఆగ్రహం**
**-టెలికాన్ఫరెన్స్‌లో బయటపడిన ఆశ్చర్యకరమైన వివరాలు**
**-క్షేత్రస్థాయి విచారణకు జిల్లా పంచాయతీ అధికారిణికి ఆదేశాలు**
**-సాంకేతిక సమస్యల వల్లే నమోదు జరిగిందని ఎంపీడీఓ వివరణ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలోని రెండు గ్రామపంచాయతీల్లో కేవలం 19 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకే రూ.18 లక్షల మేర బిల్లులు నమోదైనట్లు వెలుగులోకి రావడంతో పంచాయతీరాజ్ శాఖలో కలకలం రేగింది. మంగళవారం పంచాయతీరాజ్ కమిషనర్ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ వివరాలు అధికారికంగా ప్రస్తావనకు రావడంతో సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. స్వర్ణ పంచాయితీ పోర్టల్ లో అధికారులు సమర్పించిన లెక్కల ప్రకారం,తూమకుంట గ్రామపంచాయతీలో 14 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకు ఏకంగా రూ.11 లక్షలు ఖర్చు చేసినట్లు నమోదైంది. అలాగే గొల్లాపురం గ్రామ పంచాయతీలో 5 లీటర్ల పెట్రోల్ కొనుగోలుకు రూ.7 లక్షల మేర బిల్లులు చూపినట్లు వెల్లడైంది. మొత్తం 19 లీటర్ల పెట్రోల్‌కు రూ.18 లక్షల వ్యయం నమోదవడం ఆశ్చర్యానికి గురిచేసింది. టెలికాన్ఫరెన్స్‌లో సంబంధిత వివరాలు, ఆధారాలను పరిశీలించిన కమిషనర్ ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా పంచాయతీ అధికారిణి సమత స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించడంతో పాటు బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.సాంకేతిక లోపమేనా..!ఈ అంశంపై స్పందించిన హిందూపురం మండల ఎంపీడీఓ దామోదరమ్మ వివరణ ఇస్తూ స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా ఇలాంటి అసాధారణ నమోదులు చోటుచేసుకుని ఉండవచ్చని తెలిపారు.క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించిన అనంతరం తప్పిదం జరిగినట్లు తేలితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.విచారణపై అందరి దృష్టి హిందూపురం మండలంలోని రెండు గ్రామపంచాయతీలో పెట్రోల్ కొనుగోలు జరిగిన అవినీతి విచారణపై అందరి దృష్టి పడింది. గ్రామ పంచాయతీల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతపై ఇప్పటికే పలు ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. నమోదైన బిల్లులు వాస్తవ ఖర్చులా, లేక సాంకేతిక లోపం కారణంగా ఏర్పడినవా అన్నది విచారణ అనంతరం స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కరపత్రం ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాల కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.పి.రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ, వ్యాపారవేత్త ఎస్.రాధాకృష్ణ, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ఎ.ప్రసాద్, టి.శాస్త్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1979లో స్థాపితమైన కళాశాల నాణ్యమైన విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ ఆనర్స్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ గైడెన్స్ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రవేశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ రాకతో జనసంద్రంలా క్యాంపు కార్యాలయం

### పులివెందులలో ప్రజాదర్బార్ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి

పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందుల కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి వాహనంలో క్యాంపు కార్యాలయా నికి చేరుకున్నారు. దారి పొడుగునా నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు స్వాగతం పలికారు. ఆయన అందరిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన కార్యాలయాన్ని చేరుకొని ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి సమస్యలను ఆయన సావధానంగా విని సమస్య ను పరిష్కరింపజేస్తామన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా , నియోజకవర్గాల నుండి పలు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను,కార్యకర్తలను, అభిమాను లను ఆప్యాయంగా పలకరించారు. జగన్ క్యాంపు కార్యాలయంలో చేరుకునే సమయంలో యువకులు ఉత్సాహంగా ఆయనతో సెల్ఫీలు తీసుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను కార్యకర్తలను ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేశారు.

## గేట్లు సిద్ధం.. తుంగ'భద్రం'

## 25న కొత్తగేట్లు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- **2024లో వచ్చిన వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన 19వ గేటు**
- **నిపుణుల కమిటీ సూచనతో 6 నెలల్లో రూ.51 కోట్లతో 33 కొత్తగేట్ల అమరిక**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు వర ప్రదాయిని అయిన తుంగభద్ర ప్రాజెక్టు ఇప్పుడు కొత్తగేట్ల అమరికతో సరికొత్త రూపును సంతరించుకుంది. రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 గేట్ల ఏర్పాటు పనులు పూర్తికాగా, వీటిని ఈ నెల 25వ తేదీన కర్నాటక ముఖ్యమంత్రి శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. 73 ఏళ్ల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు రెండు రాష్ట్రాల్లో లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా నిలుస్తోంది. అయితే 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. అప్పటికప్పుడు నీటి వృధాను అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వ చొరవతో, సీఎం చంద్రబాబు సూచనతో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వం వహించి స్టాప్‌లాక్ గేటును అమర్చారు. స్పిల్ వే గేట్లు అన్నీ మార్చాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇవ్వడంతో 6 నెలల్లో కొత్తగేట్లను పూర్తి చేసి ఏపీ-కర్నాటక రాష్ట్రాలు పునరుజ్జీవం పోశాయి.

**ఏపీలో 1.46 లక్షల ఎకరాలకు నీరు**

తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరుతో ఏపీ, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు కీలకంగా ఉంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే తుంగభద్ర ప్రాజెక్టు కింద 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. కుడి కాలువ ద్వారా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు సాగు నీరందుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు భద్రతను ఏపీ-కర్నాటక రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గేట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేశాయి. 25వ తేదీన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హోస్‌పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

### మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరిలో

## రేపటి నుంచి ఏపీఎల్-2026 క్రికెట్ సందడి

- **ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హీరో రామ్ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్**
- **ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని చిన్ని, ఏసీఏ కార్యదర్శి, ఎంపీ సానా సతీష్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు**


ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జీఎంఆర్ ఏపీఎల్-2026 క్రికెట్ టోర్నమెంట్ రేపటి నుంచి ఘనంగా ప్రారంభం కానుంది. జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో రాష్ట్రంలోని వివిధ జట్లు పాల్గొని క్రికెట్ అభిమానులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను అందించనున్నాయి.మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ స్టేడియంలో తొలిసారిగా జరుగుతున్న ఏపీఎల్-2026 టోర్నమెంట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆటగాళ్లు, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.రేపు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఏసీఏ కార్యదర్శి, అమలాపురం ఎంపీ సానా సతీష్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొననున్నారు.క్రీడల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, మంగళగిరిలో అంతర్జాతీయ స్థాయి క్రీడా వేదికల ద్వారా యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఏపీఎల్-2026 టోర్నమెంట్ ద్వారా రాష్ట్ర క్రికెట్ ప్రతిభకు మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పదవ తరగతిలో మంచి మార్కులతో పాసైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం

ప్రజాభూమి ప్రతినిధి-ఓడిసి

ఓడిసి మండలంలోని మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో2025-26 విద్యా సంవత్సరంలో మిట్టపల్లి పాఠశాలలో మంచి మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు మాజీ రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు టి సత్యనారాయణ మంగళవారం పారితోషకం అందజేశారు. పి సత్యనారాయణ మిట్టపల్లి పాఠశాలలో 1986 87 విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. మొదటి బహుమతిగా వి మానస రూ 5000. రెండవ



బహుమతిగా ఎం అనుష్క. ఎస్ సాహిత్యలకు చెరి రూ. 2500 ఆరితోషకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య యొక్క ముఖ్య ఉద్దేశం సమాజానికి తోడ్పడడమే అన్నారు ఈ పాఠశాలకు ప్రతి ఏడాది ఇలాగే ఇలాగే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 1988-89 ఓల్డ్ స్టూడెంట్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దానమయ్య నాగరాజు రావ్, మధుసూదన్ రెడ్డి, సుధాకర, గంగాద్రి ,భాస్కర్ రెడ్డి తిప్పన్న, రఫూఫ్, షర్ఫోద్దీన్ బాల్ రెడ్డి, నరసింహులు, బైక్ రెడ్డి, వెంకటరమణ, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్య సేవలు అందాలి

- **ఎమ్మెల్యే పులివర్తి నాని..!**
- **1 లక్షా 60వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును నూర్ అహ్మద్‌కు అందజేసిన ఎమ్మెల్యే..**

ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం దామలచెరువు పంచాయతీకి చెందిన నూర్ అహ్మద్‌కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి 1 లక్షా 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా వాళ్ల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలను వైద్య



చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నానికి నూర్ అహ్మద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు రూరల్ టీడీపీ అధ్యక్షుడిగా నేతల రవి ఎన్నిక

### -నాయకుల శుభాకాంక్షల వెల్లువ

దెందులూరు



నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు ఆశీస్సులతో ఏలూరు రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడిగా నేతల రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపా రు.పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కార్యకర్తల సంక్షేమం కోసం నేతల రవి సమర్థ వంతంగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన నేతల రవి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్య క్రమాలకు కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నేతల రవికి మరోసారి అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీకి మరింత విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

### డ్రైనేజీ సమస్యతో రోడ్డుపై నీరు నిల్వ..

## పాదచారులకు వాహనదారులకు ఇబ్బందులు




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని యాదవ బజారులో కృష్ణాలయం సమీప ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే చేరి గుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శోభనాపురం, మల్లిబోయినపల్లి, ఈదర, కొత్త ఈదర, సీతారాంపురం, మైలవరం ప్రాంతాలకు వెళ్లే వందలాది వాహనాలు నిత్యం ఈ మార్గంలోనే ప్రయాణిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా బూత్ స్థాయి సమావేశాలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక నేతల్లో ఒకరైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి మండలంలోని వివిధ బూత్‌లలో బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలను, ఆయనలోని దేశభక్తిని, ముఖ్యంగా కాశ్మీర్ అంశంపై చేసిన పోరాటాలను కార్యకర్తలకు వివరించారు. దేశ సమైక్యత, జాతీయత పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, యువ మోర్చా అధ్యక్షుడు ప్రగడ సత్యనారాయణ, జీఎస్ గోకవరపు జితేంద్ర రవి, జీఎస్ జొన్నకూటి రవితేజ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కిలాని వెంకటరమణ, ఉపాధ్యక్షుడు తిరుమలశెట్టి కృష్ణ, నామ రంగయ్య, కార్యదర్శి పెన్నాడ నరసింహమూర్తి, ఎండపల్లి సూర్యనారాయణ, మాదేపల్లి రాజు, తోట వెంకన్నబాబు, బాధరాల వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

## రూపాయి విలువ పెంపు కోసం తక్షణమే క్రింది సంస్కరణలు చేపట్టాలి

- **3వ అతి పెద్ద ఆర్థిక అభివృద్ధి దేశంగా వృద్ధి చెందే అవకాశం**
- **చైనా, జపాన్, ఇజ్రాయెల్ దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

భారతదేశంలో రూపాయి విలువ నానాటికి క్షీణిస్తుండడంతో సర్వత్ర ఆందోళన నెలకొంది. ఆర్థిక సంక్షోభం ఏర్పడి కరువు కాటకాలు, ఏర్పడతాయని భయం ఆర్థిక నిపుణులులో ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఏ రాష్ట్రం చూసినా రూ.లక్షల కోట్లలో అప్పులు, ఇక భారతదేశం ఈ అప్పులు తీర్చే పరిస్థితి కనిపించని దుస్థితి.దీనికి కారణం స్వయం అభివృద్ధి సాధించకుండా ఇతర దేశాలపై ఆధార పడడమే. దీనికి మరో ప్రధాన కారణం మన దేశ మేధావులు అంతా అమెరికా వంటి ఇతర దేశాలు వలస వెళ్లి పోవడమే అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మన దేశంలో పుట్టి పెరిగి, విద్యను అభ్యసించి, మేధావిగా తయారీఅయ్యి, అనంతరం మనదేశంలో ఆ మేధావితనాన్ని వినియోగించకుండా డాలర్లు సంపాదించి పెట్టే అమెరికా వంటి విదేశాలు వలస వెళ్లిపోవడమేనని ఆర్థిక నిపుణులు భావిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇది కాస్త రూపాయి పతనం, డాలర్ల పెరుగుదల వరకు చేరిందని అంటున్నారు. ఒక అమెరికన్ డాలర్ కు మన రూపాయి విలువ దాదాపు 95 రూపాయలకు పడిపోయింది అంటే దీని ప్రధాన కారణం మన దేశం మేధావులు ఇతర దేశాలకు వెళ్లి ఆ దేశాలను అభివృద్ధి చేయడమేనని అంటున్నారు. దీనివల్ల గత ఏడు దశాబ్దాల నుంచి నుంచి ఇదే జరగడంతో మన వాళ్ళ వల్ల ఇతర దేశాలు అభివృద్ధి చెందినవి తప్ప మన దేశం అభివృద్ధి అలాగే ఉండిపోయింది. దీనికి కారణం స్వాతంత్ర్యమ్ వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత చర్యలే అని పలువురు విమర్శిస్తున్నారు. ఏ దేశ నిపుణులు ఆ దేశంలోనే అభివృద్ధికి పాటు పడాలని, ఇతర దేశాల అభివృద్ధికి తోడ్పడకూడదు అని నిబంధనలు పెట్టి ఉంటే ఈపాటికి మన దేశం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేదేమోనని మరికొందరు అంటున్నారు. రూపాయి విలువ పెంచడం, దేశాన్ని 3వ అతి పెద్ద ఆర్థిక అభివృద్ధి దేశం గా తీర్చి దిద్దాలంటే క్రింది మార్పులు తీసుకు రావాల్సి వుంది అని ఆర్థిక నిపునులు సూచిస్తున్నారు.

**జాతీయ భాష హిందీ ప్రాధాన్యత పెంచి , చైనా, జపాన్ లను ఆదర్శంగా తీసుకోవాలి:**

బ్రిటిష్ వారు భారతదేశం రాక మన దేశాన్ని 150 సం.కు పై బడి పాలించడం కారణంగా భారతదేశంలో ఆంగ్ల భాష సులువుగా నేర్చుకున్నారు. ఈ కారణంగా స్వాతంత్రియం అనంతరం మన దేశ మేధావులు యూఎస్ వంటి ఇతర దేశాలు వెళ్లి డాలర్ల సంపాదించడం కోసం అలవాటు పడిపోయారు. మేధావులు అయిన ఇంజనీర్లు,డాక్టర్లు, ప్రొఫెసర్లు, సైంటిస్టులు అందరూ కూడా డాలర్ల సంపాదనకు ఎగబడి భారతదేశ అభివృద్ధిని కుంటుపరిచారు. అదే గనుక చైనా, జపాన్ దేశంలు చూసుకుంటే వారికి బ్రిటిష్ వారి పాలన లేకపోవడంతో ఇంగ్లీషు భాష ప్రాచీన కాలం నుంచి కూడా చైనా,జపాన్ వారికి తెలియకపోవడంతో విదేశాలు వెళ్లకుండా వారి సొంత భాషలోనే దేశాలన్ని అభివృద్ధి చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. దీంతో ఈ కారణాలే మనం బేరీజు వేసుకుంటే అభివృద్ధిలో చైనా, జపాన్ ఎంత ఎత్తుకు ఎదిగిపోయిందో అవగతం అవుతుంది.దీంతో మన మేధావులు వల్ల ఆ దేశాలు ఎగుమతులు చేసే స్థాయి కి, మన దేశం దిగుమతి దేశంగా మారాయి. అందువల్ల ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీ చొరవ తీసుకుని యుద్ధ ప్రాతిపదికన ఆంగ్ల భాష ప్రధాన్యత తగ్గించి జాతీయ భాష హిందీ ప్రాధాన్యత పెంచాలి , చైనా, జపాన్ దేశాలన్ని ఆదర్శంగా తీసుకుని ఆ విధంగా భారతదేశ మేధావులు ఏ దేశం వెళ్లకుండా భారతదేశంలో ఉండేలా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని భారతదేశం ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది.దీనివల్ల అన్ని ఉత్పత్తులు ఇక్కడే జరిగి, దిగుమతులు తగ్గి మన దేశ ఉత్పత్తులు ఎగుమతులు పెరిగి రూపాయి విలువ పెరుగుతుంది.

**వలస మేధావుల జీతాల నుంచి 50శాతం రికవరీ చేయాలి**

భారతదేశంలో పుట్టి, భారతదేశంలో గాలి పీల్చి పెరిగి,విద్యను అభ్యసించి మేధావులుగా మారిన ఇంజనీర్లు,డాక్టర్లు, ప్రొఫెసర్లు, సైంటిస్టులు తన పనితనాన్ని వినియోగించి భారతదేశ అభివృద్ధికే పాటుపడాలని యుద్ధ ప్రాతిపదికన ప్రధానమంత్రి మోడీ చర్యలు తీసుకోవాలని ఆర్థిక మేధావులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ జీవోలు తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఒకవేళ అందుకు నిరాకరించిన మేధావులు. ఈ విధానం ఎవరైనా ఉంటే వారి జీతాల నుంచి 2027నుంచి వెళ్లే వారి నుండి 50% పైబడి జీతాని భారతదేశానికి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా పెద్ద వాణిజ్యవేత్తలను కూడా పెట్టుబడులు భారతదేశంలో పెట్టాలనే నిబంధనలు కూడా తీసుకురావాలని పలువురు ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ చర్యల వల్ల భారతదేశం ఇక నైనా ఆర్థిక అభివృద్ధి చెందడ మే కాకుండా రూపాయి విలువ బాగా పెరుగుతుందని పలువురు అంటున్నారు.

**ఇజ్రాయిల్ మాదిరిగా యువత శక్తిని వినియోగించుకోవాలి**

ఇజ్రాయిల్ దేశం మాదిరిగా యువశక్తిని సైన్యం వంటి ప్రధాన కేంద్ర ప్రభుత్వ సేవల్లో వినియోగించుకోవాలని పలువురు మేధావులు సూచిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో 50 శాతం పైబడి యువత అంతా సెల్ఫోన్లపై సోషల్ మీడియా ను వ్యసనంగా చేసేసుకుంటున్నారని దీనివల్ల భారతదేశంలో యువశక్తి నిరుపయోగం అయిపోతుందని అంటున్నారు. ఖాళీగా కూర్చుని మొబైల్ చూస్తు శ్రమ వృధా చేసే యువత ను కూడా వినియోగించు కోవాలి అని మరి కొందరు సూచిస్తున్నారు.ఇజ్రాయిల్ లో ప్రతి ఒక్కరూ మాటలు తక్కువ తెల్లవారితే ఎవరి పని వాళ్లు చేసుకుంటూ శ్రమ ఎక్కువ పడడం, ప్రతి ఒక్కరు 10సం. లు ఆర్మీ లో విధి గా పని చేయడం,వ్యవసాయ, ఫ్యాక్టరీ ఉత్పత్తులు అధికంగా వచ్చి దేశ అభివృద్ధి జరుగుతుందని అందువల్ల ఒక ప్రక్క చైనా దేశాన్ని మరోపక్క ఇజ్రాయిల్ దేశంను ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి మోడీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తద్వారా రూపాయి విలువను పెంచాలని దేశ మేధావులు, ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు ప్రజలు కోరుతున్నారు.అదే విదంగా ఇతర దేశాల్లకు ప్రకృతి విపరీత్యాల సమయాల్లో తప్ప అన్ని సహాయకాలను నిలిపి వేయాలి అనికూడా ఆర్థికనిపుణులు కోరుతున్నారు.

**ఉచిత పథకాలు రద్దు చేయాలి,సుప్రీం కోర్టు చొరవ తీసుకోవాలి**

దేశం లో విద్య, వైద్యం, పింఛన్లు, రేషన్, ఇళ్ళ తప్పు అన్ని ఉచిత పథకాలు ను రద్దు చేసేలా సుప్రీం కోర్ట్ చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.60 ఏళ్ళు దాటనిఏ కులస్థులుకు పింఛనులు ఇవ్వక్కుడదు.ఓట్ల లబ్ది పొందే ఏ రాజకీయ పార్టీ ఈ పనిచేయడం కష్టం కనుక కోర్టు లే రంగం లోకి దిగి దేశాన్ని రక్షించాలని కోరుతున్నారు.ఎమ్మెల్యే, ఎంపీ ల డబల్ పింఛన్లు రద్దు చేసి,జీతాలు తగ్గించాలని, వారి రాయితీలు తగ్గించాలని కోరుతున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగాల కంటే ప్రైవేట్ ఉద్యోగాలు పెంచాలి**

అధిక వ్యయం కల్గించే ప్రభుత్వ ఉద్యోగాలు కంటే ఉత్పత్తులు, ఎగుమతులు పెంచే ప్రైవేట్ ఉద్యోగాలు అధికం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాలి ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా క్వాలిటీ ఉత్పత్తులు పెంచాలి.

**యువతలో నేను, నాదేశం పేరుతో సేవలాందించాలి**

భారత దేశం లోని యువత లో విదేశాల్లో ని డాలర్స్ కోసం కాకుండా నాదేశాభివృద్దె నాకు ముఖ్యం అనే ఇంట్రస్ట్ పెంచుకోవాలి అని మేధావి వర్గం సూచిస్తోంది.అదే విధంగా ప్రతి ఎన్నికల ప్రక్రియ కోసం వ్యయం చేసే రూ. 7లక్షల కోట్లు దేశానికి భారం తగ్గించేందుకు జమిలి ఎన్నికలు నిర్వాహ్యంచాలని కూడా కోరుతున్నారు.అని తెల్సింది.

కావున భారత దేశం రూపాయి విలువ పెంచి, డాలర్ విలువ తగ్గించచి, 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా మారడం కోసం విధంగా పైన పేర్కొన్న సంస్క రణలు యుద్ధ ప్రాతిపదికన పీఎం మోడీ చర్యలు చేపట్టాలని మేధావి వర్గం,అర్థిక నిపుణులు, దేశ ప్రజలు కోరుతున్నారు.

ప్రజాభూమి

జనరల్

బుధవారం 24, జూన్ 2026

## టూరిస్ట్ బస్సుల పన్ను తగ్గింపుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ ఫలితం.. టూరిస్ట్ బస్సులకు భారీ ఊరట.**

**సీఎం చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ కలిగిన టూరిస్ట్ బస్సులపై త్రైమాసిక పన్నును తగ్గించే ప్రతిపాదనకు నేడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవతో ఈ ప్రతిపాదనను క్యాబినెట్ పరిశీలించి ఆమోదించింది.ప్రస్తుతం ప్రతి సీటుకు త్రైమాసికానికి రూ.4,000గా ఉన్న పన్నును రూ.2,500కు తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో టూరిస్ట్ బస్సు యజమానులకు గణనీయమైన ఊరట లభించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు మారిన వాహనాల రిజిస్ట్రేషన్లు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఏర్పడనుంది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రవాణా రంగ అభివృద్ధి, టూరిజం ప్రోత్సాహం, వాహన యజమానుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని మంత్రి పేర్కొన్నారు.

## నగర అభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించాలి..!

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- బద్వేలు మున్సిపాలిటీలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థకు రూపకల్పన

ప్రజాభూమి ప్రతినిధి-కడప

కడప నగరంలో అధునాతన సాంకేతికతతో నాణ్యమైన నీటి సరఫరా వ్యవస్థతో పాటు.. పచ్చదనం, పరిశుభ్రతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, బ్యూటిఫికేషన్‌లతో పాటు బద్వేలు మున్సిపాలిటీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన "స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థ"ను అమలు చేసేందుకు చేపట్టిన ప్రణాళికలపై.. కడప నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎస్. భావన తోపాటు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి వనరుల సమర్థ వినియోగం, నీటి నష్టాల నివారణ, ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. బద్వేలు మున్సిపాలిటీలో ప్రతిపాదించిన విధానాన్ని పరిశీలించి కడప నగరంతో పాటు.. ఇతర మున్సిపాలిటీల్లోనూ అమలు చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఆయా పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థ, మౌలిక వసతులు, సాంకేతిక అవసరాలపై నివేదిక సిద్ధం చేయాలని కమిషనర్లను ఆదేశించారు.బద్వేలు మున్సిపాలిటీలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించబడిందని ప్రతినిధులు తెలిపారు. జలాశయాలు, జాక్‌వెల్‌లు, పంపు కేంద్రాలు, జల శుద్ధి కేంద్రాలు, నిల్వ ట్యాంకులు, పంపిణీ పైపులైన్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేసి నీటి మట్టాలు, ప్రవాహం, పీడనం, నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. నీటి లీకేజీలు, పైపు పగుళ్లు, ట్యాంకుల పొంగిపొర్లడం, పంపుల లోపాలు వంటి సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు హెచ్చరికలు పంపే సదుపాయం ఉంటుందని తెలిపారు. దీంతో నీటి నష్టాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు నిర్వహణ వ్యయాలను కూడా నియంత్రించవచ్చని చెప్పారు.అలాగే జల శుద్ధి కేంద్రాల నుంచి ప్రజలకు చేరే వరకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు



చేయనున్నట్లు వివరించారు. నీటిలో క్లోరిన్ స్థాయిలు, ఆమ్ల-క్షార సమతుల్యత, మసకదనం తదితర ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించవచ్చని పేర్కొన్నారు.ప్రస్తుతం పట్టణ నీటి సరఫరా వ్యవస్థలో నీటి లీకేజీలు, నీటి నాణ్యత పర్యవేక్షణలో లోపాలు, అధిక విద్యుత్ వినియోగం, పరికరాల లోపాలను ఆలస్యంగా గుర్తించడం, మానవ ఆధారిత నిర్వహణ వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. వీటికి పరిష్కారంగా అంతర్జాల అనుసంధాన పరికరాల ఆధారిత సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కడప నగరంలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థను అమలు చేసే అవకాశాలను పరిశీలించి, ఆయా పట్టణాల్లో ఉన్న అనుకూల పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే కడప నగరంలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, రోడ్లు, ప్లాంటేషన్, సుందరీకరణ, పచ్చదనం - పరిశుభ్రత మెరుగుపై దృష్టి సారించాలని కార్పోరేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫర్విడ్ స్మార్ట్ సంస్థ ప్రతినిధులు ప్రతిపాదిత వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రత్యక్ష పర్యవేక్షణ కేంద్రం ద్వారా అన్ని జల వనరులు, పంపిణీ వ్యవస్థల పనితీరును ఒకే వేదికపై పరిశీలించే అవకాశం కలుగుతుందని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించే విధంగా హెచ్చరిక వ్యవస్థ పనిచేస్తుందని సంస్థ ప్రతినిధులు వివరించారు.ఈ సమావేశంలో కడప, బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారులు మురళి, చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, కెఎంసి ఎస్.ఈ. చెన్నకేశవరెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం,బద్వేలు మున్సిపల్ కమిషనర్ కృష్ణా, డీఈ సుమంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత అధ్యాపకులు మోహనమూర్తికి సిపిఎం ఘన నివాళి

**విద్యారంగం, కార్మిక ఉద్యమాలకు సేవలందించిన మోహనమూర్తి మరణం తీరని లోటు - సిపిఎం**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో దాదాపు మూడు దశాబ్దాల పాటు అధ్యాపకుడిగా సేవలందించిన, సీఐటీయూ మరియు సిపిఎం ఉద్యమాలలో సుదీర్ఘకాలం క్రియాశీలంగా పనిచేసిన విశ్రాంత అధ్యాపకులు కామ్రేడ్ మోహనమూర్తి హఠాన్మరణం చెందడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది.మంగళవారం దాసరి మఠం లోని ఆయన నివాసానికి వెళ్లిన సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా నేత కందారపు మురళి తదితరులు మోహనమూర్తి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మోహనమూర్తి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి జీవితాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. విద్యారంగంతో పాటు కార్మిక, ప్రజా ఉద్యమాలలోనూ ఆయన విశేష సేవలందించారని తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) కార్యకలాపాలలో చురుకుగా పనిచేస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేశారని, సిపిఎం పార్టీ కార్యక్రమాలలోనూ అంకితభావంతో పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు.పేదలు, శ్రమజీవుల పట్ల అపారమైన మమకారంతో సేవలందించిన మోహనమూర్తి మరణం విద్యారంగానికి, కార్మిక ఉద్యమాలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిపిఎం జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కామ్రేడ్ మోహనమూర్తి అంత్యక్రియలు బుధవారం ఉదయం 10 గంటలకు దాసరి మఠం లోని ఆయన నివాసం నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నివాళి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం, ఎస్. జైచంద్ర, కె. వేణుగోపాల్, పి. సాయిలక్ష్మి, ఎం. మాధవ్, నరేంద్ర, రామకృష్ణ, కె.ఆర్.ఎస్. పద్మప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాల అవకతవకలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- వైసీపీ నేతల అండతో వెలగా శ్రీనివాసరావు బరితెగింపు.. న్యాయం కోసం పోరాటం
- పిత్రార్జిత భూమి మాయం.. ఆక్రమణపై ప్రశ్నిస్తే చంపుతామని బెదిరింపులు
- వైఎస్ఆర్ కడప జిల్లాలో కబ్జాదారుల బరితెగింపు.. సొంత భూమిలోకి రానివ్వకుండ ఆయుధాలతో అడ్డగింత
- బ్రతుకుదెరువు కోసం వలస వెళ్తే.. ఉన్న పొలాన్ని మింగేశారు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆలాడ స్వామినాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన లక్ష్మీ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. గత ప్రభుత్వంలో నిర్వహించిన ఉద్యోగ నియామకాల్లో అత్యధిక మెరిట్ సాధించాను. ఒక పట్టు శాస్త్రవేత్తగా ప్రభుత్వానికి సేవలందించే పూర్తి అర్హత తనకు ఉంది. కానీ, అప్పటి నియామక బోర్డులు చేసిన తీవ్రమైన తప్పిదాలు, అవకతవకల వల్ల తనకు రావాల్సిన ఉద్యోగం రాలేదు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 16 (ఉద్యోగాల్లో సమాన అవకాశాలు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు) లకు భంగం కలిగిస్తూ తనకు అన్యాయం చేశారు. తాను గర్భవతిగా ఉండి ఎన్నో శారీరక, మానసిక ఇబ్బందులు పడుతూ కష్టపడి చదివి మెరిట్ సాధించాను. ఆ సమయంలో తనకు దక్కాల్సిన ఉద్యోగాలను బోర్డుల నిర్లక్ష్యం వల్ల కోల్పోయాను. దీనివల్ల తన జీవితం, తన కుటుంబ భవిష్యత్తు పూర్తిగా దెబ్బతిన్నాయి. కావున గత ప్రభుత్వ నియామక బోర్డుల తప్పిదాలపై పూర్తిస్థాయిలో 'ప్రత్యేక విచారణ' జరిపించాలని, మెరిట్ ఆధారంగా తనకు రావాల్సిన ఉద్యోగాన్ని ఇప్పించి న్యాయం చేయాలని నేతలు శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆలాడ స్వామినాయుడులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.అనకాపల్లి జిల్లా మాకవరపాలెం కొండల అగ్రహారం గ్రామానికి నూకరత్నం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ...తమ ఇంటి పక్కనే నివసించే వెలగా శ్రీనివాసరావు అనే వ్యక్తి తనను మానసికంగా, శారీరకంగా తీవ్రమైన టార్చర్ పెడుతున్నాడు. తమ ఇంటి మేడ పైకి చెత్తాచెదారం, మట్టి, పెంకులు విసిరేస్తున్నాడు. బాత్రూమ్ పైపుల లోపలికి రాళ్ళు, మట్టి, గాజు పెంకులు వేసి నీళ్లు రాకుండా జామ్ చేశాడు. దీనివల్ల కనీ సంస్నానం చేయడానికి, నిత్యకృత్యాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాం. దీని గురించి అడిగితే 'నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోపో' అంటూ దుర్భాషలాడుతున్నాడు. ఈ విషయమై గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు కట్టించాము. కానీ, కేసు నమోదై మూడు నెలలు గడుస్తున్నా పోలీసులు అతన్ని ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. స్టేషన్‌కు వెళ్తే.. వైఎస్ఆర్సీపీ నాయకులను తీసుకువస్తేనే న్యాయం చేస్తామని కొందరు పోలీసులు బాహాటంగానే చెబుతున్నారు. పోలీసుల అండ చూసుకుని నిందితుడు శ్రీనివాసరావు మరింత రెచ్చిపోతున్నాడు. మేడ మీద నుండి అసభ్యంగా బట్టలు ఊడ్చి చూపిస్తూ.. 'పోలీసులు నా వెంట్రుక కూడా పీకలేరు, వాళ్లకు లంచాలు ఇస్తే వాళ్ళు చూసుకుంటారు, నిన్ను ముక్కలు ముక్కలుగా నరికి చంపేస్తా' అంటూ బహిరంగంగా ప్రాణ బెదిరింపులకు దిగుతున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతపురం జిల్లా పెదవడుగూరుకు చెందిన రంగయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, చంద్రపల్లి గ్రామంలో తనకు పిత్రార్జితంగా వచ్చిన భూమి ఉంది. ఖాతా నంబర్: 193, సర్వే నంబర్: 519 లో గల 2.55 ఎకరాల విస్తీర్ణం గల ఈ భూమిపై తనకు పూర్తి హక్కులు ఉన్నాయి. తాను వివాహం చేసుకుని ప్రస్తుతం పెద్దవడుగూరులో నివసిస్తుండటాన్ని ఆసరాగా చేసుకుని, చంద్రపల్లి గ్రామానికి చెందిన మేడిచర్ల శ్రీనివాసులు, వేరుగడ్డ తిరుపాలప్ప అనే ఇద్దరు వ్యక్తులు తన భూమిని అన్యాక్రాంతం చేశారు. అక్రమంగా ఆక్రమించడమే కాకుండా, తన భూమి తనకు కావాలని అడిగితే తనపై దౌర్జన్యం చేస్తూ ప్రాణభయం కలిగిస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులలో, ఆన్‌లైన్‌లో స్పష్టంగా తన పేరు మీదనే భూమి ఉంది. కానీ, స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే.. తెల్ల కాగితంపై ఇచ్చే 1-బీ వస్తోంది కానీ, అధికారికంగా 'మీ సేవ' కంప్యూటర్ ప్రింట్ రావడం లేదని సాకులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో తన పేరును మార్చి, ఆక్రమణదారుల పేర్లు చేర్చేందుకు లోపాయికారీగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు మండలం నంద్యాలపేట గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి సుబ్బరామిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఉప్పుగుంటపల్లి గ్రామంలో సర్వే నెం. 1405/6 భూమి తమ కుటుంబానికి చెందిన చట్టబద్ధమైన వ్యవసాయ భూమి. ఈ భూమిపై బద్వేల్ ఆర్డీవో గారు కూడా తామే అసలు హక్కుదారులమని స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇచ్చారు. కానీ, దీనిని జీర్ణించుకోలేని పెద్దిరెడ్డి ఉపేంద్రరెడ్డి, పెద్దిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి ఈశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి సాయి కుమార్ రెడ్డి, హైదరాబాద్‌లో ఉంటున్న పెద్దిరెడ్డి సుబ్బిరెడ్డిలు కలిసి తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడానికి నిరంతరం కుట్రలు చేస్తున్నారు. గత మార్చి 23న తాము తమ భూమిలో బోరు వేయడానికి జియాలజిస్టుతో కలిసి వెళ్లగా.. నిందితులు ఆయుధాలతో తమ పైకి వచ్చి అత్యంత అసభ్య పదజాలంతో దూషించారు. 'భూమిలోకి వస్తే చంపేస్తాం, ఒక్క ఫోన్ చేస్తే జమ్మలమడుగు, కొమ్మెర్ల నుండి రౌడీ మూకలు వస్తాయి' అంటూ తీవ్రంగా బెదిరించారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు ఉన్నాయి. ఆ తర్వాత భూమి దున్నడానికి ట్రాక్టర్ తీసుకెళ్తే.. 'ట్రాక్టర్ దిగితే తగలబెట్టేస్తాం' అని డ్రైవర్‌ను భయభ్రాంతులకు గురిచేసి పంపించేశారు. మైదుకూరు పోలీసులు వీరిపై బైండోవర్ కేసు నమోదు చేసినా వీరు అస్సలు తగ్గడం లేదు సరేకదా.. తమ భూమిలో అక్రమంగా దూరి భూమి లోపలికి రావడం చట్టవిరుద్ధమని బోర్డులు పెట్టారు. అంతేకాకుండా చాగనబోయిన కిశోర్, కొంగని నాగేశ్వరరావు, పెరుగు పెద్ద సుబ్బరాయుడు, పెరుగు చిన్న సుబ్బరాయుడు అనే వ్యక్తులు నిందితులతో చేతులు కలిపారు. చాగనబోయిన కిశోర్ తన రాజకీయ ప్రభావాన్ని వాడుకుని తమ అనుమతి లేకుండా తమ భూమిలో అక్రమంగా రోడ్డు వేశారు. అలాగే పెద్దిరెడ్డి సాయి కుమార్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో ఎటువంటి ఆర్డర్ లేదా స్టే లేకపోయినా, కేసు తనకు అనుకూలంగా ఉందంటూ ఫేస్‌బుక్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. తమ అనుమతి లేకుండా తమ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడుతూ తమ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడు. స్థానిక ఎంఆర్వో గారు సదరు భూమిలో ఎటువంటి పనులు చేయవద్దని ఆదేశించినా, వారు బేఖాతరు చేస్తూ అక్రమంగా దున్నకాలు సాగిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

విజయనగరం జిల్లా తెర్లాం మండలం, టెక్కలివలస గ్రామానికి చెందిన బసవ నర్సింగరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తాత గారి ఆస్తి అయిన సర్వే నెం. 70-10 లో గల 0.58 సెంట్ల మెట్ట భూమి వారసత్వ రీత్యా తనకు సంక్రమించింది. ఈ భూమికి సంబంధించి స్పష్టంగా తన పేరు మీదనే 1-బీ (వన్-బి), అడంగల్ రికార్డు కాపీలు ఉన్నాయి. అయితే, గత 30 సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు కోసం గుంటూరు జిల్లా మంగళగిరికి వలస వచ్చి రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాను. స్థానికంగా లేకపోవడాన్ని అదునుగా చూసుకుని, కొందరు వ్యక్తులు తన పొలాన్ని ఆక్రమించడమే కాకుండా, లోపాయికారీగా తన సర్వే నెంబరును మార్చి వారి



పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. తన భూమి తనకు ఇప్పించమని తెర్లాం తహశీల్దార్ గారి చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా నన్ను పట్టించుకోకుండా, కార్యాలయం చుట్టూ తిప్పుతూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారు. దీనిపై విజయనగరం, గుంటూరు జిల్లాల కలెక్టర్ల 'స్పందన' గ్రీవెన్స్‌లలో విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది. కబ్జాదారుల దగ్గర స్థానిక ఎం.ఆర్.ఓ, వి.ఆర్.ఓలు భారీగా లంచాలు తీసుకుని తన రికార్డులను తారుమారు చేసి అన్యాయం చేశారు. గతంలో తనకు క్రమంతప్పకుండా వస్తున్న 'అన్నధాత సుఖీభవ' నగదును కూడా ఇప్పుడు రాకుండా నిలిపివేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నర్సమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 67/1 లో గల 0.96 సెంట్లు, అలాగే సర్వే నంబర్ 674 లో గల 2.64 సెంట్ల పట్టా భూములను గతంలో గిద్దలూరు గ్రామ కాపురస్తుడైన పార్లపల్లి రవికిరణ్ గారికి విక్రయించాను. అయితే, ఆ భూమి పక్కనే సర్వే నంబర్ 68/5 లో తనకు 0.91 సెంట్ల అసైన్మెంట్ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఢీ-పుస్తకం, ఆన్‌లైన్ రికార్డులు, డీకే రిజిస్టర్లలో స్పష్టంగా తన పేరే ఉంది. ఇటీవల ప్రభుత్వం చేసిన రీ-సర్వేలో కూడా తన పేరిట పాస్ పుస్తకం ఇచ్చారు. కానీ, సదరు పార్లపల్లి రవికిరణ్ తనకున్న అంగబలం, అర్థబలంతో తనకున్న ఈ 0.91 సెంట్ల అసైన్మెంట్ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నాడు. తన భూమిని తనకు వదిలేయమని అడిగితే.. 'ఇది అసైన్మెంట్ భూమి, తన భూమి పక్కనే కలిసిపోయింది కాబట్టి నాకే చెందుతుంది, నీ దిక్కున్న చోట చెప్పుకోపో' అంటూ రవికిరణ్ నన్ను తీవ్రంగా బెదిరిస్తున్నాడు. దీనిపై గిద్దలూరు తాసిల్దార్ గారికి, ఒంగోలు స్పందన కార్యక్రమాల్లో అనేకసార్లు అర్జీలు పెట్టుకున్నా ఇంతవరకు ఎటువంటి పరిష్కారం చూపించలేదు. దానికితోడు.. 'భూమి సమస్యలో ఉంది, క్షేత్రస్థాయిలో మీరు సాగులో లేరు' అనే నెపంతో గిద్దలూరు అగ్రికల్చర్ ఆఫీసర్ గారు గత రెండు సార్లుగా తనకు రావాల్సిన అన్నధాత సుఖీభవ నగదును కూడా నిలిపివేశారు. కబ్జాదారుడికి అధికారులు లోపాయికారీగా సహకరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కర్నూలు జిల్లా ఆలూరు మండలం మొలగపల్లి గ్రామానికి చెందిన నౌనేపాటే గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం పరిధిలోని సర్వే నంబర్: 1182/1 లో గల 2.06 ఎకరాల భూమి తమ పెద్దల ద్వారా తమకు సంక్రమించింది. వారి తదనంతరం వారసత్వ హక్కులతో గత 20 సంవత్సరాలుగా తానే స్వయంగా పెట్టుబడి పెట్టుకుంటూ, ఆ భూమిని సాగు చేసుకుంటున్నాను. ఈ భూమి తన స్వాధీనంలోనే ఉన్నట్లు స్థానిక గ్రామస్తులందరికీ తెలుసు. తనకు ఈ భూమి తప్ప జీవనానికి వేరే ఎటువంటి ఆధారం లేదు. భూమి తన ఆధీనంలో ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు ఇప్పటివరకు రెవెన్యూ రికార్డులైన వెబ్-అడంగల్, =ా= (1-బీ) నందు తన పేరు నమోదు కాలేదు. ఇప్పటికీ పాత రికార్డుల ప్రకారమే వివరాలు చూపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చే రైతు సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారం, బ్యాంకుల నుండి పంట రుణాలు పొందే అర్హతను కోల్పోయాను. స్థానిక రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినప్పటికీ నా సమస్య పరిష్కారం కాలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన మాధవి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము ఎంతో కష్టపడి, పొట్టకూటి కోసం దాచుకున్న డబ్బులను కాటూరి వెంకయ్య అనే వ్యక్తి మమ్మల్ని నమ్మించి, రకరకాల సాకులు చెప్పి విడతల వారీగా మొత్తం రూ. 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు) తీసుకున్నాడు. తీరా ఇప్పుడు ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే.. ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ, మమ్మల్ని కొడుతున్నాడు. నేను రూ. 13 లక్షలు ఇవ్వను, ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ ఎగ్గొట్టడానికి చూస్తూ దౌర్జన్యం చేస్తున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన అనూష గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం గురజాల మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాసరావు కుమారుడైన అయ్యప్పతో హిందూ సంప్రదాయం ప్రకారం తన వివాహం జరిగింది. పెళ్లికి ముందు తన భర్త హైదరాబాద్‌లో ఐటీ (సాఫ్ట్‌వేర్) ఉద్యోగం చేస్తున్నాడని నమ్మబలికారు. పెళ్లి నిశ్చయమైనప్పుడు తన భర్త, మామ శ్రీనివాసరావు, అత్త మల్లేశ్వరి, బావ రామాంజనేయులు తమ పుట్టింటికి వచ్చి రూ. 3 లక్షల కట్నం డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమని తన తల్లిదండ్రులు ఏసుబోయిన అమరయ్య, అంజమ్మలు ప్రాధేయపడటంతో రూ. 1.50 లక్షల కట్నానికి అంగీకరించారు. పెళ్లి సమయంలో ఆ డబ్బును తన తండ్రి వారికి అప్పగించారు. పెళ్లయిన కొద్దిరోజులకే తన భర్తకు ఎటువంటి ఉద్యోగం లేదనే నిజం తెలిసింది. దీని గురించి నిలదీయగా, తనపై అనుమానం పెంచుకుని వేధించడం మొదలుపెట్టాడు. అతని తల్లిదండ్రులు, అన్నతో పాటు పిన్ని చెవిటి చెన్నమ్మ, మేనమామ చెవిటి వెంకటనారాయణల ప్రోత్సాహంతో నన్ను నిరంతరం కొడుతూ శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. 'నువ్వు తక్కువ కట్నం తెచ్చావ్, వేరే అమ్మాయిని చేసుకుంటే ఎక్కువ డబ్బులు వచ్చేవి' అంటూ గొడవ పడేవారు. తన తండ్రి మరో రూ. 5 వేలు తెచ్చి ఇచ్చి, అంతకంటే ఎక్కువ ఇచ్చుకునే శక్తి లేదని బతిమిలాడినా వినలేదు. చివరికి మూడు నెలల క్రితం నన్ను దారుణంగా కొట్టి ఇల్లాలు అని కూడా చూడకుండా ఇంటి నుండి గెంటివేశారు. పుట్టింటికి వచ్చిన తర్వాత ఊరి పెద్దలైన బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తిరుమలపూడి మన్నెయ్య, ఏసుబోయిన సిద్దయ్య ఇతర బంధువుల ద్వారా భర్త వద్దకు కాపురానికి వెళ్లేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవతలి పక్షం నుండి సరైన స్పందన రాలేదు సరేకదా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గురజాల సబ్ కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలు చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్దనేలటూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నంబర్ 19 లో మొత్తం 16.42 ఎకరాల భూమి కలదు. ఇందులో తమకు మూడు తరాల క్రితం తమ తాతల కాలం నుండి రిజిస్ట్రేషన్ జరిగి ఉంది. ఆ తర్వాత తమ తండ్రి పేరిట, ప్రస్తుతం తన ఇద్దరు కుమారుల పేరిట రిజిస్ట్రేషన్ అయ్యి, స్పష్టమైన ఆన్లైన్ రికార్డులు, పాస్ పుస్తకాలు ఉన్నాయి. తన మొదటి కుమారుడు జె. హరి కుమార్ పేరిట 4.10 ఎకరాలు, రెండో కుమారుడు జి. రాజు కుమార్ పేరిట 3.90 ఎకరాలు.. మొత్తంగా ఈ సర్వే నంబర్ లో తమకు 8.00 ఎకరాల భూమి ఉంది.